ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-5-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 117 పేజీలు: 10+4 వెల: 6.50


**ఆసుపత్రిలో అగ్నిప్రమాదం: ఏడుగురు శిశువుల దుర్మరణం** 5లో

**ప్రధాని మోడీ బసచేసిన హోటల్ బిల్లు ఎగవేత**

## ఐపిఎల్-17 విజేత

# కోల్‌కతా

### 8 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమి

### బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లోనూ ఆరెంజ్ ఆర్మీ ఘోరంగా విఫలం



**చెన్నై, మే 26:** ఐపిఎల్ 17వ సీజన్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ విజేతగా నిలిచింది. అటు బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్‌లలో తన సత్తాచూపించిన కోల్‌కత్తా జట్టు చేపాక్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఏకపక్షంగా విజయం సాధించింది. స్వల్పఛేదనలో వెంకటేశ్ అయ్యర్ 52 పరుగులతో మెరుపు అర్ధసెంచరీచేసాడు. ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపొందిన కోల్‌కత్తాకు ఐపిఎల్ సీజన్‌లో మూడో టైటిల్ దక్కించుకుంది. తొలుత ఆండ్రూ రస్సెల్, మిచెల్‌స్టార్క్ బంతితో బెంబేలెత్తించారు. ఐపిఎల్ ఫైనల్‌లోనే అత్యల్ప స్కోరుకు హైదరాబాద్ ఆలౌట్ అయ్యారు. అనంతరం బ్యాటింగ్‌చేపట్టిన కోల్‌కత్తా జట్టులో ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ 39 వెంకటేశ్ అయ్యర్ 52 పరుగులుచేసి నాటౌట్‌గా సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు. దాంతో ఐపిఎల్ ఫైనల్ చరిత్రలోనే అతితక్కువ స్కోరింగ్ నమోదయిన మ్యాచ్‌లో కోల్‌కత్తా విజయభేరి మోగించి ట్రోఫీని కైవసంచేసుకుంది.

57 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని నమోదుచేయడం విశేషం. జట్టులో సునీల్ నరైన్ 11 పరుగులవద్ద ఔట్ కాగా 102 పరుగులవద్ద రహానుల్లా గుర్బాజ్ ఔట్ అయ్యాడు. తదనంతరం వచ్చిన కెప్టెన్ శ్రేయాస్ >>2

# మూడంచెల భద్రత

### ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు

### పల్నాడులో 144 సెక్షన్

### అనంతపురంలోని జెఎన్‌టియు పరిసరాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు



**ప్రభాతవార్త ప్రతినిధి-విజయవాడ:** వచ్చేనెల 4వతేదీ రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ఓట్ల లెక్కింపుకు ఎన్నికల కమీషన్ భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తుంది. ఎన్నికలు జరిగిన సమయం లోనూ, ఎన్నికల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో చోటు చేసుకున్న హింసను దృష్టిలో ఉంచుకుని కౌంటింగ్‌కు భారీ భద్రతా చర్యలు చేపట్టనుంది. ఈమేరకు కౌంటింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు మూడు అంచెల భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయటంతోపాటు, స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలతో భారీబందోబస్తు ఏర్పాటు చేసింది. ఇవియంలు భద్రపరచిన కేంద్రాల్లోనూ సిసికెమెరాలతో నిఘా ఏర్పాటు చేసారు. కౌంటింగ్‌కు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి, కౌంటింగ్ ఏజెంట్‌లు, నియోజకవర్గ అభ్యర్థులకు అల్పాహారం, తాగునీరు తదితర మౌలిక >>2

## 'రాష్ట్రంపై తుఫాన్ ప్రభావం లేదు'

**ప్రభాతవార్త ప్రతినిధి-విజయవాడ:** బంగాళాఖాతంలో ఏర్పడిన రేమాల్ తుఫాన్ ప్రభావతం మన రాష్ట్రంపై పెద్దగా ఉండదని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈతుఫాన్ ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత సాగర్ ద్వీపం, ఖేపుపురాల మధ్య బంగ్లాదేశ్‌ను ఆనుకుని పశ్చిమ బెంగాల్‌లో తీరందాటుతుందని అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 90 నుండి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఒడిసా, పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్‌లో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని, మన రాష్ట్రంపై ప్రభావం ఉండదని విశాఖపట్నం తుఫాన్ హెచ్చరికల కేంద్రం అధికారులు తెలిపారు.

# వన్ నేషన్, వన్ ఎలక్షన్‌కు రెడీ

### మూడోసారి రాగానే అమలు చేస్తాం

### దేశ వ్యాప్తంగా ఉమ్మడి పౌరస్మృతి కూడా అమలు

### - కేంద్ర హోం మంత్రి అమత్‌షా



**న్యూఢిల్లీ, మే 26:** దేశంలో సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాతమూడోసారి ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందని, రానున్న ఐదేళ్లలో ఈసారి తాము ఉమ్మడి పౌరస్మృతి దేశం మొత్తం అమలుచేస్తామని, అలాగే వన్‌నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదనల అమలుకు కృషిచేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాల్సిన సరైన సమయం వచ్చేసిందని ఆయన అన్నారు. ఒక వార్తా ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మోడీ మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లకాలంలోనే తమ ప్రభుత్వం వన్‌నేషన్ వన్ ఎలక్షన్ అమలుచేస్తుందని అన్నారు.

ఏకకాలంలో ఎన్నికలు నిర్వహణ వల్ల ప్రభుత్వ ఖాజనాకు వ్యయభారం తగ్గుతుందని అన్నారు. ప్రస్తుత సీజన్‌లోనిర్వహించడం కంటే ఎన్నికలను శీతాకాలం లేదా మరేదైనా ఆమోదయోగ్యమైన సీజన్‌కు మార్చాలన్న ప్రతిపాదన కూడా పరిశీలన ఉందన్నారు. ప్రస్తుతం వేసవి వేడిమికి ఓటర్లు క్యూలలో బారులు తీరి నిలుచుం >>2



ప్రధాన రహదారినపై చెట్లు నరికివేసిన మావోయిస్టులు

# చత్తీస్‌గఢ్‌లో మళ్లీ మావోయిస్టుల అలజడి

### బీజాపూర్‌లో సెల్‌టవర్ పేల్చివేత

### వద్దిపేటలో మెయిన్‌రోడ్డుపై చెట్లు నరికివేత

**చర్ల, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో భాగంగా దండకారణ్యంలోని ఆదివాసీలపై హెలికాప్టర్ దాడులు, డ్రోన్ దాడులు భారీ ఎత్తున చేపట్టిన కూంబింగ్‌కు వ్యతిరేకంగా అమాయక ఆదివాసీలపై భద్రతా బలగాలు జరుపుతున్న కాల్పులను నిరసిస్తూ ఆదివారం మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ బంద్ పిలుపు నిచ్చారు. మావోయిస్టులు బంద్ నేపథ్యంలో అక్కడక్కడ అలజడులు సృష్టించారు. బీజాపూర్ జిల్లాలోని కదూల్ నాగర్ పోలీసు >>2





E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only. ^Not available in LXI, VXI MT.



ఆదివారం మావ్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# ఐపిఎల్-17 విజేత కోల్‌కతా

>> అయ్యర్ ఆరుపరుగులుచేయడంతోనే మ్యాచ్ పూర్తయింది. ఫైనల్‌వరకూ దూసుకువచ్చిన సన్‌రైజర్స్‌కు ఫైనల్ మ్యాచ్‌లో భంగపాటు తప్పలేదు. ఓపెనర్‌గా వచ్చిన అభిషేక్‌శర్మ రెండుపరుగులకే ఔట్‌కాగా ట్రావిస్‌హెడ్ డకౌట్ అయ్యాడు.తర్వాత వచ్చిన రాహుల్‌త్రిపాఠి తొమ్మిదిపరుగులు మాత్రమే చేయగలిగాడు. మిచెల్‌స్టార్క్ బలింగ్‌లో రమన్‌దీప్ అద్భుత క్యాచ్‌కు ఔట్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన ఎయిడెన్ మార్క్రమ్23 బంతుల్లో 20 పరుగులువరకూ చేసినా ఆండ్రీ రస్సెల్ విసిరిన బంతికి భారీ పరుగుచేయబోయి మిచెల్‌స్టార్క్‌కు క్యాచౌట్ అయ్యాడు. తెలుగు యువకుడు నితీష్‌కుమార్‌రెడ్డి పది బంతుల్లో 13పరుగులుచేసి పర్వాలేదనిపించాడు. అయితే హర్షిత్‌రాణా బౌలింగ్‌లో రహమానుల్లాగుర్బాజ్ చేతికిచిక్కి ఔట్ అయ్యాడు. తదనంతరం వచ్చిన హెన్రిచ్ క్లాసెన్ 17 బంతుల్లో 16 పరుగులుచేసినా రాణా బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. అలాగే షహబాజ్ అహ్మద్ ఎనిమిది పరుగులవద్దనే సునీల్‌నరైన్‌చేతికి చిక్కాడు. అబ్దుల్‌సమద్ నాలుగు బంతుల్లో నాలుగేనాలుగువరంగులుచేసి రహమానుల్లాగుర్బాజ్‌క్యాచ్‌కు పెవిలియన్‌చేరాడు. ఇక కెప్టెన్ పాట్‌కమిన్స్ 19 బంతుల్లో 24 పరుగులుచేసాడు. ఆండ్రూరస్సెల్ బంతికి మిచెల్‌స్టార్క్‌క్యాచౌట్ అయ్యాడు. ఇక జయదేవ్ ఉనద్కత్ అయితే సునీల్ నరైన్ బంతికి ఎల్బీగా ఔట్ అయ్యాడు. చివరగా వచ్చిన భువనేశ్వం కుమార్ పరుగులుతీసేలోపే ఆలౌట్ కావడంతో మ్యాచ్‌వన్‌సైడ్ అయిందని తేలిపోయింది. కోల్‌కత్తా నైట్ రైడర్స్ జట్టు ఆడుతూ పాడుతూ ట్రోఫీని కైవసంచేసుకోగలిగింది. సన్‌రైజర్స్ జట్టులో ఎయిడెన్‌మార్క్రమ్ 20, నితీష్‌కుమార్‌రెడ్డి 13,హెన్రిచ్‌క్లాసెన్ 16, కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ 24 పరుగులు మినహా ఇతర బ్యాటర్లందరూ తీవ్ర నిరాశకు గురిచేసారు. ఎన్నో ఆశలతో స్టేడియం క్రిక్కిరిసిన సన్‌రైజర్స్ ఫ్యాన్స్‌ను ఈసారి ఆరెంజ్ ఆర్మీ నిరాశకు గురిచేసింది.

17వ సీజన్‌లో ఎన్నో ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు జరిగాయి. చివరి ఓవర్‌థ్రిల్లర్లు అనేకం చోటు చేసుకున్నాయి. దాంతో ఫైనల్ మ్యాచ్‌అనగానే పవర్ హిట్టర్లవిధ్వంసం చివరి ఓవర్ ఉత్కంఠ రికార్డు ఛేజింగ్ ఉంటుందని భావించిన అభిమానులను హైదరాబాద్ జట్టు తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. చేపాక్‌స్టేడియంలో కోల్‌కత్తా బౌలర్లు రికార్డుబ్రేకర్ సన్‌రైజర్స్ జట్టును ఒక ఆట ఆడుకున్నారు. దీనితోనే హైదరాబాద్ తొలుత బ్యాటింగ్‌చేపట్టి 113 పరుగులకే కుప్పకూలింది. తదనంతరం బ్యాటింగ్‌కువచ్చిన కెకెఆర్ జట్టు బ్యాటర్లు ఆరెంజ్ ఆర్మీని ఓ ఆట ఆడుకున్నారు.

తొమ్మిది ఓవర్లకే వందపరుగులు దాటించేసారు. పవర్‌ప్లే తర్వాతకూడా గుర్బాజ్, అయ్యర్‌లు జోరు తగ్గించలేదు. షాబాద్ బౌలింగ్‌లో గుర్బాజ్ సిక్సర్ బాదడంతో కోల్‌కత్తా స్కోరు వంద దాటింది. తర్వాత బంతికే గుర్బాజ్ ఎల్బీగా ఔట్ అయ్యాడు. కోల్‌కత్తా విజయానికి12 పరుగులు కావాల్సి ఉంది. షాబాజ్ వేసిన 11వ ఓవర్‌మూడో బంతికి వెంకటేశ్ సింగిల్‌తీసాడు. దాంతో ఎనిమిది వికెట్లతో కోల్‌కత్తా విక్టరీనమోదుచేసి ట్రోఫీ చేజిక్కించుకుంది. ఐసిసి ట్రోఫీల కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ సారథ్యంలో కప్పుకొట్టాలనుకున్న సన్‌రైజర్స్ ఆశలునెరవేరలేదు. జట్టు సిఇఒ కావ్యామారన్ తీవ్ర నిరుత్సాహానికి గురయింది.

# వన్ ఎలక్షన్‌కు రెడీ

>> డలేకపోతున్నారన్నారు. అయితే విద్యార్థులకు వేసవి విడిది కావడంవల్లనే ఈ సెలవుల సమయంలోనిర్వహిస్తే కొంతమేలన్న అభిప్రాయా లున్నాయని, అయితేమెజార్టీ వర్గాలు ఎన్నికల నిర్వహణ సీజన్‌ను మార్చాలనే కోరుతున్నట్లు తెలిపారు. సాధ్యమైనంతవరకూ ఎన్నికలు మరి కొంత ముందుకు నిర్వహించాలనే చూస్తున్నట్లు తెలిపారు. మతం ఆధారంగా చట్టాలుండకూడదని ఆనాడే రాజ్యాంగ నిపుణులు, న్యాయకోవిదులైన కెఎం మున్షి, రాజేంద్రబాబు, అంబేద్కర్‌జీ వంటి వారు చెప్పారని, దేశం మొత్తం ఒకే ఉమ్మడి పౌరస్మృతి ఉండాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్తరాఖండ్‌లో బిజెపి ప్రయోగాత్మకంగా అమలుచేసిందని, యుసిసి కేంద్ర, రాష్ట్రాల సమ న్వయంతో అమలుచేయాల్సి న చట్టంఅని అన్నారు. బిజెపి పాలిత ఉత్తరాఖండ్‌లో చట్టం అమలుకు వచ్చిందని, యుసిసి అమలుకువస్తే సామాజిక, న్యాయ, మతవిశ్వాసాలపై సంస్కరణలు తెచ్చినట్ల వుతుందని అన్నారు. ఇపుడు ఉత్తరాఖండ్ అమలు చేసిన యుసిసిని సామాజికంగాను, న్యాయపరం గాను పరిశీలన చేస్తారన్నారు. మతపరమైన నాయకులను కూడా సంప్రదిస్తున్నట్లు తెలిపారు. దేశం మొత్తం ఒకే పౌరస్మృతి ఉండాలన్నది బిజెపి అభిమతమన్నారు. వచ్చే ఐదేళ్లలోనే ఈ బిల్లును అమలుచేస్తామన్నారు. వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌కు సంబంధించి నియమించిన రామ్‌నాథ్‌కోవింద్‌కమిటీ తన నివేదికనుఅందచేసిందన్నారు. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాల్సి న తరుణం వచ్చేసిందని అన్నారు. అన్నిస్థాయిల ఎన్నికలకు ఒకే ఓటర్ల జాబితాను రూపొందించాలని నిర్ణయించినట్లు అమిత్‌షా తెలిపారు. ఈ ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే ఖచ్చితంగా 400 స్థానాలకుపైగానే గెలుస్తుందని ధీమా వ్యక్తంచేసారు. ప్రతిపక్ష పాలన ఉన్న రాష్ట్రాల్లోకూడా ఈసారి బిజెపి గెలుస్తుందని బిజెపిని అక్కడిప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. మతవిశ్వాసాలకు అనుగుణంగా ఎక్కడా తాము ప్రచారంచేయలేదని, అలాగే ముస్లింలకు రిజర్వేషన్లు తాము వ్యతిరేకించ లేదని రాజ్యాంగ రద్దు వంటి అనవసర అపోహలు సృష్టించారని అమిత్‌షా అన్నారు.

ఎన్నికలసంఘం బిజెపికి పావుగా ఉపయోగపడు తుందన్న విపక్ష విమర్శలను కొట్టివేసారు. పోలింగ్ డేటా విడుదలపరంగాచూస్తే విపక్షాలు అధికారంలో ఉన్న తెలంగాణ, పశ్చిమబెంగాల్,హిమాచల్ ప్రదేశ్ లలో కూడా అదే సాంప్రదాయం అనుసరించిందని, అప్పుడులేనిది ఇపుడు ఎందుకు తెస్తున్నారని ఆయన విపక్షాలనుప్రశ్నించారు. ఎన్డీయే కూటమి 400 సీట్లు ఖాయమని, అంతేకాకుండా కూటమి ఆధ్వర్యంలోనే ఒడిశా, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్‌లలోప్రభుత్వాలు ఏర్పాటుచేస్తామన్నారు. హామీలు అమలుచేయలేదని తమను విమర్శిస్తున్న విపక్షాలు ప్రధానంగా ఆపార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలుచేసాయా అని ప్రశ్నించారు. కనీసం 1500రూపాయలు అయినాఇచ్చారా అన్నారు.

హిమాచల్‌ఎన్నికల్లో మహిళలకు సాలీనా లక్ష, పింఛన్ 1500 ఇస్తామన్నారని ఇప్పటివరకూ అమలు చేసారా అని ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో 42స్థానాలకు 24నుంచి 30 సీట్లు వస్తాయని, ఒడిశాలో 16స్థానాలు వస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మా కూటమికి కనీసం 17 స్థానాలు గెలుచుకుంటామని అమిత్‌షాచెప్పారు.

## పోస్టల్‌బ్యాలట్‌లపై సిఇసి కీలక ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రతినిధి-విజయవాడ:** ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో ఆం ధ్రప్రదేశ్‌లో వినియోగించిన పోస్టల్ బ్యాలట్‌లపై కేంద్రఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీచేసింది. ఈ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలట్‌ల్లో కొంతమంది గెజిటెడ్ అధికారులు సీల్ వేయకపోవటంతో అవి చెల్లకుండా పోతాయనే అనుమానాలు వ్యక్తంచేస్తూ సీల్ లేక పోయినా ఓటును పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ఉద్యోగసంఘాలనాయకులు, రాజకీయ పార్టీల నాయకులు కేంద్ర ఎన్నికల సంఘానికి పలు మార్లు విజ్ఞప్తి చేసారు. ఈవిషయంలో ఎన్నికల సంఘం పలు ఆదేశాలు జారీ చేసింది. పోస్టల్ బ్యాలెట్‌పై అటెస్టేషన్ చేసిన గెజిటెడ్ అధికారి అధికారిక ముద్ర లేకపోయినా ఓటును తిరస్కరించవద్దని ఆదేశించింది. ఫారం 13ఏ పై రిటర్నింగ్ అధికారి తన సంతకం సహా పూర్తి వివరాలు నింపిఉంటే అధికారికు ముద్రలేక పోయినా సదరుఓటు చెల్లుతుందని స్పష్టం చేసింది. పోస్టల్ బ్యాలట్‌పై రిటర్నింగ్ అధికారి సంతకం సహా బ్యాలట్‌ను ధృవీకరించేందుకు రిజిస్టర్‌తో సరిపోల్చుకోవాలని సూచించింది. పోస్టల్ బ్యాలట్‌కవర్ ఫాం సిపై కలెక్టర్ సంతకం లేని బ్యాలెట్‌లను తిరస్కరించరాదని సిఇసి పేర్కొంది. ఫాం 13 ఏలో ఓటరు సంతకం లేకపోయినా, రిటర్నింగ్ అధికారి అటెస్టేషన్ సంతకం లేకపోయినా బ్యాలట్ సీరియల్ నెంబర్ లేకపోయినా సదరు బ్యాలెట్‌ను తిరస్కరించ వచ్చని తెలిపింది.



ఆదివారం హిమాచల్‌లోని సిర్మౌర్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ గాంధీ

# తెలంగాణలో 50 రోజుల్లోనే రూ.1100 కోట్ల కుంభకోణం

### చిత్తశుద్ధి ఉంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### ఎఫ్‌సిఐ, ప్రభుత్వం స్పదించకపోతే న్యాయ పోరాటమే: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే26:** ఇలా అధికారంలోకి వచ్చిందో లేదో అలా అవినీతికి తెరలేపిందని,50 రోజుల్లోనే రూ.1100 కోట్ల భారీ కుంభకోణానికి పాల్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన ఆరోపణలు చేశారు. సన్న బియ్యం కొనుగోళ్లలో భారీ కుంభకోణం జరుగుతోందని ఆరోపిస్తూ... సిఎం రేవంత్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. పౌరసరఫరాల శాఖలో జరిగిన భారీ కుంభ కోణంలో సిఎం రేవంత్‌రెడ్డి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ స్కామ్‌లో హైదరాబాద్ నుంచి డిల్లీ పెద్దల దాకా అనేక మంది హస్తం ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు.

ఈ మొత్తం స్కామ్‌లో బిజెపి పాత్ర కూడా అనుమానాస్పదంగా ఉందని, బిజెపి పార్టీ శాసనసభా పక్ష నేతనే స్వయంగా అవినీతి జరిగిందని చెబుతున్నా... కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. 35లక్షల టన్నుల ధాన్యం సేకరణకు గ్లోబల్ టెండర్లు పిలవడం వెనక అధికార పార్టీ అవినీతి దాగుందని కెటిఆర్ చెప్పారు. సన్నబియ్యం కొనుగోళ్ల కోసం జనవరి 25న కమిటీ వేసి, అదే రోజు గైడ్‌లైన్స్ జారీ చేసి అదే రోజు టెండర్లు ఆహ్వానించడం వెనక మతలబు ఇదేనని ఆరోపించారు. రాష్ట్రంలోని రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నా వారిని పక్కన పెట్టి గ్లోబల్ టెండర్లు పిలిచిందని ప్రభుత్వంపై మండిపడ్డారు. కేంద్రీయ బండార్ సంస్థ మనీలాండరింగ్‌కు పాల్పడటంతో తమ ప్రభుత్వం బ్లాక్ చేయగా... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రూల్స్ బ్రేక్ చేసి కేంద్రీయ బండార్‌తో పాటు నాలుగు సంస్థలకు వంత పాడుతోందని విమర్శించారు. ఈ సంస్థలు రాష్ట్రంలోని 4వేల మంది రైస్ మిల్లర్లకు బెదిరింపులకు గురి చేస్తున్నాయని కెటిఆర్ ఆరోపించారు.

మధ్యాహ్న బోజన పథకం కోసం 2.20లక్షల టన్నుల సన్న బియ్యం కొనుగోలు పేరుతో మరో కుంభకోణం జరిగిందని కెటిఆర్ ఆరోపించారు. ఈ రెండు స్కాంలు కలిపి రూ.1100 కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. ఈ కుంభకోణం గురించి సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రవీందర్‌సింగ్ 15 రోజుల కిందట మొదటిసారి నిర్దిష్ట ఆరోపణలు చేశారని, కానీ దానిపై సిఎం రేవంత్‌గానీ, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిగానీ ఈ రోజు వరకు పెదవి విప్పడం లేదన్నారు. ఈ స్కాంలలో హైదరాబాద్ నుంచి ఢిల్లీ పెద్దల దాకా అనేక మంది హస్తం ఉందన్న అనుమానం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా కేంద్రం కానీ, ప్రభుత్వం అధీనంలోకి ఎఫ్‌సిఐ కానీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

## నాగర్‌కర్నూల్ జిల్లాలో గోడకూలి నలుగురు కార్మికులు మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 26 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం ఆకారణంగా కురిసిన వర్షానికి రేకుల షెడ్డు కూలి నలుగురు మృతి చెందడంతో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన తాడూర్ మండలం ఇంద్రకల్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...నాగర్‌కర్నూల్‌జిల్లా తాడూర్ మండల కేంద్ర శివారులో అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో బెల్లె మల్లేష్ వ్యవసాయ పొలంలో డైరీషెడ్డును నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో సాయంత్రం భారీగా ఈదురు గాలులతోకూడిన వర్షంరావడంతో గాలికి రేకులు ఎగిరి పడటంతో నిర్మాణంలో ఉన్న గోడ కూలింది. వర్షం వస్తున్న తరుణంలో ఆ గోడ చాటుకు నిలబడి ఉన్న 8 మందిలో నలుగురు అక్కడి కక్కడే మృతి చెందాడు. తాడూర్ మండల కేంద్రానికి చెందిన షెడ్డు యజమాని రైతు బెల్లె మల్లేష్ (38), ఆయన కుమార్తె బెల్లె అనూష (10), పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన కూలీలు సల్వాజీ రాములు (35) అతనిభార్య సల్వాజి చెన్నమ్మ (34)అక్కడి కక్కడే మృతి చెందారు. బెల్లె రాజు (14), బిల్లె మల్లేష్ భార్య పార్వతమ్మ, మేస్త్రీలు చిన్న నాగులు, కుర్మయ్యలు తీవ్రంగా గాయపడ్డారు.

# అలజడి

>> స్టేషన్ పరిధిలో అడెడ్ ప్రాంతంలో ఉన్న సెల్ టవర్‌ను దగ్ధం చేయడమే కాకుండా పక్కనున్న జనరేటర్‌ను సైతం తగలబెట్టి పోలీసులకు సవాల్ విసిరారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు చర్ల మండలంలోని వద్దిపేట - పూసుగుప్ప ప్రధాన రహదారిలో ఉన్న రోటంత వాగుకు ఇరువైపులా శనివారం రాత్రి భారీ ఎత్తున చెట్లను నరికి పడేశారు. కల్వర్టులకు సైతం నిప్పు పెట్టారు. చెట్లు నరికి వేయడంతో పక్కనే ఉన్న కరెంటు స్థంబాలు విరిగి పడిపోవడంతో మారుమూల గ్రామాలైన ఉంజుపల్లి, వద్దిపేట, పూసుగుప్ప గ్రామాలకు కరెంటు సరఫరా నిలిచిపోయింది. వద్దిపేట, పూసుగుప్ప బేస్ క్యాంపుల మధ్యస్థ భాగంలో మావోయిస్టులు ఈ ఘటనకు పాల్పడ్డారు. అర్ధరాత్రి సమయం కావడంతో ఎక్కడ ఏం జరుగుతుందో అన్న ఆందోళన స్థానిక ప్రజానీకంతో పాటు బేస్ క్యాంపు బలగాల్లోను ఒకింత ఆందోళన నెలకొంది. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్ర సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ భయ భ్రాంతులకు గురి చేశారు. స్వల్ప సంఘటనల మినహా మావోయిస్టుల బంద్ ప్రశాంతంగా ముగిసింది.

# మూడంచెల భద్రత

>> సదుపాయాలు కల్పిస్తున్నారు. కౌంటింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు, ఏజెంట్‌లు సెల్‌ఫోన్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించరు. వీటిని కేంద్రం బయట భద్రపర చేందుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

**పల్నాడులో 144వ సెక్షన్ :**

ఎన్నికల అనంతరం హింసతో అట్టుడికిన పల్నాడులో గత 14 రోజులుగా 144వ సెక్షన్ కొనసాగుతుంది. దీంతో పాల్నాడులో కొన్ని చోట్ల పాక్షికంగా వ్యాపారాలు జరుగుతుండగా, మిగిలిన చోట్ల దాదాపు వ్యాపారాలుఅన్ని బంద్ అయ్యాయి. కౌంటింగ్ సమయం దగ్గర పడుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లాలోని చాలా గ్రామాల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు(కార్డన్ సెర్చ్)లు నిర్వహిస్తూ శాంతిభద్రతల పర్యవేక్షణకు కృషిచేస్తున్నారు. పల్నాడు భద్రతా వ్యవహారాలను ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, ఎస్పీ మల్లికా గార్గ్‌లు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

**అనంతపురంలో :**

అనంతపురంజిల్లాలో కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీభద్రతను ఏర్పాటు చేసారు. జెఎన్టీయు కౌంటింగ్ కేంద్రాన్ని పోలీసులు తమ ఆదీనంలోకి తీసుకున్నారు. కౌంటింగ్ రోజు పాస్‌లు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతిస్తామని అధికారులు ఇప్పటికే స్పష్టం చేసారు. జేఎన్‌టియు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, సిసి కెమెరాలతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. బాణాసంచా విక్రయాలపై నిషేధం విధించిన పోలీసులు, బాటిళ్లలో పెట్రోలు విక్రయాలను నిషేధించారు. శాంతిభద్రతల పర్యవేక్షణ నిమిత్తం జిల్లాకు ముగ్గురు పోలీస్ అధికారులను ప్రత్యేకంగా నియమించారు.

**తూర్పుగోదావరిజిల్లాలో :**

తూర్పుగోదావరిజిల్లాలో కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయపార్టీల నాయకులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత కోరారు. కౌంటింగ్ ఏజెంట్‌లు ముందుగానే సమాచారం అందించాలని, పాస్‌లు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతిస్తామని చెప్పారు. రాజానగరం నన్నయ్య యూనివర్శిటీలోపలికి వాహనాలకు అనుమతి లేదని, కౌంటింగ్ ఏజెంట్స్ కోసం దివాన్‌చెరువు, తదితర ప్రాంతాల్లో షటిల్ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి వచ్చేనెల 6వతేదీ వరకు ఉంటుందని, ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు, వారి మద్దతు దారులు బాణాసంచా కాల్చటం, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదన్నారు. కౌంటింగ్ కోసం ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కోసం 129 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

**తిరుపతిలో :**

తిరుపతి పద్మావతి మహిళా యూనివర్శిటీలో ఓట్ల లెక్కింపుకు 1053మంది సిబ్బందిని నియమించారు. చిత్తూరుజిల్లాలోని ఎస్వీసెట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్లలెక్కింపుకు 11వందల మందిని నియమించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-05-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
చవితి సా.4.54,
పూర్వాషాఢ ఉ.10.13
వర్జ్యం సా.5.59-7.33
దు.మ.12.39-1.31, 2) మ.3.15-4.07
శుభసమయం ఉ.9.00-9.30,
సా.7.45-8.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన విషయాలను తెలుసుకుంటారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** వృత్తి వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. అనుకోని ఆహ్వానాలు అందుకుంటారు.

**మిథునం:** ఋణ వత్తిడుల నుండి బయట పడతారు.నూతన మిత్రులు పరిచయమై మాట సహాయం అందిస్తారు.

**కర్కాటకం :** వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**సింహం :** కుటుంబంలో సమస్యలు తీరి ఊరట చెందుతారు. వాహన యోగం పొందుతారు.

**కన్య :** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృశ్చికం:** సన్నిహితులలో ఏర్పడిన తగాదాలు తీరతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**ధనుస్సు:** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**మకరం:**విందు, వినోదాలలో ఆనందంగా గడుపుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కుంభం :** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. సంఘ సేవా కార్య క్రమాలలో చురుకుగా పాల్గొంటారు..

**మీనం :** ఆరోగ్యం విషయంలో మెలకువ అవసరం. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:26/05/24

DAY - SINGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 641584
2nd Prize Rs.7000/- 42287
3rd Prize Rs.3500/-
06756 16188 34356 47772 55282
62184 72134 84491 93137 95931
4th Prize Rs.200/-
0589 0670 0782 1333 2041 3164 4212
6515 8755 9937
5th Prize Rs.100/-
1747 1782 2259 2394 2412 3170 5058
5509 6605 8898
6th Prize Rs.50/-
0195 1415 2983 4914 6301 7667 9476
0260 1607 3040 5077 6419 7713 9566
0271 1805 3202 5133 6472 7875 9582
0293 1957 3782 5325 6554 7886 9616
0330 1980 3966 5353 6601 7944 9710
0482 1991 4193 5717 6811 7970 9829
0485 2004 4266 5740 6961 8310 9846
0489 2058 4267 5809 7146 8332 9879
0557 2098 4314 5874 7175 8337 9908
0682 2231 4563 5888 7236 8432 9963
0732 2523 4614 5907 7335 8442
0796 2689 4658 6015 7387 8604
1133 2785 4667 6100 7432 8962
1155 2787 4693 6118 7481 9072
1215 2911 4706 6256 7585 9102

DAY - KUIL SERIES Dr No:240
1st Prize Rs.100000/- 356803
2nd Prize Rs.7000/- 50291
3rd Prize Rs.3500/-
00419 01671 04629 12447 19836
44757 51704 51885 75425 94798
4th Prize Rs.200/-
0251 1430 2091 2144 2396 5638 7398
9089 9200 9605
5th Prize Rs.100/-
0179 0618 4377 5204 5370 5710 6091
6799 7888 9312
6th Prize Rs.50/-
0019 1766 3474 4959 6643 7748 8665
0152 1959 3502 5038 6702 7752 8672
0271 2008 3800 5051 6712 7754 8791
0413 2026 3930 5115 6721 7899 8794
0431 2325 3944 5137 6904 7964 8946
0522 2383 3969 5174 7041 8083 9397
0571 2521 4022 5196 7074 8084 9755
0604 2546 4257 5243 7102 8213 9771
0743 2730 4383 5798 7167 8254 9845
0762 2882 4445 5814 7236 8280 9975
0849 3026 4542 5959 7372 8428
0965 3061 4563 5972 7545 8465
0974 3119 4570 6313 7576 8510
1377 3374 4734 6366 7735 8597
1748 3410 4826 6490 7746 8606

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:26/05/24

DAY - ROSA SERIES Dr No:240
1st Prize Rs.100000/- 568257
2nd Prize Rs.7000/- 59660
3rd Prize Rs.3500/-
02914 14125 26055 29705 32942
46237 71060 84921 89170 91680
4th Prize Rs.200/-
0349 0907 1986 2172 2717 2898 4526
6171 6337 7701
5th Prize Rs.100/-
1234 1901 3016 3323 4917 5156 5221
5775 6910 8278
6th Prize Rs.50/-
0166 1921 3973 4829 6109 7297 9192
0191 1982 4101 4847 6242 7386 9282
0199 2349 4146 4887 6286 7597 9284
0498 2586 4210 4952 6389 7781 9390
0533 2642 4218 5000 6420 7841 9453
0733 2973 4347 5066 6424 7920 9546
0848 3017 4368 5178 6469 8059 9836
0982 3035 4433 5256 6529 8191 9913
1051 3102 4441 5307 6622 8323 9951
1149 3347 4538 5500 6724 8329 9997
1231 3465 4706 5552 6745 8451
1528 3516 4719 5629 6804 8681
1643 3627 4745 5754 7022 8848
1704 3720 4757 5861 7080 9142
1846 3872 4775 5962 7268 9169

DAY - DEAR SERIES Dr No:240
1st Prize Rs.100000/- 522736
2nd Prize Rs.7000/- 22892
3rd Prize Rs.3500/-
10936 18381 26566 27124 41972
46121 60086 77244 77451 91926
4th Prize Rs.200/-
0659 2221 2371 2374 4677 6668 6780
7075 7108 7833
5th Prize Rs.100/-
1300 2287 2740 3076 4771 5221 5241
8469 8845 8875
6th Prize Rs.50/-
0064 1493 3659 5459 6738 7788 9075
0104 1665 3952 5497 6917 7812 9238
0107 1714 4095 5582 6942 7893 9468
0125 1746 4119 5598 6963 7978 9515
0190 1831 4196 5609 7020 8028 9540
0281 1980 4360 5850 7088 8049 9574
0387 2059 4577 6161 7245 8115 9716
0662 2597 4615 6214 7351 8307 9755
0804 2798 4678 6347 7377 8489 9919
0822 2958 4773 6381 7447 8552 9970
1123 3004 5146 6390 7450 8712
1279 3111 5217 6399 7502 8737
1287 3124 5290 6417 7521 8740
1385 3271 5312 6613 7660 8915
1455 3359 5337 6731 7720 8999

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:26/05/24

DAY - THANGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 786119
2nd Prize Rs.7000/- 17980
3rd Prize Rs.3500/-
01770 02041 27993 31859 46375
50586 54907 64580 75893 85464
4th Prize Rs.200/-
1470 1934 2424 3191 3644 6049 6968
7151 7567 7826
5th Prize Rs.100/-
0661 1929 2481 2592 4108 4239 5043
5513 5622 9158
6th Prize Rs.50/-
0235 1154 2994 4905 5865 7196 9136
0299 1171 3151 4931 5908 7324 9212
0335 1323 3217 5007 5918 7329 9320
0370 1379 3326 5067 6033 7624 9339
0442 1768 3354 5097 6040 7714 9371
0479 1805 3797 5098 6055 7722 9448
0652 1834 4063 5180 6079 7973 9458
0659 1946 4086 5297 6089 8011 9518
0769 2110 4107 5438 6483 8160 9567
0783 2168 4230 5515 6558 8194 9585
0944 2251 4290 5594 6694 8317
0959 2436 4567 5686 6819 8558
0981 2805 4621 5711 6932 8575
1031 2833 4690 5730 6950 8778
1099 2976 4804 5734 7020 8870

DAY - VAIRAM SERIES Dr No:99
1st Prize Rs.50000/- 475532
2nd Prize Rs.7000/- 59314
3rd Prize Rs.3500/-
05263 24498 26511 28490 29242
41839 45523 55442 80071 99732
4th Prize Rs.200/-
0059 0645 0651 0745 2071 5995 6213
6889 7238 9340
5th Prize Rs.100/-
0692 1661 1804 2008 3155 6044 7790
8539 9130 9867
6th Prize Rs.50/-
0167 1888 3098 4089 6015 7037 8781
0537 1939 3141 4103 6136 7097 8803
0591 1977 3242 4493 6160 7140 9014
0637 2067 3281 4564 6272 7207 9135
0734 2143 3285 4632 6273 7469 9224
0835 2218 3311 4803 6275 7911 9471
1107 2247 3466 5193 6333 8030 9660
1248 2264 3484 5251 6531 8040 9704
1331 2527 3519 5306 6666 8069 9841
1483 2539 3562 5388 6671 8139 9895
1527 2568 3607 5470 6685 8189
1605 2599 3632 5522 6735 8324
1704 2863 3813 5807 6778 8331
1731 2958 3932 5911 6800 8538
1814 2985 4004 5930 6909 8666

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:26/05/24

DAY - NALLANERAM SERIES Dr No:240
1st Prize Rs.50000/- 425825
2nd Prize Rs.7000/- 68307
3rd Prize Rs.3500/-
00814 09042 21383 28794 36813
40083 60747 90656 91065 91121
4th Prize Rs.200/-
0182 1639 2770 3508 3650 6525 7116
7505 7654 8746
5th Prize Rs.100/-
0784 2159 2173 2672 3013 4400 4423
5819 8892 9671
6th Prize Rs.50/-
0104 2017 3586 4960 6545 7910 8911
0118 2110 3705 5087 6567 7976 8985
0191 2187 3818 5355 6820 8198 9119
0217 2337 3993 5536 6846 8238 9215
0354 2339 4026 5544 7057 8338 9361
0396 2373 4132 5556 7159 8343 9499
0467 2417 4141 5573 7214 8375 9824
0563 2473 4212 5607 7266 8418 9914
0933 2736 4290 5627 7285 8425 9981
1203 2755 4295 5952 7368 8438 9985
1331 2863 4330 6058 7443 8459
1561 2940 4353 6100 7550 8528
1687 3242 4742 6105 7568 8689
1790 3248 4833 6226 7736 8727
1921 3376 4863 6312 7837 8770

DAY - MANI SERIES Dr No:99
1st Prize Rs.50000/- 929774
2nd Prize Rs.7000/- 94798
3rd Prize Rs.3500/-
03033 23980 33316 38056 77266
83989 84114 84562 96262 96651
4th Prize Rs.200/-
0424 0649 0704 0807 4084 5660 5744
6756 7410 7927
5th Prize Rs.100/-
0563 0960 1743 1991 2252 3126 3224
4482 6139 6223
6th Prize Rs.50/-
0165 1352 3308 4580 5740 6981 8778
0374 1603 3347 4729 5864 7189 8905
0392 1814 3532 4742 5891 7194 9070
0448 1852 3616 4792 5999 7490 9086
0567 1947 3623 4810 6003 7581 9271
0645 1972 3768 4866 6024 7716 9515
0838 2342 3854 4914 6214 7867 9673
0846 2705 3997 4920 6293 7903 9729
0891 2732 4025 4930 6354 8199 9744
0997 2822 4221 5050 6420 8201 9932
1073 2825 4225 5054 6422 8393
1167 2908 4229 5291 6456 8436
1181 2940 4373 5398 6683 8521
1201 3037 4523 5683 6786 8621
1202 3265 4528 5727 6858 8653

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:26/05/24

DAY - KUMARAN SERIES Dr No:240
1st Prize Rs.50000/- 782789
2nd Prize Rs.7000/- 52678
3rd Prize Rs.3500/-
10771 15885 16367 16535 36937
52001 59977 60587 85503 86244
4th Prize Rs.200/-
0104 1221 1385 1570 1733 3134 4246
4302 6701 6815
5th Prize Rs.100/-
1826 3114 4111 4472 6920 7151 7681
9369 9517 9957
6th Prize Rs.50/-
0354 2436 4382 5371 6467 7854 9081
0432 2446 4396 5381 6591 7867 9094
0457 2541 4479 5498 6798 7874 9130
0820 2626 4732 5561 6853 7947 9253
0992 2637 4780 5649 6903 8081 9315
1211 2657 4836 5659 6908 8332 9399
1300 3098 4863 5910 6918 8478 9618
1482 3586 4889 6051 6996 8578 9809
1636 3675 4982 6079 7000 8580 9921
1649 3734 5000 6155 7190 8661 9986
1723 3750 5080 6192 7288 8691
1889 3769 5223 6231 7514 8866
1979 3773 5243 6284 7607 8969
1989 4161 5246 6389 7666 9022
2120 4346 5305 6459 7797 9075

DAY - VISHNU SERIES Dr No:240
1st Prize Rs.50000/- 534480
2nd Prize Rs.7000/- 83411
3rd Prize Rs.3500/-
07661 21401 25530 52591 54425
55496 58149 66295 91269 95317
4th Prize Rs.200/-
0861 0884 1254 2279 3249 3624 7383
7568 8281 8287
5th Prize Rs.100/-
0198 0520 0914 4084 4482 4678 7467
7842 8175 9815
6th Prize Rs.50/-
0059 1318 2219 4216 5545 7717 9093
0113 1319 2395 4253 5578 7743 9127
0210 1356 2505 4346 5690 7831 9317
0254 1435 2629 4497 5719 7833 9336
0439 1514 2659 4640 6306 8082 9343
0441 1544 2721 4686 6365 8161 9509
0553 1622 2945 4807 6426 8223 9574
0634 1630 2990 4843 6445 8299 9585
0689 1655 3080 4939 6918 8451 9651
0717 1673 3103 4947 6991 8571 9757
0761 1688 3369 4977 7163 8604
0886 1835 3552 5198 7195 8751
1130 1997 4017 5390 7237 8898
1171 2028 4048 5434 7507 9053
1281 2184 4086 5497 7534 9064

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:26/05/24

SWARNALAXMI SERIES Dr No:240
1st Prize Rs.50000/- 843400
2nd Prize Rs.7000/- 21995
3rd Prize Rs.3500/-
19428 21579 32851 43890 54313
54819 65800 76613 87393 98446
4th Prize Rs.200/-
2309 2403 3135 3252 4256 4753 5537
7192 7747 8449
5th Prize Rs.100/-
0037 0687 3887 4058 7533 7553 8935
9045 9374 9630
6th Prize Rs.50/-
0142 1261 2625 4151 6300 7892 9096
0173 1400 2677 4552 6450 7960 9123
0207 1465 2771 4829 6574 8062 9132
0443 1469 2875 4971 6633 8078 9138
0539 1725 2889 5001 6707 8149 9185
0586 1755 2933 5050 6726 8179 9192
0601 1786 2966 5070 6790 8201 9194
0762 1797 3030 5262 7224 8312 9310
0795 1891 3063 5417 7319 8321 9329
0828 1896 3232 5451 7415 8435 9445
0878 2045 3424 5458 7596 8566
1025 2294 3823 5728 7695 8579
1032 2311 3931 6107 7755 8725
1041 2595 4103 6132 7790 8850
1240 2605 4109 6143 7843 8919

DAY - LION SERIES Dr No:99
1st Prize Rs.50000/- 153151
2nd Prize Rs.7000/- 64937
3rd Prize Rs.3500/-
18711 29400 29948 31886 42420
53441 64602 75535 86129 97353
4th Prize Rs.200/-
0853 2302 5273 5550 7046 8499 8525
8582 8978 9366
5th Prize Rs.100/-
0111 1029 1316 1581 4571 4725 6935
7864 8284 9012
6th Prize Rs.50/-
0054 1430 3055 4758 5847 7837 8896
0104 1603 3130 4808 6061 7862 8960
0140 1805 3287 4883 6176 7936 8989
0314 1941 3358 5009 6179 7956 9273
0404 2151 3386 5081 6222 7995 9305
0494 2240 3449 5154 6239 8277 9414
0729 2266 3454 5238 6398 8367 9552
0855 2303 3615 5449 6828 8420 9601
0856 2353 3854 5464 7060 8432 9632
0864 2388 3998 5556 7375 8437 9981
1027 2545 4246 5577 7509 8508
1050 2595 4304 5604 7583 8634
1079 2754 4375 5683 7602 8776
1124 2935 4437 5728 7784 8808
1174 3003 4730 5797 7801 8812

## నేటి నుంచి సీమ మీదుగా బెంగళూరు-గుల్బర్గాల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 26 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి ముగుస్తున్న నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ బెంగుళూరు-గుల్బర్గా-బెంగుళూరు మధ్య ప్రత్యేక ట్రై ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06261 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 27 నుంచి జూన్ 27 వరకు ప్రతి సోమ, బుధ, గురువారాల్లో బెంగుళూరు నుంచి రాత్రి 11:50 గంటలకు బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 12:30 గంటలకు గుల్బరా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06262 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28 నుంచి జూన్ 28 వరకు ప్రతి మంగళవారం, గురు, శుక్రవారాల్లో వారాల్లో సాయం త్రం 4:50 గంటలకు బయల్దేరి, మరుసటిరోజు తెల్లవారు జామున 4:45 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ రైళ్లుయలహంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆధోని, మంత్రాలయంరోడ్డు, రాయచూరు, క్రిష్ణా, యాద్గిర్ షాహాబాద్ స్టేషన్‌లో నిలుస్తాయి.

## ఎపి ప్రభుత్వ టీచర్ హైదరాబాద్‌లో అనుమానాస్పద మృతి

**హైదరాబాద్, మే26, ప్రభాతవార్త:** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఏపీ ప్రభుత్వ ఉపాధ్యయుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాజాగా చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే, అన్నమయ్య జిల్లా రాయచోటిలో జయప్రకాశ్ నారాయణ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో కూకట్‌పల్లి బాలాజీ నగర్‌లో ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాయచోటికి వెళ్తున్నట్లు సన్నిహితులకు చెప్పి బయలుదేరిన అతడు మియాపూర్ ప్రాంతంలో ఓయో లాడ్జిలో దిగారు. అయితే రోజంతా అతడు గది నుంచి బయటకు రాకపోవడంతో లాడ్జి నిర్వాహకులకు అనుమాన మొచ్చి తలుపులు తట్టారు. ఎంత సేపటికీ తలుపులు తెరవకపోవడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటనా స్థలానికి వచ్చి తలుపులు తెరవగా, లోపల జయప్రకాశ్ నారాయణ విగత జీవిగా కనిపించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం ఆయన మృతదేహాన్ని గాంధీఆసుపత్రికి తరలించారు. కాగా ఇది ఆత్మహత్యా, లేక హత్యా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## జగ్గయ్యపేట ధనంబోడు కాలనీలో కార్డెన్ సెర్చ్

**జగ్గయ్యపేట, మే 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ధనంబోడు కాలనీలో ఆదివారం పోలీసులు ఆకస్మికంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పాత నేరస్తులు, రౌడీషీటర్స్ కదలికలపై ప్రత్యేక నిఘా వేసిన పోలీసుశాఖ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టి 305 ఇండ్లను సోదాచేసి 120 బైక్స్, 3 ఆటోలు తనిఖీచేసి 8 బైక్స్, ఒక ఆటోకు ఎలాంటి పత్రాలు లేకపోవటంతో వాటిని స్వాధీనపర్చుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎన్‌టిఆర్ జిల్లా కమిషనరేట్ సిపి పిహెచ్‌డి రామకృష్ణ ఆదేశాలతో నందిగామ సబ్‌డివిజన్ వ్యాప్తంగా డిసిపి కె శ్రీనివాసరావు, ఏసిపి డాక్టర్ రవికిరణ్ ఉత్తర్వులతో జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి సిఐ ఎస్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో సర్కిల్ ఎస్‌ఐలు, సిబ్బంది ఈతనిఖీలు నిర్వహించారు.

## బ్లాక్ మెయిల్ రాజకీయాలకు వైఎస్సార్సీ భయపడదు

### ఎస్‌సి సెల్ నాయకులు

**జగ్గయ్యపేట, మే 26, ప్రభాతవార్త :** బ్లాక్ మెయిల్ రాజకీయాలు, చౌకబారు ఎత్తుగడలకు వైఎస్‌ఆర్‌సిపి భయపడదని వైఎస్‌ఆర్‌సిపి ఎస్‌సి సెల్ నాయకులు అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని వైఎస్‌ఆర్‌సిపి నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌సి సెల్ నాయకులు కటికల ఇజ్రాయిల్, గొర్రెపాటి సుదర్శన్, కారుపాటి జీవరత్నం, కన్నమాల శ్యామ్యూల్, గొర్రెపాటి బుల్లయ్య, కోట డేవిడ్, కంభాల బెంజిమెన్, దారెల్లి బాబూరావు మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన వేల్పుల విజయ్ ఎన్నికల కౌంటింగ్‌ను బహిష్కరిస్తున్నానని, వైఎస్‌ఆర్‌సిపి నేతలు దాడి చేస్తారని చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు తమ నేత సామినేని ఉదయభాను వెంట తిరిగిన విజయ్ అనహ్యాంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసి తమ పార్టీ నేతలపై నిందలు మోపటం, తప్పుడు ఆరోపణలు చేయటం దారుణమన్నారు. తిన్నింటి వాసాలు లెక్కించే ఇలాంటి వారందరికి జూన్ 4వ తేదీన వెలువడే ఫలితాలు సమాధానం ఇస్తాయని, ఉదయభాను అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని అన్నారు.

## పాలిటెక్నిక్ పూర్తి చేసిన 12వేల మందికి ఉద్యోగాలు : కమిషనర్ నాగరాణి



ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులతో రాష్ట్ర సాంకేతికవిద్యా కమిషనర్ నాగరాణి

**విజయవాడ, మే 26, ప్రభాతవార్త:** గత విద్యాసంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ పూర్తి చేసిన 12వేలమందికి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగావకాశాలు లభించినట్లు రాష్ట్రసాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సాంకేతిక పాలిటెక్నిక్‌లలో ఆదివారం ఎచీవర్స్ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా విజయవాడలోని పాలిటెక్నిక్ కళాశాల్లో జరిగిన కార్యక్రమానికి నాగరాణి ముఖ్యఅతిధిగా హాజరై ఉద్యోగాలకు ఎంపికయిన అభ్యర్థులకు జాబ్‌లెటర్‌లు అందచేసారు. ఈసందర్భంగా నాగరాణి మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉద్యోగం చేస్తూనే ఉన్నత చదువులు పూర్తిచేయాలని సూచించారు. సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో వివిధ సంస్థలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. పాలిటెక్నిక్ పూర్తిచేసిన వారికి టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్, మెఘా ఇంజనీరింగ్, జిఈ ఏరోస్పేస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్, తదితర పేరొందిన సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించామని చెప్పారు. క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఉద్యోగాలు సాధించిన వారికి ఎక్కువ మొత్తంలో వేతనం వస్తుందని, అనేక మందికి రూ.8లక్షల వార్షిక వేతనం అందుకుంటున్నారని వివరించారు. ఈకార్యక్రమంలో సాంకేతిక విద్యాశాఖ ఉపసంచాలకులు డాక్టర్ యంఎవి.రామకృష్ణ, లోకేష్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ వెంకట్రావ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ సారధి, తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి సంఘటనలో తప్పుడు కేసులు ఎత్తి వేయండి

### నా కుమారులు హర్ష, సాయి ప్రతాప్‌రెడ్డిలకు ఈఘటనతో సంబంధం లేదు

### జిల్లా ఎస్పీని కలిసిన తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**అనంతపురం, మే 26 ప్రభాతవార్త:** ఎన్నికల్లో భాగంగా పోలింగ్ అనంతరం ఈ నెల 14వ తేదిన తాడిపత్రిలో జరిగిన సంఘటనలో నా కుమారులు హర్షవర్దన్‌రెడ్డి, సాయిప్రతాప్‌రెడ్డిలకు ఎలాంటి సంబంధం లేదని, ఆరోజు ఉదయం 8:30 గంటలకే ఇంటి నుంచి కుటుంబ సభ్యులతో వెళ్లిపోయారని, అందుకు సిసి పుటేజీలే సాక్షమని, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అభిప్రాయ పడ్డారు. ఈ మేరకు అనంతపురం జిల్లా ఎస్పీని ఆదివారం కలిసి తాడిపత్రి సంఘటనను వివరించి తప్పుడు కేసులను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. తాడిపత్రి సంఘటనలో పోలీసులు వ్యవహరించిన ఏకపక్ష చర్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. తాడిపత్రిలో ఈ నెల 14వ తేదిన వైసీపీ ఏజెంట్‌ను టిడిపి వారు కొట్టారనన కారణంతో ఏజెంట్‌ను పరామర్శించి టిడిపి నాయకుడు సూర్యముని ఇంటి వద్దకు వెళ్తున్న సందర్భంలో 14వ తేది మధ్యాహ్నం గొడవలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఆ గొడవల్లో తమ కుమారులు హర్షవర్దన్‌రెడ్డి, సాయిప్రతాప్‌రెడ్డిలు లేరని ఆ రోజు ఉదయం 8:30 గంటలకే బెంగుళూరుకు వెళ్లిపోయారని అయినప్పటికీ సిఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు కట్టారని, సిసి పుటేజీలు పరిశీలించి పూర్తి స్థాయిలో విచారించి కేసు నుంచి తమ కుమారులను తొలగించాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి



జిల్లా ఎస్పీని కలిసిన అనంతరం బయటికి వస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి తదితరులు

జిల్లా ఎస్పీ గౌతమిశాలిని కోరినట్లు తెలియవచ్చింది. అదే విధంగా 14వ తేది సాయంత్రం ఎమ్మెల్యే పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి వర్గాల మధ్య పరస్పరం రాళ్లదాడులు చేసుకున్న విషయం తెలిసిందే. ఆ సంఘటనకు సంబంధించిన కేసులో కూడా తన కుమారులపై కేసులు పెట్టారని ఆ సంఘటనలో కూడా తన కుమారులు లేనందున పూర్తి స్థాయిలో విచారించి కేసులను ఎత్తివేయాలని జిల్లా ఎస్పీని ఎమ్మెల్యే పెద్దారెడ్డి కోరినట్లు సమాచారం. అదే విధంగా తాడిపత్రి సంఘటన జరిగిన సమయంలో ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గన్‌మెన్‌లతోపాటు ఐదారు మంది నాయకులతో తాడిపత్రికి పరామర్శించేందుకు వచ్చారని, ఆ విధంగా పరామర్శించేందుకు వచ్చిన ఐదారు మంది వైసీపీ నాయకులపై కూడా పోలీసులు కేసులు కట్టడం ఏంటని వారు ఏమైనా దౌర్జన్య కాండలో పాల్గొన్నారా అని ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాడిపత్రి సంఘటనతో సంబంధం లేని ధర్మవరం వైసీపీ నాయకులు కూడా కేసుల నుంచి తొలగించాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి జిల్లా ఎస్పీని కోరినట్లు సమాచారం. తాడిపత్రి ప్రాంతంలో ధర్మవరం ప్రాంతం వారు పాల్గొనలేదని పోలీసులు తప్పుడు కేసులు పెడితే మళ్లీ ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించినట్లు అవుతుందని ఎమ్మెల్యే పెద్దారెడ్డి అభిప్రాయ పడ్డారు. ఈ సంఘటనలకు సంబంధించి పూర్తి స్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని జిల్లా ఎస్పీ గౌతమి శాలి ప్రత్యేకంగా ఎమ్మెల్యే పెద్దారెడ్డికి హామీ ఇచ్చినట్లు తెలియవచ్చింది. జిల్లా ఎస్పీని కలిసిన వారిలో తాడిపత్రి వైసీపీ లీగల్ సెల్ ఇన్‌చార్జ్, న్యాయవాది సత్యనారాయణరెడ్డి కూడా ఉన్నారు.

## రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు

### ట్రాఫిక్‌తో సతమతం

**శ్రీకాళహస్తి,మే 26 ప్రభాతవార్త:** 'బాబోయ్ ఇదేక్కడి జనం. వరుస సెలవులతో శ్రీకాళహస్తీశ్వరాలయం కిట కిట.' ముఖ్యంగా సన్నిధివీధిలోని నాల్గవ గేటు వద్ద పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఆదివారం 5వేల పూజలు జరగటం గమనించదగ్గ విషయం. సాధారణం



ఆలయం వద్ద నిరీక్షిస్తున్న భక్తులు

గానే శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో హాజరౌతారు. అయితే వరుస సెలవులతో రెండు రోజులుగా ఆలయం భక్తులతో కిట కిట లాడుతుంది. వచ్చిన భక్తుల దర్శనాలకు అవకాశం కల్పిస్తూ అడ్డదారి దర్శనాలతో భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయ సిబ్బంది ప్రణాళికలు అమలు చేస్తున్నారు. అధికారిక సమాచారం మేరకు ఆదివారం సుమారు 30వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు రికార్డు. శివరాత్రిని మరపించాయి. ఏ గేటు నుంచి చూసినా చీమల దండులా భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనాలకు పూజలకు బారులు తీరారు.

**దళారుల ఇష్టారాజ్యం: పట్టించుకునే దిక్కులేక ..**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులు నిలువుదోపిడికి గురౌతున్నారు. ఈ దివ్యక్షేత్రం అప్రదక్షిణ క్షేత్రం. అయితే పరిపాలనా సౌలభ్యంకోసం దక్షిణ గోపురం వైపు పరిపాలనా భవనాలను నిర్మించారు. దాంతో అదే ప్రదాన ద్వారంగా మారింది. విఐపిలు, బస్సుల్లో వచ్చే జనం, కార్లలో వచ్చే జనం నాల్గవ గేటు గుండానే ప్రవేశిస్తారు. దాంతో ఈ ప్రాంతాలు వ్యాపార కేంద్రాలుగా మారాయి. ముఖ్యంగా మూడవగేటు, నాల్గవ గేటు మార్గాలు దళారులకు వరంగా మారాయి. ఇక్కడే కార్ పార్కింగ్ ఉండటంతో 'ప్యాకేజిలు' ఖరారు చేసుకునే వారికి అనుకూలంగా మారింది. గతంలో పిఆర్‌ఓ కార్యాలయం వద్ద ఒకరిద్దరు పిఆర్‌ఓలు ఉండే వారు. ఈ ప్రభుత్వంలో ప్రతి దళారికి ఒక గుర్తింపు కార్డు పిఆర్‌ఓ హోదా. దాంతో వ్యవస్థ పూర్తిగా గాడితప్పింది. అభాసుపాలౌతుంది. అయితే పాలకులు గుడి ఎటు పోతే మాకెందుకు? మన వారు సౌఖ్యంగా ఉండాలనే అజెండాతో అడుగులేయటంతో ప్రభావం పాలనపై పడుతుంది. ఇప్పటికైనా మేల్కోనాలి.

**రికార్డు స్థాయిలో పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది. ఈనేపథ్యంలో శనివారం ఆలయంలో రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారిసంఖ్య 3028 ఉంది, కాగా రూ.750ల టిక్కెట్లుకొనుగోలు చేసి పూజలుచేసుకున్న వారి సంఖ్య 1240 రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారి సంఖ్య 316, రూ.2500 టిక్కెట్లతోపూజలు చేసుకున్నవారు 284, రూ.5000ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు 67 మంది పూజలు చేయించుకున్నారు. కాగా అభిషేకాలు కూడా గణనీయంగా జరిగినట్లు అధికారులుప్రకటించారు. అభిషేకాలు 94 జరుగగా సాయంత్రం నిర్వహించే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 32 ఇక శనీశ్వరాభిషేకాలు 10 జరిగాయి. ప్రత్యేక దర్శన టిక్కెట్లు 5374 ప్రసాదాలు సుమారు 25 వేలు అమ్మకాలు జరిగాయి.

**సన్నిధివీధిలో గందరగోళం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల పరిస్థితి సన్నిధివీధిలో గందరగోళంగా మారుతుంది. వాస్తు రీత్యా ఈ ఆలయం అప్రదిక్షణ క్షేత్రం. కాబట్టి శాస్త్ర ప్రకారం బిక్షాల గాలిగోపురం నుంచి భక్తులు ప్రవేశించాలి. అయితే కొందరు అధికారుల తీరుతో దర్శనాలను నాల్గవగేటు నుంచి వస్తున్నారు. విఐపిలుకూడా ఇదే దారిలో వస్తున్నారు. దాంతో నాల్గవ గేటు వద్ద పరిస్తితి ఆగమ్యగోచరంగా మారుతుంది. ఇక్కడ ఓ వైపు బస్సులు, మరో వైపు విఐపిల వాహనాలతో కిట కిట లాడుతున్నాయి. ఇక ఆటోలు వ్యాపారాల కోసం ఇక్కడ తిష్టవేయటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. మాస్టర్ ప్లాన్ అమలులో ఆలయానికి దక్షిణం వైపు ఉన్న స్థలాలను సేకరిస్తామని అధికారులు చెబుతున్నారు. ఇది జరిగితే తప్ప ఇక్కడ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం ఉండదు.

## దుర్గమ్మ ఆలయంలో గణపతి హోమం

**ఇంద్రకీలాద్రి, మే 26, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న గణపతి స్వామి వారికి ఆదివారం చవితి సందర్భంగా అభిషేకాది పూజలను అర్చకులు నిర్వహిం చారు. అనంతరం శ్రీగణపతి హోమం నిర్వహించి పూర్ణాహుతులు సమర్పించారు. ఈ సందర్భంగా ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సందర్భంగా సూర్యోపాసన పూజలు నిర్వహించారు. అరుణ పారాయణం, ఆదిత్యహృదయం పఠిస్తూ అర్చకులు సూర్యనమస్కారాదిక్రతువులనుపూర్తి చేశారు. అనంతరం ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**భక్తుల రద్దీ:** దుర్గమ్మను దర్శించుకోటానికి ఆదివారం శెలవుదినం కారణంగా పెద్ద ఎత్తున



దుర్గమ్మ దర్శనం చేసుకుంటున్న భక్తులు

భక్తులు తరలి వచ్చారు. వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులభంగా దర్శనమయ్యేలా ఇఓ ఎఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు. **అలరించిన నృత్యనీరాజనం:** దుర్గమ్మను ప్రస్తుతిస్తూ సాగిన కీర్తనకనుగుణంగా శ్రీ నటరాజ సాంస్కృతిక పీఠంకు చెందిన కళా కారులు ఎంవిఎల్ సత్యవాణి శిష్యబృందం అందించిన కూచిపూడి నృత్యం భక్తులను అలరించింది. నర్తన గణపతి, సీతాప హరణం, బాలకనకమయ, అష్టలక్ష్మి స్తోత్రం, భావములోన, కదిరి నృసింహుడు, శ్రీరామా యణం, దశావతారాలు, బ్రహ్మాంజలి, శివస్తుతి వంటి కీర్తనలకనుగుణంగా కళాకారులు నృత్యరీతులతో ఆద్యంతం ఆకట్టుకున్నారు.

# తిరుమల సమాచారం



## వేసవిసెలవులతో సర్వదర్శనానికి 34గంటలు

**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులుకొనసాగుతుండటం, వరుసగా రెండు రోజులు సెలవులురావడంతో ఇష్టదైవమ్ వేంకటేశ్వర స్వామిదర్శనానికి భక్తులు భారీగా చేరుకున్నారు. విపరీతంగా భక్తులరద్దీతో తిరుమలలోని వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు, నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి. ఆలయం వెలుపల క్యూలైన్లు మూడుకిలోమీటర్లు వరకు భక్తుల లైన్లు చేరాయి. వెంకన్న సాధారణ సర్వదర్శనానికి 34గంటలు సమయం కేటాయిస్తున్నారు. సర్వదర్శనం టైమ్ స్లాట్ టోకెన్లు భక్తులకు 14గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఎనిమిది గంటలు సమయం నిరీక్షణ తప్పడం లేదు, పెరిగిన విపరీత రద్దీతో శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రంవరకు 48వేలమంది భక్తులకు మహా లఘు దర్శనం చేయించారు.

## అంజనాద్రిలో జూన్ 1నుండి హనుమజ్జయంతి ఉత్సవాలు

### ఆకాశగంగలోని బాలాంజనేయునికి ప్రత్యేక అభిషేకం

**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండ ల్లోని తిరుమల ఆకాశగంగ ప్రాంతంలో మరో దివ్యపుణ్యక్షేత్రం బాలాంజనేయస్వామికి జూన్ 1వతేదీ నుండి 5వరకు ఐదురోజులపాటు హనుమజ్జయంతి ఉత్సవాలు జరగనున్నాయి. బాల ఆంజనేయస్వామి పుట్టుక ఆకాశగంగ ప్రాంతంలోనే అని చారిత్రక ఆధారాలతో ,పురాణాల్లో పేర్కొనబడింది. తిరుమల తిరుపతి దేవస్థానం కూడా బాల ఆంజనేయస్వామి జన్మస్థలం గుర్తించి నాలుగు సంవత్సరాలుగా ఇక్కడే జయంతి ఉత్సవాలు నిర్వహిస్తోంది. ఈ ఏడాది జూన్ 1వతేదీ నుండి 5వరకు పలు రకాల విశేష ఉత్సవాలు, ప్రత్యేక అభిషేకాలు జరిపించనున్నారు. అంజనాద్రిలోని ఆకాశగంగ ఆలయం, జపాలి తీర్థంలోని హనుమాన్ జయంతి వేడుకలు జరగనున్నాయి. ఆకాశగంగలోని అంజనాద్రి ఆలయంలో జూన్ 1న హనుమజ్జయంతి సందర్భంగా అంజనాదేవి, బాలాంజనేయస్వామికి ఐదురోజులు ఉదయం 8.30గంటల నుండి 10గంటల వరకు అభిషేకం చేయనున్నారు. మొదటిరోజు జూన్ 1న మల్లెపూలు, 2న తమలపాకులు, 3న ఎర్రగన్నేరు, కనకాంబరాలు, 4న చామంతి పూలు, జూన్ 5వతేదీ బుధవారం సింధూరంతో అభిషేకం చేస్తారు. వేదపండితులు ఆంజనేయ సహస్రనామార్చన, మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి, అంజనాదేవికి అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 10గంటలకు ఆకాశగంగ వద్ద ఆంజనేయ జన్మవృత్తాంతంపై ప్రవచన



కార్యక్రమం ఉంటుంది. అలాగే జపాలిలో ఐదురోజులు పాటు మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల మధ్య దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం, జూన్ 1న హరికథ, 2న అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనలు, 3న దాస సంకీర్తనలు, 4,5,తేదీల్లో హరికథ గానం ఉంటుంది. నాదనీరాజనం వేదికపై ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇందుకుగాను అంజనాద్రిని టిటిడి సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తోంది.

## శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి





**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిటి రవికుమార్, ఆరోగ్యశ్రీ సిఇఒ లక్ష్మీశ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వీరు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతంపలికారు. దేవదేవుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం ఆరోగ్యశ్రీ వైద్యసేవలను రోగులకు సకాలంలో అందించేందుకు అన్ని చర్యలు తీసుకుందని, కార్పొరేట్, ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసేవలు జరుగుతున్నాయన్నారు.

## జూన్ 19నుండి గోవిందుని ఆలయంలో జ్యేష్టాభిషేకాలు

### ఉత్సవమూర్తుల పరిరక్షణకు జాగ్రత్తలు

**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన వేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజులపాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్టానక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవ మూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు 19వతేదీ బుధవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప



స్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు. ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 21వతేదీ శుక్రవారం విశేష పూజలు, అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్ నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

## రేపు అగ్నిబాణ్ సార్టెడ్ రాకెట్ ప్రయోగానికి ఏర్పాట్లు

**శ్రీహరికోట (తడ), మే 26 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ప్రైవేటు సార్టెడ్ అగ్నిబాణ్ రాకెట్ ప్రయోగాన్ని మంగళవారం ఉదయం జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఈ రాకెట్ ప్రయోగం పలుమార్లు వాయిదా పడింది. చెన్నైకి చెందిన ప్రైవేటు అంతరిక్ష స్టార్టప్ అగ్నిబాణ్ సార్టెడ్ పరీక్ష చేపట్టడానికి నిర్ణయించింది. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలోని ప్రైవేటు ప్రయోగ వేదిక, మిషన్ కంట్రోల్ సెంటర్‌ను స్వయంగా ఏర్పాటు చేసుకున్నారు. అయితే కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఈ ప్రయోగం పదేపదే వాయిదా పడింది. అయితే ప్రస్తుతం మంగళవారం ఉదయం 5.45 గంటలకు ఈ ప్రయోగం జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రయోగ వీక్షణకు విఐపిలు రావడం లేదు. మీడియాను కూడా షార్ లోపలికి అనుమతించడం లేదు. సబ్ ఆర్బిటల్ టెక్నాలజి డెమానుస్ట్రేటర్‌గా పిలుస్తున్న ఈ అగ్నిబాణ్‌ను చెన్నైకి చెందిన అగ్నికుల్




కాస్మోస్ సంస్థ రూపొందించింది. అగ్నికుల్ కాస్మోస్ ప్రైవేటు లిమిటెడ్ వారు మద్రాసు ఐఐటిలో దీన్ని తయారు చేశారు. ఈ వాహక నౌక ఒక సింగిల్ పీస్ త్రీడీ ప్రింటెడ్ ఇంజన్‌తో పనిచేస్తుందని ఇప్పటికే నిర్వాహకులు తెలిపారు. ఈ సారి అయినా ప్రయోగం వాయి దా లేకుండా జరగాలని పలువురు ఆశిస్తున్నారు.

వార్త

జీవితం ఒక క్షేత్రం. దాని ఫలసాయం నీవు నాటే విత్తుల మీద ఆధారపడి ఉంటుంది.

-బీచర్


# తైవాన్‌పై యుద్ధమేఘాలు!

ఆసియా ఖండంలోని రెండు దేశాల మధ్య నెలకొంటున్న వివాదం ఇప్పుడు ప్రపంచ దేశాలను కలవరపెడుతోందనడంలో అతిశయోక్తి లేదు. అంతర్జాతీయ వాణిజ్యానికి కేంద్ర బిందువుగా మారిన తైవాన్ జలసంధి ఇప్పుడు చైనా పరం అవు తుందంటే ప్రపంచదేశాలు సైతం అంగీకరించే విషయం కానేకాదు. దీనికితోడు తైవాన్ ఎప్పటినుంచో స్వతంత్ర దేశంగా కొనసాగాలని శతవిధాలా కృషి చేస్తోంది. అందుకు తగ్గట్టుగా ఇతర అగ్రరాజ్యాల మద్దతును కూడగట్టింది కూడా. తైవాన్ అనేది చైనాలోని అంతర్భాగమని, ఈ ద్వీపదేశం తమనుంచి విడిపోయిన ప్రావిన్స్ అని చైనా ఆధిపత్యంతోనే కొనసాగుతుందని చైనా వాదిస్తోంది. చివరికి తమదేశంలో ఎప్పటికైనా భాగమేనని, సైనిక చర్యతో అయినా సరే చైనాలో విలీనం చేసుకుంటామని జిన్‌పింగ్ నేతృత్వంలోని చైనా ప్రకటిం చింది. మరోపక్క తైవాన్‌కు ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ప్రజాస్వామ్య వ్యవస్థలకు గట్టి బలం చేకూర్చే విధమైన పార్టీ గెలి చింది. అధ్యక్షుడుగా విలియంలై బాధ్యతలు చేపట్టారు. మా ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం అలవాటు చేసుకోం డని తైవాన్ కొత్త అధ్యక్షుడు ఇచ్చిన పిలుపుపట్ల చైనా తీవ్ర ఆగ్రహావేశాలతో ఊగి పోయింది. శతాబ్దాల క్రితం తమ నుంచి పరారయి వేరుకుంపటి పెట్టుకున్నంత మాత్రాన ప్రత్యేక దేశం అయిపోదని, అంతర్జాతీయంగా తైవాన్‌కు గుర్తింపులేదని వాదిస్తున్న చైనా ఈసారి తన మిలిటరీ విన్యాసాలను మరింత తీవ్రం చేసింది. తరచూ తైవాన్ భూభాగం చుట్టూ సైనిక విన్యాసాలతో భయ పెడుతున్న చైనా నయాన్నో భయాన్నో తన దారికి తెచ్చుకోవాలని ఈ చిన్న ద్వీపకల్ప దేశంపై లెక్కలేనన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఏ చిన్న సాకు లభించినా తైవాన్‌పై సైనిక విన్యాసాలతో ఆదేశాన్ని కలవరపెడుతోంది. ఇప్పుడు కొత్తగా అధ్యక్షుడు ఎన్నికైన తర్వాత మళ్లీ తన ప్రయ త్నాలను ముమ్మరం చేసింది. తైవాన్ గగనతలంపై సైనిక విమానాలు కవాతు నిర్వహించాయి. సముద్ర జలాల్లో చైనా యుద్ధనౌకలు విన్యాసాలు చేస్తూ కనిపించాయి. అయినా కూడా తైవాన్ మొక్కవోని ధైర్యంతో ముందడుగు వేస్తోంది. నిన్నమొన్నటివరకూ భారత్‌లోని ఈశాన్యప్రాంతంలో ఉన్న అరుణాచల్‌ప్రదేశ్ చైనా అంతర్భాగమని వాదిస్తూ వస్తున్న చైనా ఇదే తరహాలో ఉత్తరాఖండ్‌లోని మూడు భూభాగాలను నేపాల్‌ను రెచ్చగొట్టి తమ ప్రాంతాలుగా ప్రకటించుకునేలా చేసి ఇరుదేశాల మధ్య చిచ్చుపెట్టి తన విస్తరణ కాంక్షను అమలు చేస్తోంది. అక్కడితో ఆగకుండా నేపాల్ సరిహద్దుల్లోని గ్రామాల్లో చైనాభాషను బలవంతంగా రుద్దుతోంది. అక్కడి గ్రామాలకు చైనా బోర్డులు పెట్టి మరీ తమ భూభాగంగా చెప్పుకునేందుకు సకల చర్యలు చేసింది. తన విస్తరణ కాంక్షలో భాగంగానే ఇప్పుడు తైవాన్‌పై పట్టుకోసం పాకులాడుతోంది. అమెరికా స్పీకర్ నాన్సీ పెలోసీ పర్యటన సందర్భంలో కూడా ఇదేవిధంగా సైనిక విన్యాసాలు, యుద్ధవిమానాలు గాలిలో ఎగురుతూతైవాన్ పౌరులను భయకంపితులను చేసే ప్రయత్నం చేసాయి. ఈద్వీపదేశాన్ని పాత చరిత్రను ప్రస్తావించి తమ దేశంలో అంతర్భాగంగా మలుచుకుంటే అంతర్జాతీయ రవాణా వ్యవస్థపై పట్టుసాధించవచ్చన్న కుయ్యేత్తులు చైనా వేస్తోంది. ఈ ధోరణి ముందుగానే పసిగట్టిన తైవాన్ దౌత్య పరంగా 13కుపైగా దేశాలతో సత్సంబంధాలు కొనసాగిస్తోంది. మరోపక్క తైవాన్‌ప్రభుత్వాన్ని గుర్తించకుండా ప్రపంచదేశాలపై చైనా ఒత్తిడిని కూడా పెంచుతోంది. అందువల్లనే ఇప్పుడు కేవలం 13 దేశాలు మాత్రమే తైవాన్‌కు మద్దతిచ్చే దేశాల్లో ఉన్నాయి. వీటిలోప్రధానిగా ఐరోపా కూటమి దేశాలున్నాయి. వీటితోపాటే అభివృద్ధి చెందిన అమెరికా, జపాన్, బ్రిటన్ వంటి దేశాలమద్దతు పుష్కలంగా లభిస్తోంది. పైగా తైవాన్‌పై సైనిక చర్యను ప్రతిఘటిస్తామని, అవసరమైతే తైవాన్‌కు అన్ని విధాలా అండగా ఉంటామని అమెరికా ప్రకటించేసింది కూడా. ఈ పరిణామాల నేపథ్యంలోనే తైవాన్‌కు ఉన్న చైనా ముప్పు కొంతవరకూ బ్రేక్‌పడిందనే చెప్పాలి. అంతర్జాతీయంగా కూడా తమకు నిరసన తప్పదని భావించిన చైనా కేవలం సైనిక విన్యాసాలతోనే సరిపెట్టింది. తన విన్యాసాలను వేర్పాటువాద చర్యలకు బలమైన శిక్ష అని ప్రకటించిచైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సమర్థించుకుంది. ఎంతలేదని భావించినా చైనా నుంచి ఎప్పటికైనా తనకు ముప్పు తప్పదని భావిస్తున్న తైవాన్‌కు ప్రస్తుత పరిస్థితుల్లో ఇతర దేశాలతో సయోధ్యకు వెళ్లడం మంచిది. చైనాను వ్యతిరేకించే దేశాల మద్దతు పొందడం కూడా అనివార్యమైన పరిస్థితులు ఇప్పుడు ఏర్పడ్డాయి. ఐక్యరాజ్యసమితి సంపూర్ణ మద్దతును పొందగలిగితే సైనిక చర్య వంటి వాటినుంచి తప్పించుకోవచ్చన్న భావన ఆదేశ పౌరుల్లో వ్యక్తం అవుతోంది. ఇప్పటికిప్పుడు ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలు ఇజ్రాయిల్ గాజాస్ట్రిప్, ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను చూస్తున్న ప్రజలు యుద్ధాలను కోరుకోవడంలేదు. శాంతియుత సామరస్యవాతావరణంలో తమకు స్వయంప్రతిపత్తి ఉన్న సర్వసత్తాక సార్వభౌమత్వం ఉన్న దేశంగా భాసిల్లాలనే తైవాన్ పౌరులు కోరుకుంటున్నారు. శాంతియుత జీవనం, వాణిజ్యార్థికాభివృద్ధి పెరగాలంటే యుద్ధభయాలను తైవాన్‌ప్రజలు విడనాడాలి. ఆ దిశగా ఆ దేశ పాలకులుసైతం నిర్విరామంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అదేలేని పక్షంలో పక్కలో బల్లెంలా చైనానుంచి నిరంతర ఆక్రమణ ముప్పును ఎదుర్కొనక తప్పదని ప్రస్తుత చైనా విన్యాసాలు చెప్పకనే చెపుతున్నాయి. అందుకు ధీటుగా అంతర్జాతీయ గుర్తింపును సాధించడమే తైవాన్ ముందున్న కింకర్తవ్యం అని నిస్సందేహంగా చెప్పాలి.

> ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఈ మూడింటితోనే చాలా మంది సామాన్యులు నాయకులైనారు.
>
> మహాత్మాగాంధీ



> అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.
>
> ఆడమ్ స్మిత్



# ప్రజావాక్కు



### చేనేత పార్కుల ఏర్పాటు

కేంద్రం ప్రకటించిన ఏడు చేనేత పార్కులలో ఒక టెక్స్టైల్ కార్ఖానగాఇండియా అవతరించబోతోంది.అంత మాత్రమే కాకుండా కేంద్రం ప్రకటించిన ఏడు పార్కులు కర్ణాటక, తమిళనాడు,తెలంగాణ,మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్,ఉత్తరప్రదేశ్ అన్ని నదితీర రాష్ట్రాలు కావడం ముఖ్యం. తెలంగాణ మహారాష్ట్రాలలో శ్రేష్టమైన పత్తి పండడం గమనించవచ్చు. ముఖ్యంగా కర్ణాటకలో పెట్టబోయే పార్క్‌కి హైదర్ అలీ పేరుసముచితంగా ఉంటుంది. ఎందుకంటే సేనాధిపతిగా పనిచేసి సర్వస్వతంత్రాన్ని ప్రకటించుకున్నాడు.అంతమాత్రమేకాదు తనరాజ్యాన్ని మద్రాస్ నుండి శాంతోమువరకు విస్తరించినవాడు.దేశ పారిశ్రామిక ప్రగతిలో14శాతం వాటాను, జిడిపిలో నాలుగుశాతం వాటాను ఆక్రమిస్తున్న ఈరంగానికి మరిన్ని ఇంసెంటివేస్ ఇవ్వాలి.

-భారత అవినాష్, జనగామ

### కొరవడిన నిఘా

భద్రత విషయంలో ఒక్క సిసికెమెరా వందమంది పోలీసులతో సమానమని అధికారులు చెబుతుంటారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం వీటినిర్వహణను సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు.హైదరాబాద్ మహానగరంలోని కొన్ని ప్రధాన రహదారుల్లో, ముఖ్యమైన ప్రాంతాల్లో, జనావాసాలు ఎక్కువగా ఉన్నప్రదేశాల్లో దొంగతనాలు జరిగినప్పుడు,పసిపిల్లలు, ఎవరైనా వ్యక్తులు కిడ్నాప్‌లకు గురైనప్పుడు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు పోలీసు అధికారులు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను ఆధారంగా చేసుకుని నేరస్తులను పట్టుకోవడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి.

- కె.శ్రావణ్, హైదరాబాద్

### సామాన్యుడి కష్టాలు

సార్వత్రిక ఎన్నికలు అనంతరం రౌడీషీటర్ల కారణంగా పోలీసు వారినిబంధన ప్రకారంపెట్రోల్‌బంక్‌లో ఖాళీసీసాలోపెట్రోల్ నింపడాన్ని నిషేధించారు. ఈ ప్రక్రియ వలన శాంతి భద్రత చర్యలు సక్రమంగా నడపవచ్చు.కానీ అత్యవసర పరిస్థితులలో వాహనం ఇంధనం లేక ఆగిపోయినప్పుడు ఇబ్బందులు సామాన్యుడికి మాత్రమే. పోలీసు వారు ముందస్తు చర్యలో భాగంగా రౌడీషీటర్లను బైండోవర్ కేసులతో ముందస్తు అరెస్టుతో నివారించవచ్చు.

-ఎస్‌కె. మీరా, రాజమండ్రి

### గృహ సందర్శన వృత్తిలో భాగం

ఎపి విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీన్‌ప్రకాశ్ ఇటీవల నిర్వహించిన డెస్క్ (ఫందిప్రిన్సిపల్ సెక్రటరీ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఏడాదిలో రెండుసార్లు విద్యార్థుల ఇళ్లను సందర్శించాలని సూచించారు.విద్యార్థుల హాజరు, ప్రవర్తన,అభ్యసన సామర్థ్యాల గురించి తల్లిదండ్రులతో చర్చించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. ఎందరో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇప్పటికే ఈకార్యక్రమాన్ని అమలుపరుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరేవారు ఎక్కువగా పేద,వెనుకబడిన వర్గాలవారు. సాధారణంగానే ఈ విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉంటూ సమయపాలన పాటించరు. ప్రభుత్వ ఉపాధ్యాయులు నిత్యం అటువంటి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడడం ద్వారా పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధ్యమైంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బెట్టింగ్‌లను నిషేధించాలి

ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు చెందిన ఒక్కో ఎమ్మెల్యే అభ్యర్థి పెడుతున్న ఖర్చు రూ. 50 నుంచి రూ.100 కోట్ల వరకు,ఎంపి అభ్యర్థులైతే రూ.వందలకోట్లల్లో ఖర్చు చేసారన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ అనారోగ్యకర ఒరవడి అభ్యర్థుల గెలుపోటములపై సాగుతున్న బెట్టింగ్‌ల్లోకి చొరబడింది. గతంలో బెట్టింగ్‌లంటే రూ.వేలల్లో నగదు రూపంలో ఉండగా తాజాగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోడై కొత్త పుంతలు తొక్కుతున్నాయి. వెబ్‌సైట్లు, ఆన్‌లైన్‌లు, యాప్‌ల వంటి డిజిటల్ వ్యవస్థలతోపాటు పెద్దఎత్తున ఆఫ్‌లైన్, మాన్యువల్ బెట్టింగులూ సాగుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పర్యావరణంపై అవగాహన కల్పించాలి

నేడు ప్రజలలో కొద్దో గొప్పో పర్యావరణ స్పృహ వచ్చింది. రాబోయే కాలంలో ఇంకాస్పృహ పెరిగే అవకాశముంది. సాధారణ ప్రజానీకంతోపాటు రాజకీయ పార్టీలలో కూడా పర్యావరణం పట్ల అవగాహన ఉండాలి. ఎన్నికల ప్రచారాలలో అటవీ విస్తీర్ణం, పచ్చదనం గురించి ఏ ఒక్కరూమాట్లాడడం లేదు. బడ్జెట్‌లో పర్యావరణ సంరక్షణ, మొక్కల పెంపకం, కాలుష్య నివారణలకు తగిన కేటాయింపులు ఉంటాయని ఏ ఒక్క రాజకీయ పార్టీ మేనిఫెస్టోలలో అంశంగా లేకపోవడం పెద్ద లోపం.

-జి.అశోక్, గోదూర్ జగిత్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలర e-mail: editpage@vaartha.com


# బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ వైఖరేమిటి?

*కర్ణాటకలో బిసి కమిషన్‌కు చట్టబద్ధత ఇచ్చిన సిద్ధరామయ్య ప్రభుత్వం బిసిలకోసం 25వేల కోట్లు నిధులు కేటాయించారు.కొత్తరాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్‌లో సిఎం జగన్మోహన్ రెడ్డి బిసి కమిషన్‌కు చట్టబద్ధత కల్పించారు. బిసిల అభ్యున్నతికి గత తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రభుత్వానికి ఏ పాటి చిత్తశుద్ధి ఉందో దీనిని అర్థం చేసుకోవచ్చు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేసిన తర్వాత కొత్త కార్పొరేషన్లను ఏర్పాటు చేసినారు. కానీ రాష్ట్రంలో కులగణాంకాలు చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుచూపుగా కులగణాంకాలు చేస్తారా లేదా అనేది వారి విజ్ఞతకే విడిచిపెడదాం. బిసి రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో చేస్తానన్న కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు చేస్తుందో లేదో! రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సిన బాధ్యత పాలకులనేది తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది.*



మన్నారం నాగరాజు

బడుగుజనంపై బాధ్యత మరుస్తున్న ప్రభుత్వాలకు బలహీన వర్గాలు ప్రతిక్షణం గుణపాఠం చెబుతాయని చరిత్ర చెబుతున్న సత్యం. ఎందుకంటే ఎంతో మంది అమర వీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో బలహీనవర్గాల ప్రజానీకం ఇంకా చాలా ఇబ్బందులు పడుతున్నారు.రాష్ట్రంలో బిసిలఆర్థిక, రాజకీయ సామాజిక అభ్యున్నతిలో ప్రభుత్వ విధానం సరిగా లేదని చెప్పాలి. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చాక బిసి రిజర్వేషన్ల పట్ల తీవ్ర అభ్యంతరకర వైఖరిని అవలంబించింది. గత ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చట్టాలను తమకి అనుకూలంగా మార్చుకుంటున్న దుస్థితి రాష్ట్రంలో ఏర్పడింది. బడుగు బలహీనవర్గాలకు చెందిన వారి రిజర్వేషన్లను అమలు చేసే అంశం దొడ్డిదారిన ఆర్డినెన్స్ ద్వారా బిసిసామాజిక వర్గాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసింది. గతంలో గత ముఖ్యమంత్రి కెసిఆరే స్వయంగా ఆ రాష్ట్రంలో బిసిల పెండింగ్ సమస్యలను పరిష్కారిస్తామని, రిజర్వేషన్లు 50శాతమే ఉండాలని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. కానీ నేడు రాష్ట్రంలో పరిస్థితి మాత్రం అందుకు పూర్తిభిన్నంగా ఉంది. బిసిలకు రిజర్వేషన్లు తక్కువ ఉండాలని చెప్పడానికి కోర్టులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాగీరు కాదని కెసిఆర్ బహిరంగంగానే ప్రకటించిన విషయం మరువరాదు.రాష్ట్రంలో బిసిలసంఖ్య దాదాపు 56శాతం ఉన్నట్లు కెసిఆర్ ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం తేలింది.అందుకే తమిళనాడు తరహాలో మన రాష్ట్రంలో కూడా రిజర్వేషన్లను 61 శాతానికి వీలవుతుందని గత ముఖ్యమంత్రే స్వయంగా ప్రకటించి, నేడు అందుకు విరుద్ధంగా వ్యవహరించడం దారుణం. కాగా గత జులైలో అసెంబ్లీలో మున్సిపల్ చట్టానికి సవరణ చేస్తూ బిల్లు ప్రవేశపెట్టారు. చట్టంలో బిసిలకు ఇంతవరకు కొనసాగిన రిజర్వేషన్లను సుప్రీంకోర్టు వల్ల తగ్గించాల్సి వస్తుందని రిజర్వేషన్లు పెంచకుండా తప్పించుకునే ప్రయత్నం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టాన్ని సవరిస్తూ 34శాతం నుంచి 22 శాతానికి రిజర్వేషన్లనూ తగ్గిస్తూ తెచ్చిన ఆర్డినెన్స్ వల్ల బిసిలు తీవ్రంగా నష్టపోవలసి వచ్చింది. సాధారణంగా రాష్ట్రంలో సర్పంచుల్లో 1900, ఎంపిటిసిల్లో 972, జెడ్పిటిసిలో9, ఎంపిపిలో 8-8, జెడ్పీ ఛైర్మెన్లలో ఆరు స్థానాలను బిసిలు కోల్పోవలసి వచ్చిందని అధికార గణాంకాలే చెబుతున్నాయి. అప్పుడు జరిగిన తప్పిదాన్ని పురపాలక ఎన్నికల్లో అయినా మారుస్తారని బిసి సమాజమంతా ఆశించింది. కానీ వారి ఆశలపై నీళ్లు చల్లిన విధంగా పాతచట్టాన్నే ఆధారం చేసుకుని మున్సిపల్ ఎన్నికలకు వెళ్లడంతో బిసిలు ఈఎన్నికల్లో కూడా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వే సందర్భంగా సవరించిన బిసిగణన వివరాలు సమర్పించి తగు ఆధారాలతో కేసు వాదించకుండా కేసు ఉపసంహరించుకోవడం విడ్డూరం. ఆ విధంగా బిసిల అవకాశాలను దెబ్బకొట్టిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావడం వల్ల బిసిలు రాజకీయంగా నష్టానికి గురయ్యేపనిచేసింది. మున్సిపాలిటీ ఎన్నికలు ప్రకటనల నేపథ్యంలో హడావిడిగా రెండు రోజులు అసెంబ్లీ నిర్వహించి బిల్లు ఆమోదించుకోవడం వల్లసామాజికన్యాయానికి తూట్లు పొడిచినట్లు కాదా? అని అధికార పార్టీ తనకు తానే ప్రశ్నించుకోవాలి. అప్పుడు ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రవర్తించడం లేదు. బిసిలను రాజకీయంగా దెబ్బకొట్టడం ద్వారా తన పార్టీ ప్రయోజనాలు నెరవేరుతాయని కెసిఆర్ భావించారు. బిసిలు ఎంత మందిఉన్నారు? అందులో ఏ కులం వారు ఎంత మంది ఉన్నారు? వారి ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది? తదితర వివరాలు తెలుసుకునేందుకు రాష్ట్రం




లో మరోసారి ఇంటింటి గణన చేపడుతామని గతంలోనే చెప్పారు.పంచాయతీ ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలన్న పిటిషన్‌పై స్పందించిన హైకోర్టు గతంలో బిసిల గణన చేపట్టాలని ఉత్తర్వులు విడుదల చేసింది. బిసి కమిషన్ ద్వారా మరోసారి కులాల వారీగా లెక్కింపు చేపట్టాలని ఆదేశించింది. కోర్టుచెప్పినా కూడా బిసి జనగణన పూర్తికాలేదు.రిజర్వేషన్లు తగ్గింపు ఆలోచనలో స్పష్టమైన వైఖరిలేదు. 2014 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అమలు చేసిన80.66 శాతం రిజర్వేషన్లలో బిసిలకు 34 శాతం కేటాయించారు. పంచాయతీ ఎన్నిక కోసం2018 జూన్,జులై నెలల్లో ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల్లో ఈ గణాంకాలనే పొందుపర్చారు. ఇప్పుడేమో పంచాయతీరాజ్ చట్టంలో పేర్కొన్న నిబంధనలను సవరించేందుకు ఆర్డినెన్స్ ద్వారా ప్రత్యేక క్లాజ్ను రూపొందించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని చెబుతున్న ప్రభుత్వానికి మైనార్టీకి 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే 50 శాతం దాటుతుందని తెలియదా? బిసిలకు 10 శాతం రిజర్వేషన్లు తగ్గిస్తూ ఆర్డినెన్స్ జారీచేయడం సరైనదా? 2014 లో 3600 గ్రామాలను బిసిలకు కేటాయించారు. అందులో 90 శాతం స్థానాలను బిసిల్లో 112 కులాల్లో కేవలం 5,6 కులాలే కైవసంచేసుకున్నాయి.రాష్ట్రంలోని సుమారు12,751 నగ్రామ పంచాయతీలకు గానూ ఆనాడు సకల జనుల సర్వేలో ప్రభుత్వం గుర్తించిన బిసిలని ప్రామాణికంగా పరిగణించాలి. ఇక నేడు ఎంబిసిలు ఆత్మగౌరవం కోరుకోవడమనేది అతి ముఖ్యమైనది. ఎంబిసిలు అత్యంత వెనుకబడిన అల్ప సంఖ్యాక కులస్తులు దేశ జనాభాలో 20శాతంగా ఉన్నారు. మనిషిని కులంతో గుర్తించి కులంతో లెక్కించి కులంతోనే ఆదరించే సమాజంలో మనం ఉన్నాం. సంచార కులాల వారు తమ కులం పేరు చెప్పుకోవడానికి కూడా ఇబ్బందికర పరిస్థితి ఉంది. కులాలవారీగా చూస్తే వీరి జనసంఖ్య తక్కువైనా నేటికీ ఎంబిసిలకి రాజకీయాల్లో కులం పేరు చెప్పుకోవడానికి కూడా ఇబ్బందికర పరిస్థితి ఉంది. కులాల వారీగా చూస్తే వీరి జన సంఖ్య తక్కువ అయినా నేటికీ ఎంబిసిలకి రాజకీయాల్లో 75 సంవత్సరాలు ప్రాతినిధ్యం లేదు. వీరు తమ ఉక్కుపాదాల కింద నలిగిపోతుండాలని పాలకవర్గాలు, కులపరంగా,అధికులమనుకునే వారు భావిస్తున్నారు.మొత్తం 105 కులాలుగా,ఎంబిసి సంచార కులాలు బిసి జాబితాలో 349గా ఉన్నారు.వీరు ఎలాంటి గుర్తింపునకు నోచుకోకుండా కటిక దరిద్రంతో బతుకుతున్నారు.వీరికున్న సామాజిక,రాజకీయ, ఆర్థిక, అంటరానితనాన్ని పాలకులు గుర్తించాల్సిన అవసరం ఉంది. స్థానికసంస్థల్లో బిసి రిజర్వేషన్లను ఎ,బి.సి.డిలుగా వర్గీకరించి అన్ని కులాలకు ఎన్నికల్లో పాల్గొనే అవకాశం కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపైనే ఉందనే విషయాన్ని మరువరాదు.పురపాలక సంఘాల్లో రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని సుప్రీంకోర్టు ధృవీకరించింది. రాజ్యాంగ అధికరణ 15(4) ప్రకారం బిసిలకు రాష్ట్రప్రభుత్వాలు రిజర్వేషన్లు కల్పించవచ్చు. తెలంగాణ ప్రభుత్వం తీసుకుకొచ్చిన పంచాయతీరాజ్ చట్టానికి ఇదే అధికరణ వర్తిస్తుంది. బిసిల రిజర్వేషన్లపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని అత్యున్నత న్యాయస్థానం సూచించినప్పటికీ ప్రభుత్వం ఖాతరు చేయలేదు. ఈ నేపథ్యంలో బిసి రిజర్వేషన్లను మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇప్పటికే ఉన్న 33 శాతం అమలుపరిచిన వర్గాల వారీగా ఎబిసిడిలుగా అమలు చేయాలని ప్రజాప్రతినిధులు, మేధావులు,బిసిలు, ఎంబిసిలు ప్రభుత్వంపై పెద్దఎత్తున ఒత్తిడితేవాలి. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం బిసిలకు ఎన్నికల ముందు ఎన్నో హామీలను ఇచ్చింది. చేతివృత్తుల సంక్షేమంకోసం పాటుపడుతామని ఆధునిక పద్ధతిలో వృత్తులను మారుస్తామని ప్రగల్భాలు పలికింది. కెసిఆర్ రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత యేడాది తిరగక ముందే తాను ప్రవేశపెట్టిన తొలిబడ్జెట్లో వెనుకబడిన తరగతుల కార్పొరేషన్‌కి, వివిధ ఫెడరేషన్లను నిధులులేకుండాచేశారు. కొన్ని రోజులు బిసి కమిషన్ సమయం అయిపోయి దాదాపు మూడు నెలలు కావొస్తున్నా బిసి కమిషన్ ఏర్పాటు చేయలేదు. కర్ణాటకలో బిసి కమిషన్‌కు చట్టబద్ధత ఇచ్చిన సిద్ధరామయ్య ప్రభుత్వం బిసిలకోసం 25వేల కోట్లు నిధులు కేటాయించారు.కొత్తరాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్‌లో సిఎం జగన్మోహన్ రెడ్డి బిసి కమిషన్‌కు చట్టబద్ధత కల్పించారు. బిసిల అభ్యున్నతికి గత తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రభుత్వానికి ఏ పాటి చిత్తశుద్ధి ఉందో దీనిని అర్థం చేసుకోవచ్చు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేసిన తర్వాత కొత్త కార్పొరేషన్లను ఏర్పాటు చేసినారు.కానీ రాష్ట్రంలో కులగణాంకాలు చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుచూపుగా కులగణాంకాలు చేస్తారా లేదా అనేది వారి విజ్ఞతకే విడిచిపెడదాం.బిసి రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో చేస్తానన్న కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు చేస్తుందో లేదో!రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సిన బాధ్యత పాలకులనేది తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది. ●

# దళితుల అభివృద్ధికి కేటాయింపులు సరే..ఖర్చు ఏదీ?

గుర్రం రామోహన్ రెడ్డి

దళితుల ఆర్థిక పురోభివృద్ధికి నిధులు కేటాయించడం తప్ప ఖర్చు మాత్రం చేయడం లేదు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న దళితుల ఆర్థిక ప్రగతికి బాటలు వేయడానికి దళితుల సబ్ ప్లాన్ నిధులు కేటాయిస్తున్నప్పటికీ ఖర్చు చేయడంలో చిత్తశుద్ధి పూర్తిగాలోపించింది. రాష్ట్ర బడ్జెట్‌లో షెడ్యూల్ కులాలకు ప్రత్యేక నిధులు కేటాయించి వారి అభివృద్ధికి ఖర్చుచేసే వ్యవస్థ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఏర్పాటుఅయింది. ఎస్సీల ప్రత్యేక అభివృద్ధి నిధికి కేటాయించిన నిధులు 54 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుంది. దళితుల ప్రగతి కోసం ఒక సంవత్సరం ఖర్చు చేయని నిధులు మరుసటి సంవత్సరం ఖర్చు చేయాలన్న యోచన పాలకుల్లో సన్నగిల్లింది. ఒక వైపు నిధులు కేటాయించి ఖర్చుచేయకపోవడం, మరోవంక కేటాయించిన నిధులను ప్రభుత్వాలు ఇతర పథకాలకు దారి మళ్లించడం పరిపాటి అయింది. గడిచిన దాదాపు 10 యేళ్ల కాలంలో నిధుల ఖర్చును పరిశీలిస్తే దిగ్భ్రాంతి కలుగుతుంది. ఎస్సీకులాల అభివృద్ధి శాఖతోపాటు మరో 42 ప్రభుత్వ శాఖలకు కేటాయింపులు జరుగుతాయి. 2014-15నుంచి2022-23 ఆర్థిక సంవత్సరాలను పరిశీలిస్తే ఎన్ని నిధులు కేటాయించారు. ఎంత ఖర్చు చేశారో విశదమవుతుంది. ఎస్సీ కులాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక అభివృద్ధి కింద ఒకలక్షా 41వేల 160.37వేల కోట్లు కేటాయించగా 78.008.27 కోట్లు అంటే 55శాతం మాత్రమే ఖర్చుచేశారు. ఖర్చు చేయకుండా రూ.63,152.10కోట్లు. గతప్రభుత్వంలో 7,579.15 కేటాయించగా, విడుదల చేసింది మాత్రం 3,235.16 కోట్లు కాగా ఖర్చుచేసింది. 2,936.19 కోట్లు. 2015-16 సంవత్సరంగాను, 8,089.24కోట్లు కేటాయించగా, విడుదల చేసింది 4,380.80 ఖర్చుచేసింది.4,682.48 ఖర్చు చేయనిమొత్తం 3,408.76 కోట్లు.2016-17 సంవత్సరంలో 10,483.96 కోట్లుగా విడుదల చేసింది. 5,257.61 కోట్లు కాగా ఖర్చు చేయని మొత్తం 5,226.35 కోట్లు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుంది. 2017-18 సంవత్సరంలో 14,375.13 కోట్లు కాగా విడుదలచేసింది 9,990.22 కోట్లు ఖర్చు చేయని మొత్తం 4,384.91 కోట్లు. అంటే దళితుల పట్ల ఎంత నిబద్ధత ఉందో స్పష్టం అవుతుంది.2018-19 సంవత్సరంగాను 16,452.79 కోట్లు కాగా విడుదల చేసింది 11,077.26 కోట్లు. ఖర్చుచేసింది 10,989.18కోట్లు ఖర్చుచేయని మొత్తం 5,463 కోట్లు. 2019-20 సంవత్సరంలో 12,400.22 కోట్లు కాగా విడుదల చేసింది 13,778.88, ఖర్చు చేసింది 10,744.79 కాగా ఖర్చు చేయని మొత్తం 1655.43 కోట్లు. అంటే దళితుల అభివృద్ధి పట్ల ఎంత ప్రేమ ఉందో తెలుస్తుం ది. 2020-21 సంవత్సరంలో 16,534.97 కాగా, విడుదల చేసింది 10,223.99, ఖర్చు చేసింది 11,474.80 కోట్లు ఖర్చు చేయని మొత్తం 5,060.17కోట్లు. 2021-22 సంవ త్సరంలో 21,306.85 కోట్లు కాగా, విడుదల చేసింది. 19,180.60 కోట్లు, ఖర్చుచేయని మొత్తం 5,629.17కోట్లు, 2022-23 సంవత్సరంలో 33,937.76 కోట్లు కాగా విడుదలచేసింది. 26,817.75 కోట్లు ఖర్చు చేసింది.ఖర్చు చేసింది 6,225.25 కోట్లు ఖర్చు చేయని మొత్తం 27,712.01కోట్లు. కేటాయింపులు, విడుదల చేయడం తప్ప ఖర్చు చేసే విషయంలో గత ప్రభుత్వం దళితుల వర్గాల పట్ల ఎంత నిబద్ధత ఉందో తేటతెల్లం అవుతుంది. తెలంగాణ ఎస్సీ, అభివృద్ధి శాఖకు 2014-2023 వరకు 37,781.16 బడ్జెట్‌లో నిధులు కేటాయించగా ఖర్చుచేసింది మాత్రం 16,458.41కోట్లు మాత్రమే అంటే 21,322.75 కోట్లు ఖర్చు చేయని దుస్థితిదాపురించింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దళితులు తీవ్ర అలక్ష్యానికి గురయ్యారని పుంకానుపుంఖాలుగా ప్రకటనలు కురిపించిన గతప్రభుత్వం సబ్‌ప్లాన్ నిధులు, ఎస్సీ, అభివృద్ధి శాఖ నిధులను పూర్తిస్థాయిలో ఎందుకు ఖర్చు చేయలేదని ఆవర్గాలు గట్టిగా ప్రశ్నిస్తున్నాయి. ●

# మాతృభాషలో పొరపాట్లు, ఆంగ్ల భాషతో అగచాట్లు

ననుబోలు రాజశేఖర్

మానవుడు అనాగరిక దశ నుంచి నాగరికుడిగా రూపాంతరం చెందడంలో మానవుడు సృష్టించుకున్న భాష కీలక పాత్ర పోషించిందని చెప్పడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. మానవులు తమ ఆలోచనలను,భావావేశాలను సంజ్ఞలు ద్వారా వ్యక్తీకరించే దశ నుంచి ఒక భాష ద్వారా వ్యక్తపరుచుకునే పరిపక్వతను సాధించిన తర్వాత, మానవుల మధ్య సంబంధాలు మెరుగుపడి వారి అభివృద్ధి మొదలైంది. భాష మానవ జాతికి గొప్పఆవిష్కరణ. ప్రపంచంలోని ప్రతి మనిషి తన ఆలోచనలను ఇతరులకు తెలియచేయడానికి, ఇతరుల ఆలోచనలను తెలుసుకోవడానికి ఉపయోగించే మాధ్యమమే భాష. భాషకు లిపి, భాషాసూత్రాలు, వ్యాకరణం, సాహిత్యం ముఖ్యమైన అంశాలు. ప్రపంచంలోని మానవ భాషల సంఖ్య సుమారు ఏడువేల వరకు ఉండవచ్చని అంచనా. మన భారతదేశంలో 3,372 భాషలు మాట్లాడేవారున్నారని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. ప్రపంచంలో ఇన్ని భాషలు మాట్లాడే దేశం కానరాదంటే అతిశయోక్తి కాదు. మనిషి మనసులోని భావాలను ఎదుటి వారికి అర్థం అయ్యేటట్లుగా మాటల రూపంలో చెప్పడానికి అలాగే ఎదుటివారి భావాలను మాటల రూపంలో విని అర్థం చేసుకోవడానికి భాష ఉపయోగపడుతుంది. ఒక విషయం మాట్లాడటానికి, చదవడానికి రాయడానికి, వినడానికి భాష అనేది చాలా ప్రధానం. భాష తెలిసి ఉండడం వలన ఒక విషయం గురించి కూలంకషంగా అధ్యయనం చేయవచ్చును. సైగల ద్వారా మనిషి మనసులోని భావాలను వ్యక్తం చేయడం కూడా ఒక భాషే. యావత్తు ప్రపంచ మానవాళిని అనుసంధానం చేయగల దివ్యమైన సృష్టి ఈ భాష. పుట్టిన బిడ్డ అమ్మఒడిలో ఉగ్గుపాలతో పాటు అమ్మ నేర్పే భాషను నేర్చుకుంటుంది. ఉగ్గుపాలతో పాటు అమ్మ నేర్పిన భాషనే మాతృభాష అంటారు. అలాగే బిడ్డ ఎదిగే కొద్దీ తన చుట్టూ ఉన్న ప్రపంచంతో తన ఆలోచనలను అనుసంధానం చేసుకొని అభివృద్ధిని సాధించడానికి అవసరమైన ప్రామాణిక భాషలను నేర్చుకోవలసిన అవశ్యకత ఉంటుంది. ఒక వ్యక్తి ఏ భాషనైనా నేర్చుకోవడానికి పునాది మాతృభాషే. అలాంటి మాతృభాషను నేర్చుకునే దశలో పొరపాట్లు జరిగితే ఆ వ్యక్తి మరే ఇతర భాషలోనూ పరిపూర్ణత సాధించలేడని చెప్పడంలో అవాస్తవం లేదు. ఒక భాషను నేర్చుకుని దానిపై పట్టు సాధించడం అంటే ఆ భాషను అర్థం చేసుకోగలగడం. వ్యాకరణ, ఉచ్ఛరణ దోషరహితంగా మాట్లాడగలగడం, చదవగలగడం, రాయగలగడం. ఈ నాలుగు నైపుణ్యాలను శ్రద్ధగా నేర్చుకోగలిగితే ఏ భాషలోనైనా పట్టుసాధించవచ్చు. అయితే నేటి యువతకు ఈ నాలుగు నైపుణ్యాలపై తగినంత తర్ఫీదు అవగాహన లేకపోవడం వల్ల వారు భాషపై పట్టునుకోల్పోతున్నారు. ప్రస్తుత ప్రపంచీకరణ నేపథ్యంలో అర్హతలు ఉన్నవారెవరైనా ప్రపంచంలో ఎక్కడికెళ్లైనా ఉద్యోగాన్ని సంపాదించి హాయిగా జీవించవచ్చు. అయితే నేటి ప్రపంచంతో పోటీ పడాలంటే ప్రపంచంలో సుమారు 60కిపైగా దేశాల్లో 135 కోట్లకుపైగా ప్రజలు మాట్లాడుతున్న 'యూనివర్సల్ లాంగ్వేజ్' ఆంగ్ల భాషను ముందుగానే నేర్చుకోవలసిన అవశ్యకత ఉంది. ఈ కారణం చేతే విద్యార్థులు ప్రాథమిక విద్య నుంచే ఆంగ్ల మాధ్యమంలో చదువుతూ, మాతృభాషను మొక్కుబడిగా చదువుతున్నారు. కానీ ప్రాథమిక విద్య నుండి డిగ్రీ విద్య వరకు ఆంగ్ల మాధ్యమంలో చదువుకున్నా, విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టు సాధించకపోగా మాతృభాషపై కూడా పట్టును కోల్పోతున్నారు. ప్రాథమిక విద్య నుంచి నేర్చుకుంటున్నా కూడా ఆంగ్ల భాషపై పట్టు సాధించలేకపోవడానికి, మాతృభాషపై పట్టుకోల్పోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా విద్యార్థులు ఈ భాషలకు సంబంధించిన కోర్సులను నేర్చుకునే సమయంలో వాటిని పరీక్షల్లో ఉత్తీర్ణత కోసం చదివే కోర్సులుగానే భావించడమనేది ఒక కారణం. అలాగే ప్రతి విద్యార్థికి తన మాతృభాషలోఏకాగ్రతగా వినగలిగే, వ్యాకరణ, ఉచ్ఛరణ దోషరహితంగా మాట్లాడగలిగే, చదవగలిగే, రాయగలిగే నైపుణ్యాలను నేర్పి మాతృభాషలో పటిష్టమైన పునాది ఉన్న ఏ విద్యార్థి అయినా ఇతర భాషలను స్పష్టంగా నేర్చుకోగలుగుతాడనేది అక్షర సత్యం. అలాగే మనిషి అభివృద్ధికి భాషకూ మధ్య ఉన్న సహసంబంధాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలాగా వివరించలేకపోవడం వేరొక కారణం. అంతేకాదు నేటి యువతను పరిశీలించినప్పుడు వారు మాతృభాషపైన తెలుగులో మాట్లాడిన దానిని తెలుగు అక్షరాల రూపంలో రాయలేకపోతున్నారు. అలాగే ఆంగ్ల భాషలో వ్యాకరణ దోషాలు లేకుండా ధారాళంగా మాట్లాడలేకపోతున్నారు. నేటి యువత వాట్సాప్ మెసెజ్ కల్చర్‌ని చూస్తుంటే వారుతెలుగులో అనుకున్న భావాన్ని ఇంగ్లీష్ అక్షరాల రూపంలో రాయడానికి అలవాటుపడుతున్నారు. అంటే తెలుగు, ఇంగ్లీష్ రెండూ మిక్స్ చేసిన ఒక లాంగ్వేజ్‌ని వారు ఉపయోగిస్తున్నారు. ఈ మిక్స్‌డ్ లాంగ్వేజ్‌ని మనం సరదాగా తెంగ్లీష్ అని అనవచ్చు.అందుకే నేటి యువత ఆంగ్ల భాషతోపాటుగా మాతృభాషపై కూడా పట్టుకోల్పోతున్నారు. యువత ఈ మిక్స్‌డ్ లాంగ్వేజ్ నుంచి వెంటనే బయటపడాలి. లేకపోతే వారికి మాతృభాషలో పొరపాట్లు, ఆంగ్లభాషతో అగచాట్లు తప్పవు. మనిషిలోని వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించేది భాషే.భాషపై పట్టు సాధించని వ్యక్తి తనలోని సృజనాత్మక శక్తిని ప్రపంచానికి పరిచయం చేసుకోలేడు. అందుకే ప్రాథమిక విద్య నుండే తప్పనిసరిగా అమ్మనేర్పిన కమ్మని మాతృభాషలో విద్యార్థులకు గట్టి పునాది వేయాలి. ఆ పునాదే ఇతర ప్రామాణిక భాషలను నేర్చుకోవడానికి ఆసక్తిని కలిగిస్తుంది. ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా వినడం, మాట్లాడం, చదవడం, రాయడంపై చక్కటి తర్ఫీదిస్తూ భాషపై మంచి ఆసక్తిని కలిగించాలి. ఈ నాలుగు నైపుణ్యాలను అలవాటుగా మార్చుకున్న విద్యార్థి ఏ భాషలోనైనా పట్టు సాధించగలరు. మన మాతృభాష కాని ఆంగ్ల భాషను విద్యార్థులు సమర్థవంతంగా నేర్చుకోవాలంటే అందుకు అవసరమైన వాతావరణాన్ని విద్యా సంస్థలు సృష్టించగలగాలి. ప్రాథమిక విద్య నుండి మాతృభాషలో మాధ్యమంలో చదవాలా లేక ఆంగ్ల భాష మాధ్యమంలో చదవాలా అనే మీమాంస అవసరం లేదు. మన ప్రవృత్తికి మాతృభాష ఎంత అవసరమో మన వృత్తికి నేడు ఆంగ్ల భాష కూడా అంతే అవసరం. ●

# పెరుగుతున్న కరోనా కొత్త కేసులు

## ఆరోగ్యమంత్రిత్వశాఖ కీలక ఆదేశాలు!



**న్యూఢిల్లీ, మే 26:** సింగపూర్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో కొవిడ్ కొత్త కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో కొత్త వైరస్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రస్తుతం వారంరోజులపాటు దేశంలోని వివిధరాష్ట్రాల్లో ర్యాండమ్‌గా శాంపిల్స్ తీసుకుని సర్వే చేపట్టనున్నారు. మారిన కొవిడ్ స్వరూపం కారణంగా ప్రమాదం, ఆందోళన కలిగించే విషయంకాదని ఆరోగ్య శాఖ మంత్రిత్వ శాఖకు చెందిన అధికారులతోపాటు నిపుణులు పేర్కొంటున్నారు.ప్రస్తుతం జూన్ రెండో వారంలో జరిగే ర్యాండమ్ శాంపిల్ సర్వే నివేదిక ఆధారంగా తర్వాత వ్యూహాన్ని రూపొందించనున్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖలో జరిగిన కీలక సమావేశంలో కొవిడ్ మారిన రూపంద్వారా ప్రభావితమైన రోగులు, రాష్ట్రాలపై చర్చించారు. సమాచారం మేరకు.. కెపి.1, కెపి.2, వేరింట్లకు సంబంధించి 325 వెలుగులోకి వచ్చాయి. ఇందులో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 34 కెపి.1 వేరియంట్ కేసులు నమోదయ్యాయి. ఇందులో అత్యధికంగా బెంగాల్‌లో 23 కేసులు రికార్డయ్యాయి. మహారాష్ట్రలో నాలుగు, గుజరాత్, రాజస్థాన్‌లో ఇద్దరికి సోకినట్లు గుర్తించారు. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. గోవా, హర్యానా, ఉత్తరాఖండ్‌లో కొత్త వేరియంట్ కేసులు ఒక్కొక్కటి చొప్పున నమోదయ్యాయి. ఇక దేశంలో ఇప్పటి వరకు సుమారు 290 కెపి.2 వేరియంట్ కేసులు నమోదవగా.. ఇందులో మహారాష్ట్రలోనే 148 కేసులు నమోదయ్యాయి. పశ్చిమ బెంగాల్‌లో 36, రాజస్థాన్‌లో 21, గుజరాత్‌లో 23, ఉత్తరాఖండ్‌లో 16, గోవాలో 12, ఒడిశాలో 17, ఉత్తరప్రదేశ్‌లో 8, కర్ణాటకలో 4, హర్యానాలో 3, హర్యానాలో 3, మధ్యప్రదేశ్, ఢిల్లీలో ఒక్కొక్కటి చొప్పున కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా కొత్త వేరియంట్లు, సబ్ వేరియంట్లపై నిఘా వేసేందుకు ర్యాండమైజ్ శాంపిల్స్ సర్వే సేకరించాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదేశించింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కేసులు నమోదైన రాష్ట్రాల్లో రాబోయే రెండు వారాల పాటు ఇంటెన్సివ్ మానిటరింగ్‌తోపాటు శాంపిల్స్ సేకరించాలని చెప్పింది. అయితే, వేరియంట్లతో ప్రమాదమేమీ లేకపోయినప్పటికీ.. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ పరిస్థితిని నిశితంగా గమనిస్తుందని సంబంధితశాఖ సీనియర్ అధికారులు తెలిపారు. మరోవైపు డాక్టర్ ఎన్‌కె అరోరా కొత్త కేసులతో భయ పడాల్సిన అవసరం ఏమీ లేదని పేర్కొం టున్నారు. వివిధ ప్రాంతాల్లో నమోదవుతున్న కేసులను పరిగణనలోకి తీసుకొని ర్యాండమ్ శాంపిల్ సర్వేకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కేసులు నమోదైన ప్రాంతాలను పర్యవేక్షిస్తున్నామని.. ప్రజలంతా ఆరోగ్యంగా ఉన్నారన్నారు.

# ‘పోల్’ పదనిసలు



ఆదివారం మీర్జాపూర్‌లో ప్రధాని మోడీ బహిరంగసభ సందర్భంగా అభిమానుల సంరంభం

## ఆరో విడతలో 61.20% పోలింగ్

### ఎన్నికల సంఘం తాజా అప్‌డేట్

**న్యూఢిల్లీ, మే 26:** లోక్‌భ ఎన్నికలకు ఆరోవిడత జరిగిన ఎన్నికల్లో సుమారు 61.20శాతం పోలింగ్ నమోదయిందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆదివారం ఉదయం 11.45 గంటలకు ఎన్నికల సంఘం పోలింగ్ డేటా విడుదలచేసింది. అన్ని పోలింగ్‌కేంద్రాల సిబ్బంది తిరుగుముఖం పట్టారని, వారినుంచి తుది వివరాలు అందిన తర్వాత పోలింగ్‌శాతం మరోసారి అప్‌డేట్ చేస్తామని ఈసీ వివరించింది. తాజాగా వెల్లడించిన డేటాప్రకారం పశ్చిమబెంగాల్‌లో అత్యధికంగా 79.47శాతం పోలింగ్‌నమోదయింది. ఆ తర్వాత ఒడిశాలో 69.56శాతం జార్ఖండ్‌లో 63.76శాతం, హర్యానాలో 60.40శాతం, ఢిల్లీలో 57.67 శాతం, బీహార్‌లో 55.24శాతం, జమ్ము కాశ్మీర్‌లో 54.30శాతం, ఉత్తరప్రదేశ్‌లో 54.03శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆరో విడతలో ఆరురాష్ట్రాలు రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. మొత్తం 58 నియోజకవర్గాల్లో 889 మంది బరిలో నిలిచారు. జూన్ ఒకటిన ఏడో విడత పోలింగ్ జరుగుతుంది. దాంతో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగియనుంది. జూన్4న ఫలితాల వెల్లడి అనంతరం లోక్‌సభ ఎన్నికలప్రక్రియ పూర్తవుతుంది.

## ఆగిఉన్న బస్సును ఢీకొట్టిన డంపర్

### 12 మంది మృతి, మరికొందరికి గాయాలు



**లక్నో, మే 26:** రోడ్డుపక్కన నిలిచి ఉన్న బస్సునను ముందునుంచి వస్తున్న డంపర్ ఢీకొనడంతో డంపర్‌పై బస్సు ఎగిరిపడింది. ఈప్రమాదంలో 12 మంది మృతిచెందారు. పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం షాజహాన్‌పూర్ ఖుతార్‌పట్టణంలోని తికునియానుంచి గోలావైపు రెండు కిలోమీటర్లదూరంలో ఒక ధాబా ఉంది. లఖింపూర్‌ఖేరీనుంచి ఒకప్రైవేటు బస్సు శనివారం రాత్రి 11 గంటలప్రాంతంలో ఈ ధాబా వద్ద ఆగింది. కొంతమంది బస్సుదిగి భోజనానికి వెళ్లగా చాలామందిప్రయాణీకులు బస్సులోనే కూర్చున్నారు. అదేసమయంలో ఖుతార్‌నుంచి వస్తున్న బ్యాలస్ట్‌లోడ్ అయిన డంపర్ బస్సును ఢీకొట్టింది. తర్వాత డంపర్ బస్సుపై పడింది.ప్రమాద సమాచారాన్ని స్థానికులు పోలీసులకు చేరవేసారు. ఈ ఘటనలో 12 మంది మృతిచెందగా 30 మందికిపైగా ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. బస్సులో సుమారు 75 మందిప్రయాణీకులున్నట్లు సమాచారం. క్షతగాత్రులను వైద్యకళాశాలకు తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. బాధితులంతా సిధౌలిలోని కమ్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బడాజాతా గ్రామానికి చెందిన వారని, పూర్ణగిరి మాతను దర్శించుకునేందుకు వెళుతుండగా ప్రమాదంజరిగిందనిచెప్పారు. మృతుల్లో మహిళలు పిల్లల సంఖ్య ఎక్కువ ఉంది. క్షతగాత్రుల ఆర్తనాదాలతో అక్కడ భయానక వాతావరణం అలుముకుంది. క్రేన్‌సాయంతో డంపర్‌ని తీయడానికి గంటసమయం పట్టింది. ఘటనపై యోగి ఆదిత్యానాథ్ సర్కార్ తీవ్ర విచారం వ్యక్తంచేసింది. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చింది.

## ఆసుపత్రిలో అగ్నిప్రమాదం

### ఏడుగురు నవజాత శిశువుల దుర్మరణం

#### ఆసుపత్రి యాజమాని అరెస్టు



**న్యూఢిల్లీ, మే 26:** దేశరాజధాని ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. తూర్పుఢిల్లీ ప్రాంతం వివేక్ విహార్‌లో ఉన్న శిశు సంరక్షణ ఆసుపత్రిలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఏడుగురు నవజాత శిశువులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురికి చికిత్స అందుతోంది. వీరిలో కొంతమందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది వివరాలప్రకారంశనివారం రాత్రి ఈ సంఘటన జరిగింది. సమాచారం అందినవెంటనే అక్కడికిచేరుకుని మంటల్ని అదుపులోకి తెచ్చారు. మంటలవ్యాప్తికిగల కారణాలపై ఆరాతీస్తున్నారు. కేసునమోదుచేసి పోలీసులుదర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో ఢిల్లీలోని షహదారాప్రాంతంలో కూడా ఓ నివాసభవనంలో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది 13 మందిని రక్షించారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో గేమింగ్ జోన్‌లో చెలరేగిన మంటల్లో 27 మంది అగ్నికి ఆహుతి అయిన సంగతి తెలిసిందే. ఈఘటన నుంచి తేరుకోకముందే ఢిల్లీలో నవజాత శిశువల మరణం ఆందోళనకరంగా ఉంది. కాగా ఈ ఆసుపత్రి యజమానిని ఢిల్లీపోలీసులు అరెస్టుచేసారు. ఆయన్ను అదుపులోకి తీసుకుని ప్రస్తుతం పూర్తి వివరాలు, అనుమతులు, రిజిస్ట్రేషన్, ఇతర లైసెన్సులు అన్నింటినీ వాకబుచేస్తున్నారు. ఢిల్లీలోని ఆసుపత్రిలోజరిగిన అగ్నిప్రమాదంపై ప్రధాని నరేంద్రమోడీ దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. ఈ కష్టసమయంలో నా ఆలోచనలన్నీ మృతుల కుటుంబాలగురించే. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానన్నారు.

## సమాజ్‌వాదీకి వేసి పవిత్రమైన ఓటును వృధా చేయొద్దు

### మీర్జాపూర్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ



**మీర్జాపూర్(యుపి),మే 26:** సమాజ్‌వాదీ పార్టీకి ఓటువేసి వృధా చేయవద్దని సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పాటుచేసే పార్టీకే ఓటువేయాలని ప్రధానిమోడీ పిలుపునిచ్చారు. యుపిలోని మీర్జాపూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇండియా కూటమి నేతలగురించి అందరికీ తెలుసునని వారు మతతత్వ కులతత్వ వాదులని ప్రధాని విమర్శలుచేసారు. ఎప్పుడు వారిప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కులం ఆధారంగానే నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు. యాదవ కులంలో ఎందరో పేరున్న వ్యక్తులున్నప్పటికీ తమ కుటుంబసభ్యులకే అఖిలేష్ టికెట్లు ఇస్తుంటారని ఎద్దేవా చేసారు. సమాజ్‌వాదీ పార్టీనేతలు పట్టుబడిన టెర్రిస్టులను కూడా విడిచిపెట్టేస్తారు. విభేదించిన పోలీస్ అధికారులను సస్పెండ్ చేస్తుంటారు. ఉత్తరప్రదేశ్, పూర్వాంచల్‌ను మాఫియాకు స్వర్గధామం చేస్తుంటారు. సమాజ్‌వాది ప్రభుత్వంలో లైఫ్ కావచ్చు. ల్యాండ్‌కావచ్చు. ఎప్పుడు లాగేసుకుంటారో ఎవరికీ తెలియదు. మాఫియాను ఓటుబ్యాంకుగా వారు చూస్తుం టారని మోడీ ధ్వజమెత్తారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని కూడా ఇండికూటమి ఇపుడు తమ లక్ష్యంగా చేసుకుందని ఎస్సీఎస్టీ ఒబిసి నుంచి రిజర్వేషన్లను ఊడ పీకాలని చూస్తోందని, మంతం ఆధారంగా రిజర్వేషన్లు ఉండరాదని రాజ్యాంగం స్పష్టంగాచెపుతోం దన్నారు. పోలీస్ పిఎసిలో కూడా ముస్లింలకు 15శాతం రిజర్వేషన్ ఇస్తామని సమాజ్‌వాది పార్టీ ప్రకటించిందని వారి ఓటు బ్యాంకు కోసమే ఎస్సీ, ఎస్టీ ఒబిసి రిజర్వేషన్లను ఊడలాక్కోవాలని అనుకుంటున్నదని చెప్పారు. పేదలు దళితులు వెనుకబడిన తరగతులవారికోసం తాము అంకితభావంతో పనిచేస్తామనిమోడీ భరోసా ఇచ్చారు.

**కప్పులుకడిగి, టీలు అమ్మి వచ్చా...ప్రధాని భావోద్వేగం:** మీర్జాపూర్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ భావోద్వేగానికి లోనయ్యారు. తాను బాల్యంలో కప్పులు,ప్లేట్లు కడిగి, టీలు అందిస్తూ పెరిగానని చెప్పారు. తనకు టీకి మధ్య చాలా లోతైన సంబంధం ఉందని ఆయన పేర్కొంటూ ఒకింత ఉద్వేగానికిలోనయ్యారు. విపక్షాలు తనపై గతంలోచేసిన విమర్శలను ఇప్పటికీ గుర్తుచేసుకుంటున్న మోడీ తనబాల్యంగురించి చెప్పుకోడానికి తనకేమీ చిన్నతనం లేదని కష్టసుఖాలు మానవులకే ఎదురవుతాయని అన్నారు. దేశ ప్రజలందరి ఆశీస్సులు తనకు లభించడం తన అదృష్టం అని అన్నారు.

# శిథిలాల కింద 670 మందికిపైమాటే..

## పపువాగునియాలో విరిగిపడిన కొండచరియలు



**పోర్టుమోర్స్‌బై(పపువాన్యూగునియా), మే 26:** పసిఫిక్ దేశం అయిన పపువాన్యూగునియాలోని ఎన్గా ప్రావిన్స్‌లో పెద్ద ఎత్తున కొండ చరియలు విరిగిపడి భీభత్సం సృష్టించింది. ఈ ప్రకృతి విపత్తుకారణంగా తొలుత 100 మందికిపైగా మృతిచెందారని భావించారు. అయితే ఈసంఖ్య భారీగానే ఉందని ఐక్యరాజ్యసమితి తాజాగా అంచనావేసింది. దాదాపు 670 మందికిపైగా ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని అంతర్జాతీయ వలసల సంస్థ తెలిపింది. సుమారు నాలుగు ఫుట్‌బాల్‌మైదానాలమేర విస్తీర్ణంలో శిథిలాలు పరుచుకున్నాయని అంచనా వేసారు. ప్రమాద సమయంలో తొలుత 60 ఇళ్లు కొండచరియల కింద నేలమట్టమయినట్లు భావించామని, అయితే స్థానికఅ ధికారుల లెక్కల్లోమొత్తం 150 ఇళ్లు శిథిలాలకింద కూరుకుపోయినట్లు తెలిసిందని ఆ విభాగం వెల్లడించింది. సుమారు 670 మందికిపైగా సమాధి అయినట్లు అంచనా వేస్తున్నారు. ఆరునుంచి ఎనిమిది మీటర్ల లోతులో చిక్కుకుపోయిన వారుప్రాణాలతో బయటపడే అవకాశం దాదాపు లేనట్లే అని వలసల సంస్థ అధికారులు తెలిపారు. ఆదివారం నాటికి కేవలం ఐదు మృతదేహాలు మాత్రమే వెలికితీసారు. మరోవైపుప్రాణాలతో బయటపడిన వారిని అధికారులు సురక్షితప్రదేశాలకు తరలిస్తున్నారు. పపువాన్యూగునియా రాజధాని మోర్ట్‌మోర్స్‌బైకి 600 కిలోమీటర్ల దూరంలోని ఎన్గాప్రావిన్స్‌లో ఈ విపత్తు సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుఝామున 3 గంటలకు ప్రజలు నిద్రలో ఉన్న సమయంలో ఈదుర్ఘటన చోటుచేసుకోవడంతో ప్రాణనష్టం భారీగా వాటిల్లింది. ఒకవైపు మరిన్ని కొండ చరియలు విరిగిపడే ముప్పుపొంచి ఉండటం మరోవైపుప్రావిన్స్‌రాజధాని వాబాగ్ నుంచి సంఘటనాస్థలానికి చేరుకునే మార్గంలో తెగల ఘర్షణల కారణంగా బాధితులకు సహాయక సామగ్రిచేరవేయడంలో ఆటంకాలు ఎదురవుతున్నాయని అధికారులు తెలిపారు. సహాయక కాన్వాయ్‌లకు సైనికులు భద్రత కల్పిస్తున్నారు.

## దూకుడు తగ్గించిన తైవాన్ కొత్త అధ్యక్షుడు



**తైపీ, మే 26:** తైవాన్ కొత్త అధ్యక్షుడు లాయ్ చింగ్‌తే బాధ్యతలు స్వీకరిస్తూ చేసిన ప్రసంగంలో చైనాపై విరుచుకుపడ్డారు. బీజింగ్‌కు ఈ విషయం ఆగ్రహం రప్పించిన సంగతి తెలిసిందే. ఇందుకు ప్రతిగా ఆ ద్వీపదేశం చుట్టూ డ్రాగన్ భారీ ఎత్తున సైనిక విన్యాసాలు చేపట్టింది. దీంతో లాయ్‌చింగ్ దూకుడు కాస్త తగ్గించారు. చైనాతో కలిసి సమన్వయం చేసుకుంటూ పని చేసేందుకు సిద్ధమేనన్నారు. ఆదివారం ఒక సమావేశంలో పాల్గొన్న కొత్త అధ్యక్షుడు ఈ వాఖ్యలు చేసారు. ప్రాంతీయ స్థిరత్వం చాలా కీలకమని తైవాన్‌జలసంధిలో అలజడులను అంతర్జాతీయ సమాజం అంగీకరించదు. ఈ నేపథ్యంలోచైనాతోకలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని, పరస్పర అంగీకారంతో సంయుక్తంగా ఈ అంశాన్ని స్వీకరించాలని కోరుతున్నానని లాయ్‌చింగ్ బీజింగ్‌కు పిలుపునిచ్చారు. తైవాన్‌లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లోచైనా వ్యతిరేకిగా పేరుపొందిన లాయ్‌చింగ్‌తే విజయం సాధించారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం సందర్భంగా తమను బెదిరించడం ఆపాలంటూ బీజింగ్‌కు గట్టిగా చెప్పారు. దీనితో ఆగ్రహించిన చైనా తైవాన్‌చుట్టూ భారీ ఎత్తున సైనిక విన్యాసాలు చేపట్టింది. ఈ క్రమంలోనే దూకుడు తగ్గించిన లాయ్‌చింగ్ ఈ వ్యాఖ్యలు చేసారు.

## మోడీ బసచేసిన హోటల్‌కు బిల్లు ఎగవేత



**బెంగళూరు, మే 26:** ప్రధాని నరేంద్రమోడీ బసచేసిన హోటల్ బిల్లు ఏడాదికాలంగా చెల్లించలేదని హోటల్ యాజమాన్యం అసంతృప్తి వ్యక్తంచేసింది. ఈ క్రమంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ కర్ణాటక అటవీశాఖకు లెటర్‌రాసింది. అయితే అసలు విషయం ఏంటంటే 2023 ఏప్రిల్‌లోనేషనల్ టైగర్ కన్సర్వేషన్ అథారిటీ పర్యావరణ అటవీవాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ నిర్వహించిన 50 ఏళ్లప్రాజెక్టు టైగర్ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రధానిమోడీ మైసూరు వచ్చారు. ఆ సమయంలోప్రధాని రాడిసన్‌బ్లూ ప్లాజా హోటల్‌లో బసచేసారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను అటవీశాఖ అధికారులు చూసుకున్నారు. కానీ ఆ బిల్లు మొత్తం వడ్డీతోకలిపి ప్రస్తుతం 80 లక్షలు అయిందని దానిని చెల్లించాలని హోటల్ యాజమాన్యం లేఖలో కోరింది. .జూన్ ఒకటవ తేదీలోగా బకాయి ఉనన బిల్లుచెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హోటల్ యాజమాన్యం హెచ్చరించింది. ఈ అంశంపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ స్పందించారు. ఈ బిల్లును వెంటనే చెల్లిస్తామని హోటల్ యాజమాన్యానికి చెప్పారు. ఈకార్యక్రమాన్ని నేషనల్ టైగర్ కన్సర్వేషన్ ఏజెన్సీ, కేంద్ర పర్యావరణ అటవీమంత్రిత్వశాఖలు సంయుక్తంగా నిర్వహించాయి. అందుకోసం మొత్తం ఖర్చు 6.33కోట్లు కాగా కేంద్రం రూ.3 కోట్లు విడుదలచేసింది. మిగిలినమ ఒత్తం 3.33 కోట్లు ఇంకా విడుదలకాలేదు. దీనిపై కర్ణాటక ప్రభుత్వం ఎన్టీసిఎతో చర్చలుజరుపుతోంది. ఈ క్రమంలో రాష్ట్రప్రభుత్వం ముందుగా బిల్లులు చెల్లింపుచేస్తే రీయింబర్స్‌చేస్తామంటూ ఎన్టీసీయే సమాధానమిచ్చింది.

## ఇవిఎంను ధ్వంసం చేసిన బిజెపి అభ్యర్థి అరెస్టు



**భువనేశ్వర్, మే 26:** ఓటు వేసే సందర్భంగా బిజెపి అభ్యర్థి ఇవిఎంను ధ్వంసం చేశాడు. దీంతో పోలింగ్‌కు అంతరాయం కలిగింది. ఈ నేపథ్యంలో బిజెపి ఎమ్మెల్యే అయిన ఆ అభ్యర్థిపై ప్రిసైడింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. ఒడిశాలోని ఖుర్దా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చిలికా బిజెపి ఎమ్మెల్యే ప్రశాంత్ జగ్‌దేవ్ ఈసారి ఖుర్దా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. బెగునియా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కౌనిపట్నలో ఓటరు ఆయన ఉన్నారు. కాగా, శనివారం ఆరో దశ పోలింగ్ సందర్భంగా ప్రశాంత్ జగ్‌దేవ్ తన భార్యతో కలిసి పోలింగ్ బూత్‌కు వెళ్లారు. ఇవిఎం మొరాయించడంతో ఓటు వేసేందుకు కొంత సమయం వేచి ఉండాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారి, ఆయన మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహించిన ప్రశాంత్, టేబుల్‌పై ఉన్న ఇవిఎంను లాగడంతో అది కిందపడి పగిలింది. దీంతో పోలింగ్‌కు విఘాతం కలిగింది. మరోవైపు ఇవిఎం ధ్వంసం చేసిన బిజెపి ఎమ్మెల్యే, ఆ పార్టీ అభ్యర్థి ప్రశాంత్ జగ్‌దేవ్‌పై ప్రిసైడింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. దీంతో ప్రజాప్రాతినిధ్య చట్టంతోపాటు ఐపిసిలోని పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రశాంత్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో ఖుర్దా జైలుకు ఆయనను తరలించారు.



## ఇజ్రాయెల్‌కు సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇస్తాం: హెజ్బొల్లా హెచ్చరిక

**గాజా,మే 26:** గాజాలో హమాస్‌పై ఇజ్రాయిల్ యుద్ధం ప్రారంభించి దాదాపు ఎనిమిదినెలలు కావస్తోంది. ఇప్పటికీ ముగింపుదిశగా ఎలాంటి సంకేతాలు కనిపించడంలేదు. ఈ తరుణంలో ఇరాన్‌మద్దతున్న హెజ్‌బొల్లాగ్రూప్ ఇజ్రాయిల్‌కు హెచ్చరికలు జారీచేసింది. హమాస్‌కు మద్దతుగా దాడులకు దిగుతున్న ఈసంస్థ త్వరలో తమ నుంచి ఇజ్రాయిల్ సర్‌ప్రైజ్ అందుకోబోతోందని ఒక సందేశం విడుదలచేసింది. హెజ్‌బొల్లా సెక్రటరీ జనరల్ హసన్ నస్రల్లాహ్ ఇటీవల విడుదలచేసిన విడియో సందేశంలో ఇజ్రాయిల్‌ను హెచ్చరించారు. బహుశా ఈ మిలిటెంట్‌గ్రూప్ మెరుపుదాడులకు దిగొచ్చనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇప్పటివరకూ జరిగిన పోరులో తాము ఏమీ సాధించలేకపోయామని స్వయంగా ఇజ్రాయిల్ అంగీకరించిందని నస్రల్లాహ్ తన సందేశంలో చెప్పుకొచ్చారు. పైగా ఇటీవల ఐరోపా దేశాలు పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించడం వారికి పెద్ద ఎదురుదెబ్బ అని వ్యాఖ్యానించారు. హమాస్ పోరాటం వల్లే ఇది సాధ్యమైందన్నారు.

గాజా రఫాలో ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలు నిబంధనలను పాటించ డంలేదని నస్రల్లాహ్ ఆరోపించారు. అంతర్జా తీయ కోర్టు ఆదేశించినప్పటికీ రఫాలో దాడులకు పాల్పడుతోందన్నారు.

## నగల దుకాణంలో కట్టల కొద్దీ కోట్లు

**నాసిక్, మే 26:** మహారాష్ట్రంలోని నాసిక్‌లో ఓ నగల దుకాణంలో ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు నిర్వహించిన దాడుల్లో కట్టలకొద్దీ కోట్లాది రూపాయల నగదు పట్టుబడింది. స్థానిక సురానా జ్యుయెలర్స్ యజమాని అప్రకటిత లావాదేవాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఆదాయపు పన్ను శాఖ ఆదివారం దాడులు నిర్వహించింది. ఈ సోదాల్లో సుమారు రూ. 26 కోట్ల నగదు, రూ. 90 కోట్ల విలువైన లెక్కల్లో చూపని ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఐటి శాఖ అధికారులు తెలిపారు. ఆదాయపు పన్ను శాఖ వివిధ బృందాలను ఏర్పాటు చేసి ఈ సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. జ్యుయెలర్స్ యజమాని కుటుంబసభ్యుల ఇళ్లలో కూడా సోదాలు జరిగినట్లు సమాచారం. ఓ బులియన్ ట్రేడర్ వద్ద ఇంత పెద్ద మొత్తంలో నగదు, ఆస్తులు లభించడం చర్చలకు దారి తీసింది. ప్రస్తుతం ఆ వ్యాపారి సంపద ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు అధికారులు ప్రయత్ని స్తున్నారు. మహారాష్ట్రలో గత కొన్ని రోజులుగా ఆదాయపు పన్ను శాఖ గట్టి నిఘా పెట్టింది. ఇటీవల నాందేడ్‌లో రూ. 170 కోట్ల విలువైన లెక్కల్లో రాని ఆస్తులను సీజ్ చేసింది. తర్వాత తాజాగా నాసిక్‌లో ఈ దాడులు నిర్వ హించింది. ఆదాయపు పన్ను శాఖ తీసుకున్న ఈ చర్య మహారాష్ట్రలో కలకలం రేపింది. ఈ నోట్లను లెక్కించడానికి ఆదాయపు పన్ను శాఖకు చాలా గంటల సమయం పట్టింది. దీని కోసం పలు బృందాలను పిలిపించగా ఆ తర్వాత బయ టకు వచ్చిన గణాంకాలు దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయి.



## జమ్ముకాశ్మీర్ రాష్ట్ర అసెంబ్లీకి సత్వరమే ఎన్నికలు!



**శ్రీనగర్,మే 26:** సార్వత్రిక ఎన్నికల్లో జమ్ము కాశ్మీర్ నియోజకవర్గాలకు జరిగిన పోలింగ్‌లో ఓటర్లు పోలింగ్‌కేంద్రాలకు పరుగులు తీసారు. దీనితో రాష్ట్రంలో ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగింది. ఈ క్రమంలో జమ్ముకాశ్మీర్ అసెంబ్లీఎన్నికలకు మరికొద్దిరోజుల్లోనే నగరామోగుతుందని తెలుస్తోంది. తమ ఓటుహక్కు వినియోగించుకోవడంద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతంచేసేందుకు ప్రజలు భాగస్వామ్యమైనట్లు స్పష్టం అయిందని సిఇసి రాజీవ్‌కుమార్ అన్నారు. మరోవైపు 2024 సెప్టెంబరులోపు జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం, కేంద్రప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. లోక్‌సభ ఎన్నికలతో సమాంతరంగా జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని సుప్రీంకోర్టుకు సిఇసి స్పష్టంచేసారు. అందుకు గల కారణాలనుసైతం ఆయనఅత్యున్నత న్యాయస్థానానికి సోదాహరణంగా వివరించారు. సార్వత్రిక ఎన్నికలు పూర్తయిన అనంతరం జమ్ముకాశ్మీర్ ఎన్నికలు నిర్వహిస్తామని రాజీవ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జూన్4వ తేదీ తర్వాత ఎప్పుడైనా జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగే అవకాశాలు ఉన్నాయన్నది సుస్పష్టం. 2014 డిసెంబరులో మొత్తం 87 స్థానాలున్న జమ్ముకాశ్మీర్‌కు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పిడిపి 28, బిజెపి 25, ఎన్సీ 15, కాంగ్రెస్ పార్టీ రెండు స్థానాలు గెలిచాయి. ఈ క్రమంలో బిజెపి, పిడిపి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసాయి. అయితే 2018లో ఈ సంకీర్ణ ప్రభుత్వం కుప్పకూలింది.



ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

# మార్పునకు అడ్డువస్తే సహించేది లేదు

## అబద్ధాలు ప్రచారం చేస్తే బిఆర్ఎస్‌కు మనుగడ ఉండదు

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** తెలంగాణలో మార్పునకు ప్రతిపక్షాలు అడ్డుపడితే సహించేది లేదని గత ప్రభుత్వంలా అవినీతికి పాల్పడుతూ పొరపాట్లు మేం చేయమని పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. గాంధీ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లా డుతూ లోక్‌సభ ఎన్నికలలో బిఆర్ఎస్, బిజెపి లోపాయి కారిగా కలిసి పనిచేసినా సీట్ల సంఖ్య పెరగడంలేదని అక్కసుతో అబద్దాలను ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రతిపక్షావిమర్శలకు ప్రజల వద్దకు వెళ్ళుతున్న మా పాలన తీరు మాత్రమే సమాధానం అని శ్రీధర్‌బాబు అన్నారు. అబద్దాలు ప్రచారం చేస్తే ఇక బిఆర్ఎస్ కనుమరుగు అవుతుందని అన్నారు. మీలో కూడా మార్పు తెచ్చి ప్రజల్లో ఉండేలా చేస్తామని ఆయన అన్నారు. మా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోదని ప్రజాస్వామిక ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజలకు ఇస్తున్న పథకాలను కెసిఆర్, కెటిఆర్ హరీష్‌రావు పక్కదోవపట్టిస్తు న్నారని ఆయన ఆరోపించారు. గతంలో ఎంజిఎం ఆసుపత్రిలో 121 సార్లు కరెంటు బ్రేక్‌డౌన్ జరిగిందని ఆయన తెలిపారు. ఎంజిఎంలో హస్పిటల్‌లో ఎలుకలు పేషంట్ల చర్మాన్ని తిన్నాయని కూడా ఆయన గుర్తుచేశారు, బిఆర్ఎస్ ప్రభుత్వం సివిల్‌సప్లయ్‌శాఖపై అడ్డగోలు అప్పులు చేసిందని ఆరోపించారు.

# తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ విభజన

## మాదిగ, మాల కార్పొరేషన్లుగా ఏర్పాటు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** తెలంగాణ షెడ్యూల్డ్ కులాల కోపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను (ఎస్సీ కార్పొరేషన్) విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని రెండుగా చేస్తోంది. మాల కార్పొరేషన్, మాదిగ కార్పొరేషన్ పేరుతో వేర్వేరుగా ఏర్పాటు చేస్తోంది ఈ మేరకు దీనికి సంబంధించి సాంఘిక సంక్షేమ శాఖ కసరత్తు దాదాపు పూర్తి అయినట్లు సమాచారం. మాదిగ కార్పొరేషన్, మాల కార్పొరేషన్ల పరిధిలో ఏ ఏ షెడ్యూల్డ్ కులాలను చేర్చాలనే దానిపై ప్రస్తుతం అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు. ఇదే సమయంలో కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించిన లక్ష్యాలు, మార్గదర్శకాలను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. ఎన్నికల కోడ్ ముగిసిన తదుపరి ఈ కార్పొరేషన్లపై ప్రభుత్వం ఒక ప్రకటన చేయనుంది. కాగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా షెడ్యూల్డ్ కులాలన్నింటికీ సబ్సిడీ రుణాలు, వ్యవసాయాభివృద్ధి, నిరుద్యోగ యువతకు ఉపాధి, శిక్షణ అవకాశాలకు సంబంధించిన కార్యక్రమాలను చేపట్టేది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన దళిత బంధు పథకాన్ని ఎస్సీ కార్పొరేషన్ ద్వారానే అమలు చేసింది.

# రైతుల పేరిట రూ.10 కోట్ల కుంభకోణం

## నాగర్‌కర్నూల్ సహకార సంఘంలో బినామీ రుణాలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు వ్యవసాయ సహకార పరపతి సంఘాలు అవినీతి, అక్రమాలకు నిలయాలుగా మారాయి. వాటిని పర్యవేక్షించే బ్యాంకు, సహకార శాఖలోని కొందరు అధికారులు చూసీ చూడనట్లు వ్యవహ రిస్తుండటంతో సహకార సంఘాల సిబ్బంది, కొందరు పాలకవర్గ సభ్యులు అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే నాగర్‌కర్నూలు జిల్లా పూర్వ అమ్రాబాద్ మండలంలో రైతుల రుణాల పేరిట దాదాపు 10 కోట్ల రూపాయలను స్వాహా చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. బ్యాంకు అధికారులు లోతైన విచారణ జరపగా 1,827 ఖాతాలకు సంబంధించి సుమారు 10 కోట్ల రూపాయల మేర అక్రమంగా రుణాలు మంజూరు అయినట్లు గుర్తించారు. గతంలోని సహకార సంఘం ఛైర్మన్, బ్యాంకు మేనేజరు కుమ్మక్కై తమ పేరిట రుణాలు మంజూరు చేసి ఆ మొత్తాలను స్వాహా చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. అందు కోసం అప్పట్లో ప్రతీ గ్రామంలో వారు తమ ఏజెంట్లను నియ మించుకుని రుణాలు ఇప్పిస్తామని రైతుల ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకాలతో సహా ఇతర పత్రాలను సేకరించాని చెబుతున్నారు. వాటితో భూమి లేని, మరణించిన రైతుల పేరిట రుణాలు మంజూరు చేసి అందిన కాడికి దండు కున్నారని అంటున్నారు. రుణాలపై విచారణకు వెళ్లిన అధికారులకు తాము అసలు ఎటువంటి రుణాలు తీసుకోలేదని మొం పెట్టుకున్నారు. తాము ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని, పైగా తమ పేరు మీద రుణాలు ఉన్నాయని, వాటిని కట్టాలంటూ సహకార సంఘం సిబ్బంది వత్తిడి తెస్తున్నారని వాపో యారు. మాకు అసలు భూమి లేకుండా లక్ష రూ పాయల వరకూ రుణం తీసుకున్నట్లు చూపి స్తున్నారని, మా అనుమతి, సంతకాలు లేకుండా లోన్ ఎలా మంజూరు చేస్తారని నిల దీస్తున్నారు. ఈ విధంగా ఒక్కొక్కరిపై 50 వేలు, లక్ష రూపాయలు ఇలా ఇష్టానుసారంగా రుణాలు మంజూరు చేసి వాటిని స్వాహా చేశారని, దీనికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# బోధనాసుపత్రుల్లో బదలీలు పారదర్శకంగా చేపట్టాలి

## డిఎంఇకి వైద్యుల విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త :** వచ్చే నెలలో చేపట్టనున్న బదిలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని బోధనాసుపత్రుల వైద్యులు రాష్ట్ర వైద్య విద్య సంచాలకుడు డా.వాణికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమెకు సమర్పించిన వినతి పత్రంలో డా.వి.శేఖర్, జగతీదేవి జూన్‌లో సాధారణ బదిలీలు చేపడతామని గతంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభు త్వం ఉస్మానియా, గాంధీ, కాకతీయ, నిజా మాబాద్ వైద్య కళాశాలలు మినహా ఇతర వైద్య కళాశాలల వైద్యులు బదిలీలపై దురుద్దేశ పూర్వ కంగా జీవో నం.48ను జారీ చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.
ఉస్మాని యా, గాంధీ వంటి పెద్దాసుపత్రులలో కొందరు వైద్యులు దాదాపు పది పదిహేనేళ్లుగా పని చేస్తూ ఇక్కడే పాతుకు పోయారని ఆరోపించారు. కుటుంబాలకు దూరంగా ఎన్నో ఏళ్లుగా కష్ట నష్టాలను భరిస్తూ జిల్లాల బోధనాసుపత్రులలో సేవలు అందిస్తున్నామని తెలిపారు.
ఇప్పటికైనా తమ సేవలు గుర్తించఇ ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు బదిలీ చేసే విధంగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే విషయంపై వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహతో పాటు శాఖ ముఖ్య కార్యదర్శికి కూడా విన్నవిస్తామని ఈ సందర్భంగా వైద్యులు డా.చంద్రశేఖర్, డా.సాంబ శివారెడ్డి, డా.మూసా ఖాన్, డా.బెంజమిన్, డా.సూర్యనారాయణ, డా.ఆజం, డా.అరుణ, డా.కవిత, డా.అమరావతి తెలిపారు.

# మతిస్థిమితం లేకుండా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రకటనలు

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి, ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** కొల్లాపూర్ అచ్చంపేటని కల్లోలిత ప్రాంతంగా ప్రకటించాలని మతిస్థిమితం లేకుండా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అంటున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ఎస్పీగా ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల పిల్లల్ని కాల్చి చంపిన చరిత్రనీది అని ఆయన అన్నారు.
అనంతపురంలో ఎస్పిగా ఉన్నప్పుడు పరిటాలరవి హత్య జరిగింది అపుడు నీపై చర్యతీసుందా ప్రభుత్వం అనిఆయన ప్రశ్నిం చారు. శ్రీధర్‌రెడ్డి హత్యవెనుక ఎవరు ఉన్నారో విచారణ జరుగుతుందని ఆయన తెలిపారు. బుల్డోజర్‌లకు కాంగ్రెస్ వ్యతిరేకంగా పోరాడు తోంది కొల్లాపూర్‌లో బుల్డోజర్ ప్రయోగించదని ఆయన హామి ఇచ్చారు.
కెటిఆర్, కెసిఆర్ ఆలోచనవిధానం ఆర్ఎస్ ప్రవీణ్ అనుసరి స్తున్నారు అని ఆయన అన్నారు. కెసిఆర్ చేతిలో ఆటబొమ్మ ఆర్ఎస్ ప్రవీణ్ అని ఆయన ఎద్దేవా చేశారు. జూన్ 4 తరువాత నాగర్‌కర్నూల్ లో సభ పెట్టి ఆర్ఎస్ ప్రవీణ్‌పై చెబుతామని అన్నారు. గువ్వల బాలరాజుకు నయింకు సంబంధాలు ఉన్నాయని ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆరోపించారు. నయిం డైరీ బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు,

# మోడీ, బిజెపి పతనం ప్రారంభమైంది!

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పతనం ప్రారంభమైందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు అన్నారు. మతమే రాజకీయ ఎజెండా మార్చుకొని హిందూ, ముస్లింల మధ్య రెచ్చగొట్టే రాజకీయ ప్రకటనలు చేస్తూ ఇంకా ఎంత కాలం రాజకీయాలు చేస్తారని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేక పరిస్థితులు ప్రారంభమయ్యాయని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశానికి కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల కాలంలో ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. పన్నులు వసూలు చేసింది తప్ప ఏమీ చేయలేదని కూనంనేని విమర్శించారు. ఎన్నికలకి ముందు మోడీ ఇచ్చిన హామీల్లో ఒక్కటైన అమలు చేశారా? అని ప్రశ్నించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, గిరిజన, మైనారిటీ యూనివర్సిటీలు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీలు ఏమయ్యాయని నప్రశ్నించారు. నల్లకుబేరుల జాబితాని విడుదల చేసి స్విస్ బ్యాంకుల ఖాతాదారులను శిక్షించి నల్లధనాన్ని దేశానికి తెస్తానని చెప్పిన మోడీ మాటలు ఏమయ్యాయని కూనంనేని సాంబశివరావు నిలదీశారు. ఎన్నికలకి ముందు ముస్లింలపై ద్వేషాన్ని రెచ్చగొట్టి హిందువుల ఓట్లను కొల్లగొట్టడానికి మాయపకీరు లాగా నరేంద్ర మోడీ మారిపోయాడని... ఇది దేశానికి మంచిదికాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్ష పార్టీలు బీజేపీ, ఎన్‌డీఏ కూటమి ఓటమికి వ్యతిరేకంగా పనిచేశాయని కూనంనేని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఓడిపోవడం ఖాయమన్నారు.

# పట్టాలు తప్పిన గూడ్స్‌రైలు బోగీలు



పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

## నిలిచిపోయిన పలురైళ్లు.. దాహం, ఉక్కపోతతో ప్రయాణికుల ఇబ్బందులు

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు మంచినీళ్లు, ఆహారపదార్థాలు అందజేత

**మిర్యాలగూడ, మే 26, ప్రభాతవార్త:** మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని దామరచర్ల మండలం విష్ణుపురం జంక్షన్ వద్ద ఆదివారం మధ్యాహ్నం గూడ్స్ రైలు బోగీలు పట్టాలు తప్పాయి. దీంతో ఆ మార్గంలో వెళ్లే జన్మభూమి, శబరి ఎక్స్‌ప్రెస్ సమీపంలోని స్టేషన్ల వద్ద నిలివేశారు. రైల్వే అధికారులు సిబ్బంది సంఘటన స్థలానికి చేరు కొని యుద్ధప్రాతిపదికన రైల్వేమార్గాన్ని మర మ్మతులు చేసే పనిలో నిమగ్నమయ్యాయి. గంటల తరబడి నిలిచిపోయిన ప్యాసింజర్ రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. సికింద్రాబాద్ నుండి గుంటూరు వైపు వెళ్తున్న విష్ణుపురం రైల్వేస్టేషన్‌కు కూతవేట దూరంలోనే ఇంజన్ నుండి 4,5 నెంబర్ బోగీలు లూప్‌లైన్ నుండి మెయిల్‌లైన్‌కు చేరే క్రాసింగ్ వద్ద రెండు బోగీలు పక్కకు ఒరిగిపోయాయి. హఠాత్ సంఘ టనతో అప్రమత్తమైన లోకోపైలట్ రైలును నిలిపివేశారు. రైల్వే అధికారులు సిబ్బంది ఉన్నతాధికారులకు సమా చారం అందించి సం ఘటన స్థలానికి చేరుకొని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. ఈ మార్గంలోనే ప్రయాణించే సికింద్రాబాద్ నుండి కేరళ వైపు వెళ్లే శబరి ఎక్స్‌ప్రెస్‌ను పల్నాడు జిల్లా పిడుగురాళ్ల వద్ద నిలిపివేశారు. మిగిలిన రైళ్లను వేర్వేరు స్టేషన్లలో నిలిపివేశారు.

**మానవత్వం చాటిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**

దామరచర్ల మండలం విష్ణుపురం వద్ద గూడ్స్ రైలు ప్రమాదంతో మిర్యాలగూడ రైల్వేస్టేషన్‌లో గంటల తరబడి నిలిచిపోయిన శబరి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులు ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఉక్కపోతతో, అహారం, తాగునీరు వసతులు లేక ఇబ్బందులు పడుతుండడంపై సమాచారం అందుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) తమ ఫౌండేషన్ సభ్యులతో స్టేషన్‌కు చేరుకొని ప్రయాణికులకు ఆహార పదార్థాలు, 3వేల వాటర్‌బాటిళ్లు, బిస్కెట్ ప్యాకిట్స్ అందజేశారు. మానవత్వంతో స్పందించిన ఎమ్మెల్యే పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. రైల్వే మార్గాన్ని యుద్ధప్రాతిపదికన పునరుద్ధ రించి, ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# రవ్వా శ్రీహరితో సంస్కృతం సుసంపన్నం

## పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి



రఘునాథశర్మ దంపతులకు రవ్వా శ్రీహరి జీవనసాఫల్య పురస్కారం ప్రదానం చేస్తున్న జస్టిస్ నరసింహారెడ్డి, యాదగిరి, రామచంద్రమూర్తి, వెంకటరెడ్డి, శ్రీనివాస్ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), మే 26, ప్రభాతవార్త :** సంస్కృతం, విద్యాపరంగా అత్యున్నతస్థాయికి ఎదిగినా ఎల్లప్పుడూ చిరునవ్వు మొహం, అందరిపట్ల వినయ విధేయతలు కలిగి గొప్ప సంస్కారం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి ఆచార్య రవ్వా శ్రీహరి అని పాట్నా హైకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి అన్నారు. ఆయన తెలుగు లోని సాహిత్యాన్ని సంస్కృతంలోకి అనువదించడం విశేషమని, తెలుగులో చదువుతో ఎలాగో సంస్కృతంలో చదివినా అంతే సులువుగా అర్థమయ్యేరీతిలో అనువదించి అందించారని గుర్తు చేశారు. ఆచార్య రవ్వాశ్రీహరి సంస్కృతాంధ్ర సారస్వత పరిషత్తు సంస్కృత భాష ప్రభావాన్ని, ప్రజాదరణను పెంచడానికి కృషి చేయాలని సూచించారు. సంస్కృతాంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఆదివారం ఉదయం మహామహోపాధ్యాయ ఆచార్య రవ్వాశ్రీహరి స్మారక; రవ్వాశ్రీహరి యువ సంస్కృత ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రొఫెసర్ కె.యాదగిరి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి గౌరవ అతిథులు డా. వెల్చాల కొండలరావు, కె.రామ చంద్రమూర్తి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ఆచార్య ఎ.రాములు, డా. రంగాచార్య, డా. కె.శ్రీనివాస్ తదితరులతో కలిసి సంస్కృతభాష సాహిత్య పరిశోధనా రంగంలో విశేషకృషిచేసిన ప్రముఖ సంస్కృత పండితుడు ఆచార్య శలాక రఘునాథశర్మను; తెలుగుభాషా సాహిత్య పరిశోధనా రంగంలో విశేష కృషిచేసిన ప్రముఖ తెలుగుభాషా సాహిత్య పరిశోధకుడు డా. నలిమెల భాస్కర్‌ను ఘనంగా సత్కరించి ఘనంగా సత్కరించి మహామహోపాధ్యాయ ఆచార్య రవ్వాశ్రీహరి జీవన సాఫల్య పురస్కారంతోపాటు 50వేల రూపాయల నగదు బహుమతిని; సంస్కృత అధ్యయనంలో ప్రతిభ కనబరచిన 10మంది విద్యార్థులకు ఆచార్య రవ్వాశ్రీహరి యువ సంస్కృత ప్రతిభా పురస్కారా లతోపాటు ఒక్కొక్కరికి వెయ్యి నూటపదహారు రూపాయల నగదు బహుమతిని అందజేసి శుభాభినందనలు తెలిపారు. అనంతరం మిగతా అతిథులు ప్రసంగించారు.

# జూన్ 1 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ మూల్యాంకనం

**17 కేంద్రాల్లో కొనసాగనున్న స్పాట్**

**మూడు విడతల్లో కొనసాగనున్న వాల్యుయేషన్**

**జూన్ 3 వరకు కొనసాగనున్న పరీక్షలు**

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం జూన్ 1 నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 24 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. పరీక్షలు జూన్ 3 వరకు కొనసాగనున్నాయి. అయితే ఈ నెల 30తో మెయిన్ సబ్జెక్టులు పూర్తికానున్నాయి. ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షల మూల్యాంకనాన్ని జూన్ 1 నుంచి ప్రారంభించనున్నారు. జూన్ 3న రెండో విడత, జూన్ 5న మూడో విడత మూల్యాంకనం ప్రారంభం కానుంది. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం కోసం జగిత్యాలలో కొత్తగా మూల్యాంకన కేంద్రాన్ని ప్రారంభించారు. మొత్తంగా 17 కేంద్రాల్లో మూల్యాంకనం కొనసాగనుంది.
జూన్ 1న సంస్కృతం, ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. జూన్ 3 నుంచి ఫిజిక్స్, ఎకనామిక్స్, బోటనీ, జువాలజీ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుండగా.. జూన్ 5 నుంచి కెమిస్ట్రీ, కామర్స్, హిస్టరీ జవాబు పత్రాల స్పాట్ ప్రారంభం కానుంది. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం 926 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 2,54,100 మంది, ఒకేషనల్‌న విద్యార్థులు 18,896 మంది దరఖాస్తు చేసుకున్నారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 1,37,994 మంది దరఖాస్తు చేసుకోగా.. ఒకేషనల్ విద్యార్థులు 15,085 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 4,26,075 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తున్నారు

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి



రావినారాయణరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న గానసభ అధ్యక్షుడు కళావిఎస్ జనార్దనమూర్తి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 26, ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావినారాయణరెడ్డి అని త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శతాబ్దిపూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో గానసభ నిర్వహణలో ప్రముఖ కమ్యూనిస్ట్ నేత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి సంస్మరణ సభ గానసభలోని కళాలలిత కళావేదికలో జరిగింది. ముందుగా రావి నారాయణరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం కళావిఎస్ జనార్దనమూర్తి మాట్లా డారు. చారిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ పోరాటంలో రావి నారాయణరెడ్డి అగ్రభాగాన ఉండి నైజాం నిరంకుశ పాలనను, భూస్వామ్య వ్యవస్థ అంతవెందించే వరకు అలుపెరగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. హైదరాబాద్ స్టేట్‌లో గ్రామగ్రామాన రైతాంగ పోరాటాన్ని పెను తుపానులా హోరెత్తించిన విప్లవకారుడు రావి నారా యణరెడ్డి అని అన్నారు. హైదరాబాద్ సంస్థానంలో విధ్వంసకాండతో నరమేధం సృష్టించిన రజాకార్ల అకృ త్యాలను అరికట్టడానికి అజ్ఞాతంగా ఎన్నో గెరిల్లా దళాలను ఏరాపటు చేసి రావి నారాయణరెడ్డి చేసిన సాయుధ పోరాటం ఎంతో గొప్పదన్నారు. ప్రముఖ గాయనీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ ఉన్నతాధికారి ఆమని మాట్లాడుతూ 1951-52లో తొలి సార్వత్రిక ఎన్నికల్లో కమ్యునిస్ట్ అభ్యర్థిగా నల్లగొండ లోకసభ స్థానం నుంచి పోటీ చేసి నాటి ప్రధానమంత్రి నెహ్రుకంటె ఎక్కువ ఓట్లు సాధించి పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఘనత రావి నారాయణరెడ్డి సాధించారన్నారు. తన 500 ఎకరాల సొంత భూములను పేదలకు దానం చేసి అణగారినవర్గాలకు అండగా నిలిచిన ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత సత్యనారాయణ మూర్తి, హైకోర్టు న్యాయవాది, ప్రముఖ గాయనీ తోట శ్రీలక్ష్మి, గానసభ పాలకమండలి సంయుక్త కార్యదర్శి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన అంతర్జాతీయ సెల్‌ఫోన్ దొంగల ముఠా

## 713 స్మార్ట్‌ఫోన్లు, ఆటో, రెండు కంప్యూటర్లు, లాప్‌టాప్ జప్తు

## పట్టుబడిన నేరగాళ్లలో సుడాన్ దేశస్తుడితోపాటు రిసీవర్లు, టెక్నీషియన్లు

## గ్రేటర్ పరిధిలో చోరీలు, దేశవిదేశాల్లో అమ్మకాలు

## కొన్ని ఫోన్లను పార్టులుగా విడదీసి విక్రయాలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సెల్‌ఫోన్లు చోరీ చేస్తున్న మరో అంతర్జాతీయ దొంగల ముఠాను పట్టుకున్నారు. మొత్తం 31 మంది నేరగాళ్ల పట్టుబడగా ఇందులో 15 మంది చోరీలకు పాల్పడిన వారు కాగా 11 మంది స్వదేశీ, ఒక విదేశీ రిసీవర్లు, నలుగురు టెక్నీషియన్లు వున్నారు. పట్టుబడ్డ ముఠా నుంచి 713 స్మార్ట్ ఫోన్లతో పాటు ఒక ఆటో, రెండు కంప్యూటర్లు, ఒక లాప్‌టాప్‌ను జప్తు చేశారు. ఈ ముఠా గ్రేటర్ పరిధిలో చోరీలు చేస్తూ దేశ, విదేశాల్లో అమ్ముతుండడంతో పాటు కొన్నిసార్లు కొన్ని ఫోన్లను విడి భాగాలుగా చేస్తూ వేరుగా అమ్ముతున్నట్లు తేలింది. దీనికి సంబంధించిన వివరాల ను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ ఆదివారం మీడియాకు వెల్లడించారు.
పాతబస్తీలోని ఫలక్‌నుమాకు చెందిన మహమ్మద్ అంజాద్ (35), షాహీన్ నగర్‌కు చెందిన సయ్యద్ ఫయాజ్ హష్మీ (35), షేక్ అన్సార్ (27), సయ్యద్ సాజిద్ (44) (ఈ నలుగురు చిరుద్యోగులు), సంతోష్‌నగర్‌కు చెందిన మహమ్మద్ ముజఫర్ (35) (ఇతను స్విమింగ్ కోచ్), హఫీజ్ బాబానగర్‌కు చెందిన మహమ్మద్ ఖలీద్ (25), మహమ్మద్ దస్తగిర్ (28), మహమ్మద్ హమీద్ (18), మహమ్మద్ మహ మూద్ అలీ (30), సొహైల్ ఖాన్ (22), మహమ్మద్ ఖాన్ (24), (వీరు చిరుద్యోగులు), బాలాపూర్‌కు చెందిన షేక్ మునవర్ (22). శాస్త్రీపురం నివాసి సయ్యద్ షరీఫ్ (48), మహమ్మద్ ముస్తాక్ (42), చాదర్‌ఘాట్‌కు చెందిన సయ్యద్ సలావుద్దీన్ (36)లు స్నేహితులు. వీరంతా చాలా కాలంగా చిన్నా చితక ఉద్యోగాలు చేస్తూనే సెల్‌ఫోన్లను దొంగిలించసాగారు. రద్దీగా వున్న బస్సులు, బస్ స్టేషన్లతో పాటు జనం రద్దీ ఎక్కువగా వుండే ప్రాంతాలలో సెల్‌ఫోన్లను దొంగిలించడం, రాత్రి వేళలో ఒంటరిగా వెళ్లే వారిని టార్గెట్ చేస్తూ దారి దోపిడీలకు పాల్పడడం వంటివి చేస్తుంటారు. కాగా వీరు చోరీ చేసే సెల్‌ఫోన్లను ఆసిఫ్‌నగర్ కు చెందిన షేక్ షాబాజ్ (26), ఫలక్‌నుమాకు చెందిన మహమ్మద్ ఆసిఫ్ అహ్మద్ (28), మహ మ్మద్ గౌస్ (28), రైన్‌బజార్‌కు చెందిన మహమ్మద్ అర్షద్ మొహియుద్దీన్ (45), మహమ్మద్ నవీదుద్దీన్ సలీం (42), గోల్కొండకు చెందిన మహమ్మద్ నజీరుద్దీన్ (50), గాంధీనగర్‌కు చెం దిన మహావీర్ జైన్ (44), చంచల్ గూడకు చెందిన మహమ్మద్ అబ్దుల్ సిరాజ్ (36), చాద ర్ ఘాట్‌కు చెందిన మజీద్ ఖాన్ (30), ఈదీ బజార్‌కు చెందిన అబ్దుల్ హజీం (30), చంచల్‌గూడకు చెందిన షేక్ జావెద్ అలీ (30)లకు అమ్ముతుంటారు. వీరితోపాటు సుడాన్ దేశానికి చెందిన నానల్‌నగర్‌లో అక్రమంగా వుంటున్న మహమ్మద్ మూస హసన్ గమరలంబియా (26) (ఇతను ఆఫ్రికా దేశాలకు సెల్‌ఫోన్లను స్మగ్లింగ్ చేస్తుం టాడు) వీరంతా సెల్‌ఫోన్లు చోరీ చేసే ముఠా సభ్యుల నుంచి సెల్‌ఫోన్లను టోకుగా కొనడం చేస్తుంటారు. ఇందుకోసం సెల్‌ఫోన్లు కొనే నేరగాళ్లు చోరీలకు పాల్పడే వారికి ముందుగా భారీగా అడ్వాన్స్ కూడా ఇస్తుంటారు. ఖరీదైన ఫోన్లు ఇస్తే అదనంగా కూడా కొంగ ఇస్తుంటారు. కాగా ఈ ముఠాలో సంతోష్‌నగర్‌కు చెందిన సయ్యద్ రహీం (28), ఫలక్‌నుమాకు చెందిన మహమ్మద్ అర్బాజ్ ఖాన్(25), మల్లేపల్లికి చెందిన నిజాముద్దీన్(29), సంతోష్‌నగర్‌కు చెందిన ఖాన్ సాదిక్ అహ్మద్ (33) అనే టెక్నీషియన్లు కూడా వున్నారు, చోరీలకు పాల్పడే నేర గాళ్లు సెల్‌ఫోన్లను రిసీవర్లకు ఇస్తే వారు వీటిని టెక్నీషియన్లకు ఇస్తూ వీటిని అన్‌లాకింగ్ చేయడంతో పాటు వాటి ఈఎంఈఐ నంబర్లను చెరిపి వేస్తుంటారు. అనంతరం వాటికి నకిలీ ఈ ఎంఈఐ నంబర్లు మారుస్తూ దేశ, విదేశాలకు అమ్ముతుంటారు. కొన్నిసార్లు చోరీ ఫోన్లను విడి భాగాలుగా మారుస్తూ వాటి పార్టులను మరమ్మత్తులకు వచ్చే ఫోన్లకు వేస్తూ లాభాలు సంపాదిస్తుంటారు. ఈ ముఠా కార్యకలాపాల తీరు ఇది. కాగా ఈ ముఠా వద్ద 713 స్మార్ట్ ఫోన్లతో పాటు ఒక ఆటో, రెండు కంప్యూటర్లు, ఒక లాప్‌టాప్‌ను జప్తు చేశారు. ఈ ముఠా ఈ ఏడాది ఇప్పటి వరకు జంట నగరాలు, శివార్లలో 25చోట్ల సెల్‌ఫోన్ల చోరీలకు పాల్పడి నట్లు తేలింది. కాగా ఈ ముఠాలో అంజాద్‌పై గతంలో రెండు కేసులుండగా, ఫయాజ్‌పై 19 కేసులు, అర్బాజ్, అర్షద్. నజీరుద్దీన్‌లపై ఒక్కో కేసు మహావీర్ జైన్‌పై మూడు కేసులు మహమూద్ అలీ, మహమ్మద్ ఖాన్, షరీఫ్‌లపై పదేసి కేసులు, ఖలీద్‌పై నాలుగు కేసులు, సాజిద్‌పై 27 కేసులు, ముస్తాక్‌పై రెండు, సలావుద్దీన్‌పై నాలుగు కేసులున్నట్లు తేలింది. పట్టుబడ్డ నేరగాళ్లకు ఆయా ప్రాంతాల పోలీసులకు విచారణ నిమిత్తం అప్పగించారు. ఈ నేరగాళ్లను పట్టుకునేందుకు నిర్వహించిన ఆపరే షన్‌కు టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి అందె శ్రీనివాస్ నేతృత్వం వహించగా దక్షిణ, తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.



సెల్‌ఫోన్ల దొంగల ముఠా నుంచి జప్తు చేసిన సెల్‌ఫోన్లు

# గుట్కా, పాన్‌మసాలా తయారీ, విక్రయాలపై నిషేధం

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గుట్కా, పాన్‌మసాలా తయారీ, విక్రయాలపై సర్కారు నిషేధం విధించింది. ఈ మేరకు ఆది వారం ఆదేశాలు వెలువడ్డాయి. కుళ్లిపోయిన పొగాకు, నాసిరకం, వక్కలు, రసాయనాల మిశ్ర మాలతో గుట్కాతోపాటు పాన్‌మసాలాలు తయా రు చేస్తుండడంతోపాటు వీటిని పాన్ డబ్బాలు, చిన్నపాటి కిరాణా దుకాణలలో కొందరు వ్యాపా రులు, స్మగ్లర్లు అమ్ముతుండడం తెలిసిందే. వాస్త వానికి గుట్కా, పాన్‌మసాలాలు ఎక్కువగా మహా రాష్ట్ర, ఢిల్లీల్లో తయారుచేస్తుంటారు. ఇటీవల కాలంలో కర్ణాటకతోపాటు ఆ రాష్ట్రంతో సరిహ ద్దులు కలిగిన తెలంగాణలోని కొన్ని ప్రాంతా ల్లోనూ వీటిని తయారుచేస్తున్నట్లు పలుమార్లు పోలీసుల దాడుల్లో వెలుగుచూశాయి.

కర్ణాటకతోపాటు ఆ రాష్ట్ర సరిహద్దులో తయారవుతున్న గుట్కా, పాన్‌మసాలాలు తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాలకు స్మగ్లర్లు తరలిస్తుంటారు. గుట్కాతో పాటు కొన్నిరకాల పాన్‌మసాలాలను కేంద్రం ఇప్పటికే నిషేధించగా తాజాగా రాష్ట్ర సర్కారు ఆదివారం దీనిపై నిషేధం విధించింది. ఈ నిషేధం మే 24వ తేదీ నుంచి యేడాదిపాటు అమల్లో ఉంటుందని అధికారవర్గాలు తెలిపాయి.

# సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నందమూరి బాలకృష్ణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే26:** మొన్నటి దాకా ఏపీలో ఎన్నికలు ఉన్న నేపథ్యం లో అక్కడి ప్రచారంలో బీజీగా ఉన్న బాలకృష్ణ ఎన్నికలు అయ్యాక హైదరాబాద్‌కు వచ్చి ఇప్పుడు మళ్లీ సినిమాలు,బసవతారకం హాస్పిటల్ పనులలో నిమగ్నమయ్యారు. తాజాగా సినిమా షూటింగ్‌లకు కూడా వెళ్తున్నారు. కాగా,ఆదివారం బాలకృష్ణ తెంగాణ సిఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీ హిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. తన బసవతారకం హాస్పిటల్‌కు చెందిన పలువురి వెంట తీసుకుని బాలకృష్ణ రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ నేపథ్యంలో సిఎం రేవంత్‌రెడ్డి, బాలయ్య బాబు ప్రస్తుత ఏపీ రాజ కీయాల గురించి మాట్లాడినట్లు సమాచారం. రేవంత్‌రెడ్డి, బాలకృష్ణ కలిసి ఉన్న ఫోటోలు, వీడియోలు వైరల్‌గా మారుతున్నాయి.



# ఎక్సైజ్ శాఖలో బదలీలకు రంగం సిద్ధం

## కిందిస్థాయి నుంచి ఉన్నతాధికారుల దాకా..
## ఎన్నికల కోడ్ ముగియగానే చర్యలు షురూ
## బదలీలపై ఇప్పటికే సంకేతాలిచ్చిన మంత్రి జూపల్లి

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** తెలంగాణ ఎక్సైజ్ శాఖలో మరోమారు బదిలీలకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు, ఆ తరువాత పార్లమెంటు ఎన్నికలకు ముందు ఈ శాఖలో బదిలీలు జరిగినప్పటికీ పూర్తి స్థాయి ప్రక్షాళన జరగలేదు. నిబంధనల మేరకు మూడేళ్లకు పైగా ఒకే స్థానంలో పని చేస్తున్న అధికారులను పక్కన బెట్టి కొందరికే స్థాన చలనం కల్పించారు. ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సైతం ఆ శాఖ ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బదిలీలకు ఎందరు అర్హులు, ఎందరిని బదిలీ చేశారో పూర్తి వివరాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన బదిలీల వివరాలనూ పంపాలని సూచించారు. ఎక్సైజ్ శాఖలో ఎలాంటి తప్పిదాలు జరగొద్దనీ, పొరపాట్లు జరిగితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. తాజాగా, ఎక్సైజ్ శాఖలో పని చేసే కొందరు అధికారులపై వరుసగా ఫిర్యాదులు వస్తుండటంతో మరోసారి ఎక్సైజ్ శాఖ ప్రక్షాళనపై మంత్రి జూపల్లి మరోమారు దృష్టి సారించినట్లు సమాచారం. దీంతో బదిలీలకు సంబంధించి ఫిర్యాదులు ఎక్కువగా ఉన్న అధికారులను తప్పించి వారి స్థానంలో కీలక మార్పులు చేర్పులు చేయాలని నిర్ణయించినట్లుగా సమాచారం. దీనికి తోడు ఎక్సైజ్ శాఖలో జరిగిన బదిలీల వ్యవహారంలో ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించలేదని ఫోరం ఫర్ డెమొక్రటిక్ తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేసింది. దీనికి సంబంధించి కొన్ని ఆధారాలను సైతం అందజేసింది. ఈ వివరాలను సైతం




అధికారుల ద్వారా తెప్పించుకున్న మంత్రి జూపల్లి ఈమేరకు సంబంధిత అధికారులపై బదిలీ వేటు పడనున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా, ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి మద్యం ప్రవేశించకుండా అడ్డుకట్ట వేయడం ఎలా అన్న దానిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగానే అవినీతి ఆరోపణలు ఉన్న కొందరు అధికారులపై బదిలీ వేటు వేసి పని చేసే అధికారులకు కీలక స్థానాల్లో పోస్టింగ్‌లు ఇవ్వనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ శాఖలోని అవినీతి అధికారుల చిట్టా ప్రభుత్వం వద్దకు చేరినట్లుగా తెలిసింది. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఈమేరకు ఎక్సైజ్ శాఖను పూర్తి స్థాయి ప్రక్షాళన చేయనున్నట్లు సమాచారం. కాగా, తెలంగాణ ఎక్సైజ్ శాఖలో గతంలో 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లు, ఇద్దరు ఉప కమిషనర్లు, 9 మంది సహాయ కమిషనర్లను బదిలీ చేశారు. అలాగే, మల్టీజోన్ 1లో 64 మంది, మల్టీజోన్ 2లో 85 మంది ఎక్సైజ్ సిఐలకు స్థానచలనం కల్పించింది. గడచిన నాలుగేళ్ల కాలంలో మూడేళ్లుగా ఒకే రెవెన్యూ జిల్లాలో పని చేస్తున్న వారి విషయంలో ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ బదిలీల్లోనూ అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు అందాయి. గత అసెంబ్లీ ఎన్నికల ముందు, ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల సందర్భం గా జరిగిన బదిలీలను సమగ్రంగా సమీక్షించడంతో పాటు సుదీర్ఘ కాలంగా ఒకే చోట పని చేస్తున్న అధికారులు, అవినీతి ఫిర్యాదులు ఎక్కువగా అందిన అధికారులపై ఎన్నికల కోడ్ ముగియగానే బదలీ వేటు పడనున్నట్లు సమాచారం.

# కఠినంగా గణితం ప్రశ్నలు.. సాధారణంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ

## ప్రశాంతంగా ముగిసిన జెఇఇ అడ్వాన్స్‌డ్-2024 పరీక్ష
## 1.91 లక్షల మంది దరఖాస్తు.. 85 శాతం హాజరు
## 31న అందుబాటులోకి రెస్పాన్స్ షీట్స్..
## జూన్ 2న ప్రాథమిక కీ విడుదల

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీల్లో ఇంజినీరింగ్ సీట్ల ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జెఇఇ) అడ్వాన్స్‌డ్- 2024 పరీక్ష ఆదివారం దేశవ్యాప్తంగా ప్రశాంతంగా జరిగింది. పేపర్-1 లోని గణితం ప్రశ్నలు కఠినంగా ఉన్నట్టు విద్యా ర్థులు, నిపుణులు చెబుతున్నారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రశ్నలు సాధారణంగా ఉన్నట్టుగా చెబుతున్నారు. పేపర్-1లో ప్రతి సబ్జెక్ట్ నుంచి 17 ప్రశ్నల చొప్పున 51 ప్రశ్నలను ఇచ్చారు. మొత్తం 180 మార్కులకు పేపర్-1ను నిర్వహించారు. పేపర్-1 ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగింది. పేపర్-2 పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరిగింది. ఐఐటీ మద్రాస్ జెఇఇ అడ్వాన్స్‌డ్- 2024 పరీక్షను నిర్వహించింది. దేశంలోని అన్ని ఐఐటీల్లో కలిపి సుమారు 17,385 బిటెక్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ యేడాది 2,50,284 మంది జెఇఇ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించగా.. వారిలో 1.91 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో సుమారు 85శాతం మంది హాజరైనట్టు తెలుస్తోంది. పరీక్షకు ఎపిలో 26 కేంద్రాలను, తెలంగాణలో 13 కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ నుంచి 24,121 మంది అర్హత సాధించగా.. ఆంధ్రప్రదేశ్ నుంచి 21,844 మంది అర్హత సాధించారు. మొత్తం అర్హత సాధించిన వారిలో రెండు తెలుగురాష్ట్రాల నుంచి 45,965 మంది ఉండగా.. అర్హత సాధించిన వారిలో 18.3 శాతం మంది ఉన్నారు.

**అడ్వాన్స్‌డ్‌కు 2,50,284 మంది అర్హత..**

జెఇఇ అడ్వాన్స్‌డ్-2024కు ఏప్రిల్ 27 నుంచి మే 7 వరకు స్వీకరించారు. జెఇఇ అడ్వాన్స్‌కు ఏప్రిల్ 25న ప్రకటించిన మెయిన్ ఫలితాల అనంతరం కటాఫ్ మార్కులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటించింది. జనరల్ కేటగిరి విద్యార్థులకు 93.23 పర్సంటైల్, ఇడబ్ల్యూఎస్ కేటగిరి వారికి 81.32 పర్సంటైల్, ఒబిసి కేటగిరిలో 79.67 పర్సంటైల్, ఎస్సీ కేటగిరిలో 60.09 పర్సంటైల్, ఎస్టీ కేటగిరిలో 46.69 పర్సంటైల్, దివ్యాంగులకు 0.0001గా నిర్ణయించారు. జెఇఇ మెయిన్-2024లో రెండు సెషన్లలో పైన తెలిపిన కటాఫ్ మార్కులను సాధించిన వారిలో 2,50,284 మందికి అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత సాధించగా.. 1.91 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.

**జూన్ 9న ఫలితాలు.. 10 నుంచి జోసా కౌన్సెలింగ్**

జెఇఇ అడ్వాన్స్‌డ్-2024 ఫలితాలను జూన్ 9న విడుదల చేయనున్నారు. 10 నుంచి జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ(జోసా) కౌన్సెలింగ్‌ను ప్రారంభించనున్నారు. ఈ నెల 31న అభ్యర్థుల రెస్పాన్స్ షీట్స్ అందుబాటులో ఉంచనున్నారు. జూన్ 2న ప్రాథమిక కీ ని విడుదల చేయనున్నారు. జూన్ 3 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. జూన్ 9న తుది కీ ని విడుదలచేసి అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు.

# గాలివానకు విరిగిన చెట్టు.. ఒకరి మృతి

**కీసర, మే 26, ప్రభాతవార్త:** ఈదురుగాలి వానకు చెట్టు విరిగి ఓవ్యక్తిపై పడటంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మేడ్చల్ జిల్లా కీసర మండలంలో చోటుచేసుకుంది. కీసర మండలం తిమ్మాయిపల్లి నుంచి శామీర్‌పేట్ వెళ్లే దారిలో ఆదివారం సాయంత్రం వీచిన బలమైన గాలి దుమారానికి ఓచెట్టు విరిగి పడింది. ఆదారిలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తిపై చెట్టుకొమ్మ విరిగిపడటంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్ నెంబర్ ప్లేట్ ఆధారంగా మృతుని ఆచూకిని పోలీసులు గుర్తించారు. యాదాద్రిభువనగిరి జిల్లా బొమ్మలరామారంకు చెందిన నాగిరెడ్డి రాంరెడ్డి బైక్‌పై వెళ్తూ చెట్టువిరిగి పడి మృత్యువాత పడ్డాడు. ఈమేరకు పోలీసులు, పంచాయతీ అధికారులు చేరుకొని మృతుని కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి రోడ్డుపై పడిన చెట్టుకొమ్మలను జేసీబీతో తొలగించారు. గాలి దుమారం, వాన వస్తున్న సమయంలో ప్రజలు చెట్ల కింద ఉండకూడదని అధికారులు సూచించారు.

# 280 కిలోల నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ పత్తి విత్తనాలు జోరుగా విక్ర యాలు సాగుతున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, శాలి గౌరారం మండలాల్లో అక్రమంగా తరలిస్తున్న నకిలీ పత్తి వ్తితనాలను పట్టు కున్నాయి. మిర్యాలగూడ పట్టణంలో నకిలీ విత్తనాలు తరలిస్తున్నారన్న సమా చారం మేరకు దాడిచేసి 260కిలోల పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకు న్నా యి. అలాగే శాలిగౌరారంలో ఒకరి నుండి 20 కిలోల నకిలీ పత్తి విత్త నాలు పట్టుకున్నాయి. మొత్తం పత్తివిత్తనాలను పరీక్షకోసం ల్యాబ్‌కు పంపించాయి.

# బిఆర్ఎస్ ఖాతాను వెంటనే ఫ్రీజ్ చేయాలి

## ఇసిని కోరిన బిజెపి నేత రఘునందన్‌రావు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ బ్యాంకు అకౌంట్‌లను వెంటనే ఫ్రీజ్ చేయాలని బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఎన్నికల సంఘాన్ని కోరారు. ఈ మేరకు ఎన్నికల ప్రధానాధికారి ఫిర్యాదు చేస్తూ ఎన్నికల సంఘానికి లేఖ రాసారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓట్లను కొనుగోలు చేస్తుందని ఆరోపించారు. అందుకోసం రూ.30కోట్ల రూపా యలను సిద్ధం చేసిందన్నారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అకౌంట్‌ను ఫ్రీజ్ చేయకుంటే కోట్లాది రూపాయలు ఓట్ల కొనుగోలుకు ఉపయోగిస్తార న్నారు. కెనరా బ్యాంక్‌లోని బిఆర్ఎస్ అధికార ఖాతా నుంచి 34 మంది ఎన్నికల ఇంచార్జులకు నగదు బదిలీ జరిగిందని ఆరోపించారు. బ్యాంకు



అకౌంట్‌ల వివరాలను ఎన్నికల సంఘానికి రాసిన లేఖతో జతపరిచినట్లు తెలిపారు. దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని, బిఆర్ఎస్ అకౌంట్‌ను ఫ్రీజ్ చేయాలన్నారు.

# కారుణ్య మృతిపై న్యాయవిచారణ జరిపించాలి

## భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్

**చర్ల, ప్రభాతవార్త :** మారుతీ నర్సింగ్ కాలేజీ విద్యార్థిని పడిగపల్లి కారుణ్య మృతిపై న్యాయ విచారణ జరిపించి అందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మావోయిస్టు భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ (బీకే -ఏఎస్ఆర్) కార్యదర్శి ఆజాద్ ఆదివారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. కారుణ్య మృతికి పూర్తి బాధ్యత డా. ఎస్. ఎల్. కాంతారావునే వహిం చాలని, కాలేజీలో అసలు ఏం జరిగింది అన్న విషయాన్ని గోప్యంగా ఉంచి ఆడపిల్ల ప్రాణం తీసేందుకు కాలేజీ యాజమాన్యం పూర్తి బాధ్యత వహిం చాలన్నారు.

కాలేజీలో చదువుతున్న విద్యార్థుల బలన్మరణాలు కొత్తేమి కాదని, గతంలో ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన అమన్ అనే విద్యార్థి ఇలాగే చని పోయాడని, ఆ విద్యార్థి మరణానికి అనారోగ్యమే కారణమని, కుటుంబ సభ్యులను బెదిరించి విషయం బయటకు రాకుండా చేశారన్నారు. దుమ్ముగూడెం మండలానికి చెందిన ఓ గిరిజన విద్యార్థిని కాలేజీలో జీఎన్ఎం చదువుతూ మరుసటి రోజే ఇంటికి వచ్చి ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని, ఆ విద్యార్థి మరణానికి కారణాలు ఏంటో నేటికి తెలియదని ఆరోపించారు. మహబూబాబాద్‌కు చెందిన ఒక విద్యార్థి బీఎస్సీ నర్సింగ్ చదువుతూ ఇంటికి వెళ్ళి చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయారని, ఇలా పరోక్షంగా, ప్రత్యక్షంగా ఎందరో పేద విద్యార్థుల మృతికి కారణం అవుతుంది మారుతీ నర్సింగ్ కాలేజీ. వీటన్నింటికి కాలేజీ మేనేజ్‌మెంట్ అయిన డా. ఎస్. ఎల్. కాంతారావు పూర్తి బాధ్యత వహించాలని అన్నారు.

భద్రాచలం ఏజెన్సీలో గిరిజనులపై ఆధిపత్యం చేలాయిస్తూ అధికారులను, ప్రభుత్వాలను మేనేజ్ చేస్తూ నర్సింగ్ విద్యార్థుల పేరుతో వ్యాపారం చేస్తున్న యాజమాన్యంపై ఇప్పటి వరకు ఎలాంటి కేసులు నమోదు కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని, ఇప్పటి వరకు జరిగినా విద్యార్థుల ఆత్మహత్యల వెనుక కారణాలు ఎంటో ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించి నిజాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కాలేజీలో పిల్లలకు సరైన వసతులు, నాణ్యమైన విద్య భోజనం అందడం లేదని విద్యార్థి సంఘాలతో పాటు ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, కులసంఘాలు ఆరోపిస్తు న్నాయి. వారిని సామ దాన భేద దండోపాయాలతో ఈ ఆరోపణలను కొట్టి పారేస్తూ వ్యవస్థలను మానేజ్ చేయడం మారుతీ నర్సింగ్ కాలేజీ మేనేజ్‌మెంట్‌కు వెన్నతో పెట్టిన విద్యగా మారింది. కళాశాలలో చదువుతున్న విద్యార్థినుల నుంచి ఫీజులు కట్టిం చుకుని, అట్టి రశీదులు ఇవ్వకుండా కట్టిన ఫీజు కట్టలేదని అబద్దాలు ఆడుతూ తిరిగి డబ్బులు చెల్లించాలని తల్లిదండ్రుల నుంచి అనేకసార్లు ఆరో పణలు వచ్చాయన్నారు. పేద విద్యార్థుల పట్ల, తల్లిదండ్రుల పట్ల కాలేజీ యాజమాన్యం అమర్యాదగా ప్రవర్తిస్తూ ఇష్టానుసారంగా దుర్భలాడుతున్నారని ఆరోపించారు.

కాలేజీలో చదువు పూర్తి అయిన తరువాత సర్టిఫికేట్‌లు ఇవ్వ డానికి రూ.5వేల నుంచి రూ.10వేల వరకు అక్రమ వసూలు చేస్తున్నారని, పేద విద్యార్థులు అట్టి డబ్బులు కట్టలేక మనస్తాపానికి గురైన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు.

# కేన్స్ ఫిలిమ్ ఫెస్టివల్‌లో భారతీయ మహిళల ఘనత

**ప్యారిస్,మే 26:** ఫ్రాన్స్ వేదికగా జరి గిన ప్రతి ష్టాత్మక 77వ కేన్స్ ఫిలిమ్ ఫెస్టివల్‌లో భార తీయ మహిళలు సత్తా చాటిన విష యం తెలిసిందే. ఈ ఫిలిం ఫెస్టివల్‌లో మలయాళీ చిత్రం ఆల్ వీ ఇమా జిన్ యాజ్‌లైట్ ప్రతి ష్టా త్మక గ్రాండ్‌ప్రిక్స్ అవార్డును గెలుచు కుంది. భారతీయ నటి అనసూయ సేన్‌గుప్తా ఉత్తమనటి అవారునడ సాధించారు. కేన్స్‌లో ఈ అవార్డు గెలిచిన తొలి భారతీయురాలిగా అరుదైన ఘనత సాధించింది. ఈ చిత్ర వేడుకల్లో భారతీయ మహిళలు సత్తాచాటడంతో కాంగ్రెస్ అగ్రనేతరాహుల్‌గాంధీ వీరిపై ప్రశంసలు కురిపించారు. 77వ కేన్స్ ఫిలిమ్ ఫెస్టివల్‌లో మెరిసిన భారతీయ తారలు ప్రతిష్టాత్మక కేన్స్ ఫిలిమ్ ఫెస్టివల్‌లోగ్రాండ్‌ప్రిక్స్ అవార్డును గెలుచు కున్నందుకు పాయల్ కపాడియాకు అలాగే ఆల్ వి ఇమాజిన్ యాజ్‌లైట్ టీమ్ మొత్తానికి అభినందనలు. దిషేమ్‌లెస్ అనే చిత్రంలో నటనకుగాను అన్ సర్టెయిన్ రిగార్డ్ కేటగిరీలో ఉత్తమనటిగా అవార్డు గెలుచుకున్న అనసూయ సేన్‌గుప్తాకు అభినందనలు ఈ మహిళలు చరిత్ర లిఖించి మొత్తం భారతీయ చిత్రపరిశ్రమకి ఆదర్శంగా నిలుస్తున్నారు.



# నిర్లక్ష్యపు మూల్యాంకనంతో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలి

## ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఇంటర్ బోర్డు పర్యవేక్షణ లోపం కారణంగా నష్టపోయిన విద్యార్థులకి న్యాయ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. నిర్లక్ష్యపు మూల్యాంకనానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు డిమాండ్ చేశారు. ఒక విద్యార్థికి లాంగ్వేజ్ సబ్జెక్టులో మొదట 21 మార్కులు వచ్చి ఫెయిల్ అయితే రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోగా.. 91 మార్కులు వచ్చాయని వారు గుర్తు చేశారు.

మరో కామర్స్ విద్యార్థి ఆన్‌లైన్‌లో పేపర్ డౌన్‌లోడ్ చేసుకుంటే తొలిసారి 77 మార్కులు వచ్చిన విద్యార్థికి మొదట 97 మార్కులు వేసి మళ్లీ 77 మార్కులు మార్చినట్టు పేపర్‌లో వచ్చిందని ఇలాంటి వాటిని జరగకుండా చూడాలన్నారు. ఇంటర్ బోర్డు వైఫల్యం కారణంగా నిర్లక్ష్యంగా ప్రశ్నాపత్రాలు మూల్యాంకనం చేయడం ద్వారా నష్టపోయిన విద్యార్థులకు ఎటువంటి రుసుం లేకుండా రీవెరిఫికేషన్‌ను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# వానకాలం నుండి రూ.7,500 రైతు భరోసా

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** వచ్చే నెలలో ప్రారంభమయ్యే వానాకాలం సీజను నుండి రైతు భరోసాను అమలు చేయాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల్లో భాగంగా ఎకరానికి 7,500 రూపాయలు చొప్పున రైతులకు పెట్టుబడి సాయంగా ఇవ్వనుంది.

మరోపక్క రైతు బంధు పథకం అమలు విషయంలో తెలంగాణ సర్కార్ ఇంకో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే రైతు బంధులో సీలింగ్ మొదలు పెట్టిన ప్రభుత్వం రైతు భరోసా పథకంలో రాష్ట్రంలో 7 శాతం రైతులకు ఈ పథకాన్ని కట్ చేసేందుకు సిద్ధ మవుతున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ ఏడు శాతంలో పాడుబడ్డ, సాగు చేయని భూములు, ట్యాక్స్ పేయర్లు, పొలిటికల్ లీడర్లకు సంబంధించిన భూములు ఉన్నట్లు సమాచారం. వీరి భూములకు రైతు బంధు నిలిపివేసేందుకు ఇటీల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సైతం ఆమోదం తెలిపినట్లు వెల్లడైంది.

# మహేశ్వర్‌రెడ్డి.. లీడర్ కావాలనే కోరికతో నిజాలు దాస్తావా?

## పౌర సరఫరాల అప్పులకు కేంద్రమే కారణం: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరబాద్, మే 26, ప్రభాతవార్త:** లీడర్ కావాలని కోరికతో నిజాలను మహే శ్వర్‌రెడ్డి నిజాలను దాస్తావా? నీకు ఇంత బుద్ధి వచ్చిందా ? పేపర్లో వస్తేచాలు అని ఏదైనా మాట్లాడుతావా? అంటూ ఎమ్మెల్సీ, నిజామాబాద్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. గాంధీభవన్‌లో ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలలో ఉచిత విద్యుత్ ఇస్తున్నారా అని ప్రశ్నించారు.

మిల్లర్ల విషయంలో ఇప్పటికే మార్పులు తెచ్చామని వారి అక్రమాలకు చెక్ పెట్టామని ఆయన తెలిపారు. సివిల్ సప్లయ్ అప్పుల్లోకి పోవడనికి కేంద్రప్రభుత్వం కారణం కాదా అని మహేశ్వర్‌రెడ్డిని ప్రశ్నించారు.

ఎక్కువ మాట్లాడితే పెద్దలీడర్ కారు వాస్తవాలు మాట్లాడు అని ఆయన అన్నారు. మిల్లర్లు చేసిన తప్పుకు ప్రభుత్వంను బద్నాం చేయడం తగదు అని ఆయన అన్నారు. మేం ఐదునెలలో రుణమాఫి చేస్తున్నాం కేసిఆర్ఐదేండ్లు తీసుకున్నాడని జీవన్ అపహాస్యం చేశారు.

# పార్లమెంటు ఎన్నికలకు సిట్టింగ్ ఎంపిల విముఖత

## ఎన్నికల్లో పోటీచేయకూడదని 78 ఎంపిలు దూరం

## మాజీ ప్రధాని థెరిస్సామే కూడా అదే బాటలో...

## సవాళ్లతో రిషిసునక్ ఎదురీత

**లండన్, మే 26:** బ్రిటన్‌పార్లమెంటుకు వచ్చేనెల 4వ తేదీ ఎన్నికలు ప్రకటించినతర్వాత అధికార కన్సర్వేటివ్స్‌లో రాజీనామాలు పెరిగిపోయాయి. ఇప్పటివరకూ 78 మంది కన్సర్వేటివ్‌ప్రజాప్రతినిధులు ఎన్నికల్లో పోటీచేసేందుకు నిరాసక్తత చూపడంతోపాటు ఉన్నపదవులకు రాజీ నామాలు చేస్తున్నారు. రిషిసునక్ ఎన్నికల తేదీలు ప్రకటించినప్పటినుంచి ప్రతి మొదటిశనివారం తనకు అత్యంత సన్నిహితంగా ఉన్న సలహాదారులుతో భేటీ అవుతున్నారు. ఎలాంటిప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఆరోజు మొత్తం సలహాదారులతోనే భేటీ అవుతున్నట్లు తేలింది. 44ఏళ్ల భారతీయ సంతతికి చెందిన రిషిసునక్ ప్రైవేటు సమయం కూడా తన సలహాదారులు, కుటుంబంతోనే గడుపుతున్నారు. మరోపక్క పార్లమెంటుకు చెందిన సీనియర్ సభ్యులు మొత్తం మూకుమ్మడిగా బయటికెళ్లిపోతున్నారు. ఈసారి ఎన్నికల్లో లేబర్‌పార్టీ విజయం ఖాయం అన్న సర్వేలు వెల్లడి అవుతున్న క్రమంలో రిషిసునక్‌కు రెండోసారి ఎన్ని కయి తన పట్టునిరూపించుకోవాల్సిన అనివార్య పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తాజాగా కేబినెట్‌మంత్రులు మిచేల్ గోవ్, ఆండ్రియా లీడ్‌సమ్‌లు కూడా ఎన్నికల్లో పోటీకి తమ విముఖతను ప్రకటించారు. ఈసారి జరిగే ఎన్నికల్లో మళ్లీ ఎన్నికయ్యేందుకు విముఖత చూపిస్తు న్నారు. మిచేల్ సామాజిక మీడియాలో విడుదలచేసిన తన లేఖలో దేశవ్యాప్తంగా కన్సర్వేటివ్స్‌కు ఈసారి గట్టి ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయని అభిప్రాయ పడ్డారు. అన్ని కోణాలనుంచి మననంచేసుకున్న తర్వాత రానున్న ఎన్నికల్లో కన్సర్వేటివ్ అభ్యర్థిగా నిలబడ కూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. లీడ్‌సమ్‌కూడా ఇదే అభిప్రా యంతో ఉన్నారు. గోవ్, లీడ్‌సమ్ లతో పాటు మాజీ ప్రధాని థెరిస్సామే కూడా అదే దారిలో ఉన్నారు. మాజీ రక్షణ మంత్రి బెన్ వాలెస్ ఇప్పటికే కీలక రాజకీయాల నుంచి తాను వైదొలగాలనుకుం టున్నట్లు ప్రకటిం చారు. కన్సర్వేటివ్స్ పరిస్థితిపై లేబర్ పార్టీ ఎంపి స్టెల్లా క్రీజీ మాట్లాడుతూ బ్రిటన్‌కు ఇప్పటికే విభిన్నప్ర భుత్వం రావాలని కోరుకుంటున్నారని చెపుతూ సునక్‌కు విశ్రాంతిరోజు అవసరమేనని ఎద్దేవాచేసారు. అయితే సునక్ ఈ విమర్శలు కొట్టిపారేసారు. తాను ఉత్తర ఇంగ్లండ్ నియోజకవర్గం ప్రచార చర్చల్లో ఉన్నామని అన్నారు. కన్సర్వేటివ్‌మంత్రి బిమ్ అఫోలామి మాట్లా డుతూ సునక్‌ప్రచారంపై విపక్షం చేస్తున్న ప్రచారాన్ని కొట్టిపారేసారు. ఏది ఏమైనా ఎన్నికలపరంగా అధికార పక్షం ప్రచారంలో కొంత వెనకబడే ఉంది. మరోపక్క విపక్ష లేబర్‌నేతకీర్ స్టార్మర్ విస్తృత ప్రచారంలో మునిగిపోయారు.

కన్సర్వేటివ్స్ ఆర్థికవ్యవస్థకు నష్టం చేసారని, జీవన వ్యయాన్ని పెంచేసారని ఆరోపించారు.



# ప్రహారీ కూలి నలుగురు కార్మికులు మృతి

## నాగర్‌కర్నూల్ జిల్లాలో తీవ్రవిషాదం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 26. ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం ఆకారణంగా కురిసిన వర్షానికి రేకుల షెడ్డు కూలి నలుగురు మృతి చెందడంతో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన తాడూర్ మండలం ఇంద్రకల్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండల కేంద్ర శివారులో అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో బెల్లె మల్లేష్ వ్యవసాయ పొలంలో డైరీ షెడ్డును నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో సాయంత్రం భారీగా ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో గాలికి రేకులు ఎగిరి పడటంతో నిర్మాణంలో ఉన్న గోడ కూలింది. వర్షం వస్తున్న తరుణంలో ఆ గోడ చాటుకు నిలబడి ఉన్న 8 మందిలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందాడు. తాడూర్ మండల కేంద్రానికి చెందిన షెడ్డు యజమాని రైతు బెల్లె మల్లేష్ (38), ఆయన కుమార్తె బెల్లె అనూష (10), పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన కూలీలు సల్వాజీ రాములు (35) అతని భార్య సల్వాజి చెన్నమ్మ (34)అక్కడికక్కడే మృతి చెందారు. బెల్లె రాజు (14), బిల్లె మల్లేష్ భార్య పార్వతమ్మ, మేస్త్రీలు చిన్న నాగులు, కుర్మయ్యలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో చిన్న నాగులు పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురిని నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈదురుగాలులకు గోడ కూలి నలుగురు మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషచాయలు అలుముకున్నాయి.

**పిడుగుపాటుకు ఇద్దరు మృత్యువాత**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 26, ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వృక్షాలు నేలకొరి గాయి. పలువార్డుల్లో రేకుల షెడ్లు నేలమట్ట మయ్యాయి. పలు కాలనీలు రాత్రి 10గంటల వరకు అంధకారంలో ఉండిపోయాయి. బిజినే పల్లి మండలం నందివడ్డెమాన్ గ్రామంలో పిడుగుపాటుకు గోపాల్‌రెడ్డి (45) మృతి చెందాడు. అదేవిధంగా తెలకపల్లి మండల కేంద్రంలో పిడుగుపాటుకు లక్ష్మణ్(13) మృత్యువాత పడ్డారు.



## మాస్ ప్రేక్షకులను మెప్పించే చిత్రం

# 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'

### - ప్రముఖ నటి అంజలితో ఇంటర్వ్యూ

**ట్రైలర్ చాలా బాగుంది. మీ పాత్ర మాస్‌గా, కొత్తగా ఉంది?**

థాంక్యూ అండీ. ఈ పాత్ర చేయడం నాక్కూడా కొత్తగా ఉంది. ఇలాంటి పాత్ర చేయడం, ఈ తరహా సంభాషణలు నా నోటినుంచి రావడం ఇదే మొదటిసారి. అసలు ఈ సంభాషణలు నిజంగా సినిమాలో ఉంచుతారా అనుకున్నాను. చిత్రీకరణ, డబ్బింగ్ సమయంలో కొత్త అనుభూతిని పొందాను.

**ఈ సినిమాలో మీరు రత్నమాల పాత్ర చేయడానికి అంగీకరించడానికి ప్రధాన కారణం?**

పాత్రను మలిచిన తీరు చాలా బాగుంటుంది. కృష్ణ చైతన్య మొదటిసారి కలిసి ఈ కథ చెప్పినప్పుడు.. ఈ పాత్రకు నన్ను ఎంపిక చేయడానికి కారణం ఏంటని అడిగాను. చతన్యకృష్ణ ఏమన్నారంటే.. నాకు అద్భుతంగా నటించే నటి కావాలి. అందుకే మీ దగ్గరకు వచ్చాను, మీరు ఈ పాత్రకు న్యాయం చేయగలరు అన్నారు. ఆయన ఏ నమ్మకంతో చెప్పారో తెలియదుకానీ.. ఇంత మంచిపాత్ర పోషించినందుకు సంతోషంగా ఉంది.

**ఈ సినిమాలో విశ్వక్‌సేన్ పాత్రతో మీ బంధం ఎలా ఉండబోతుంది?**

మా పాత్రల బంధం స్వీగా ఉంటుంది. మా పాత్రల పేర్లు కూడా ఒకేలా ఉంటాయి. ఆయన రత్నాకర్, నేను రత్నమాల. ఇద్దరినీ రత్న అని పిలుస్తారు. నా ఆహార్యం, నేను పలికే సంభాషణలు కొత్తగా ఉంటాయి. మనసులో ఏది అనుకుంటే అది బయటకు చెప్పే పాత్ర. రత్నమాల నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్ర అవుతుంది.

**రామ్‌చరణ్‌గారితో 'గేమ్ ఛేంజర్' చేయడం ఎలా ఉంది?**

రామ్‌చరణ్‌గురించి ఎప్పటికే చాలాసందర్భాల్లో చెప్పాను. పాత్ర కోసం నూటికి నూరుశాతం న్యాయం చేయడానికి పరితపిస్తారు. ఆయన తన పాత్ర విషయంలోనే కాకుండా.. సినామాలోని ఇతర పాత్రధారులకు కూడా అంతే సహకారం అందిస్తారు.

**విశ్వక్‌సేన్ గురించి?**

విశ్వక్ నాకు ముందునుంచి మంచి స్నేహితుడు. అందుకే మామధ్య సెట్‌లో మంచి సమన్వయం ఉంటుంది. ఒకరి గురించి ఒకరికి బాగా తెలుసు కాబట్టి.. ఎటువంటి సన్నివేశాల్లోనూ మేము నటించడానికి ఇబ్బంది పడలేదు.

**దర్శకుడు కృష్ణ చైతన్య గురించి?**

మాకు ఏం చెప్పారో అదేతీశారు. దర్శకుడు ఏం ఆలోచించాడో.. దానిని అలాగే తెరమీదకు తీసుకురావడం అనేది చాలా మంచి లక్షణం. కృష్ణ చైతన్య ఏదైతే రాసుకున్నారో.. దానిని ఇంకా మెరుగ్గా తరమీదకు తీసుకొచ్చారు.

**నిర్మాత గురించి?**

వరుస విజయవంతమైన చిత్రాలను అందిస్తున్న సినతార లాంటి సంస్థలో పనిచేయడం సంతోహంగా ఉంది. క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడరు. అలాంటి నిర్మాణ సంస్థ తోడుకావడంవల్లే.. ఈ సినామా స్థాయి మరింత పెరిగింది.

## 31న రానున్న

# 'భజే వాయువేగం'



'భజే వాయువేగం' సినిమా నా కెరీర్‌లో బలమైన ముందుడుగు పడుతుంది.ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో కార్తీకేయ ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ మూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్టర్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా 'భజే వాయు వేగం' ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్‌కీలక పాత్రను పోషిస్తున్నాడు. ఎమోషన్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి.కో ప్రోడ్రూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 31న 'భజేవాయువేగం' సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ధీరజ్ మొగలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థఈ చిత్రాన్ని దేశ వ్యాప్తంగా విడుదల చేస్తోంది. ఈ రోజు భజే వాయువేగం ట్రైలర్‌ను హైదరాబాద్ ఐమాక్స్‌లో ఘనంగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూవీ కాన్సెప్టర్స్ చైతన్య మాట్లాడుతూ, మా భజే యవాయవేగం సినిమా ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. మీ దగ్గరి నుండి రివ్యూస్ వస్తాయని ఆశిస్తున్నాను థ్యాంక్స్ అన్నారు. డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ భజే వాయువేగం మంచి ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్,ఒక కామన్‌మెన్ అసాధారణ సమస్యలో ఇరుక్కుంటే అందులో నుంచి ఎలా బయటపడ్డాడు అనేది అన్ని ఎమోషన్స్ కలిపి ఇంట్రస్టింగ్ స్క్రీన్‌ప్లే చూపిస్తున్నామని అన్నారు.డైలాగ్ రైటర్ మధు శ్రీనివాస్ మాట్లాడుతూ, భజే వాయువేగం ట్రైలర్ చూస్తే మీరంతా ఈ సినిమా క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ అనుకుంటారు. ఇది అసాధారణమైనక్రైమ్ బ్యాక్‌గ్రౌండ్‌లో నడిచే యాక్షన్ ప్యాకేజీ ఈ సినిమా. దీనిలోనేను పార్ట్ అయినందుకు హ్యాపీగా ఉంది.హీరోకార్తికేయ, దర్శకుడు ప్రశాంత్‌కు థ్యాంక్స్ చేపుతున్నాన్నారు.

హీరోయిన్ ఐశ్వర్యమీనన్ మాట్లాడుతూ, భజే వాయువేగం సినిమా ట్రైలర్ నచ్చిందనే అనుకుంటున్నాను. భజేవాయువేగం సినిమా తప్పక చూడండి అన్నారు. హీరో కార్తిఏయ మాట్లాడుతూ, నేను ఇప్పటి దాకా చేసిన సినిమాల్లో కథ విన్నప్పటి నుంచి ఎప్పుడు రిలీజ్ అవుతుందనే ఎక్కువ ఎదురు చూసిన సినిమా ఇది. ఈ మూవీ టీజర్ రిలీజ్‌చేసిన మెగాస్టార్ చిరంజీవి చాలా థ్యాంక్స్ అని అన్నారు.

# 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ట్రైలర్ రిలీజ్

కథలు, పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ సినిమా సినిమాకీ తన స్థాయిని పెంచుకుంటూ పోతున్న మాస్ కా దాస్ విశ్వక్‌సేన్.. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' అనే మరో వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను అలరించాడానికి వస్తున్నాడు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి కృష్ణచైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. నేహాశెట్టి కథానాయిక. భారీ అంచనాలతో మే 31న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమా ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం మే 25న హైదరాబాద్‌లో జరిగింది. ఈ చిత్రం ఘనవిజయం సాధించడమే కాకుండా తన కెరీర్‌లో ఉత్తమ చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందని సినిమాపట్ల తనకున్న నమ్మకాన్ని అభిమానులతో పంచుకున్నారు విశ్వక్‌సేన్. 'లంకల రత్నం' అనే పాత్రలో విశ్వక్‌సేన్ కనిపిస్తున్నారు. ఈ పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుంది అనడంలో సందేహంలేదు. ఆకట్టుకునే పోరాట సన్నివేశాలు, బలమైన భావోద్వేగాలతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగాసాగింది. సాంకేతికంగా ఈ సినిమా ఉన్నతంగా ఉండబోతోంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ అనిత్ మదాడి కెమెరా పనితనం కట్టిపడేసింది. ప్రముఖ సంగీత దర్శకుడు యువన్ శంకర్ రాజా కూడా తనదైన నేపథ్య సంగీతంతో ఆటకట్టుకున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో రూపొందుతోన్న ఈ చిత్రానికి వెంకట్ ఉప్పుటూరి, గోపిచంద్ ఇన్నుమూరి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.



## నాలోని కొత్తకోణాన్ని ఆవిష్కరించిన చిత్రం

# 'లవ్, మౌళి': నవదీప్




సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ సరికొత్త అవతార్‌లో నవదీప్‌గా 2.0గా కనిపించబోతున్న చిత్రం లవ్, మౌళి. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలు, ప్రమోషన్ కంటెంట్‌లో అందరిలోనూ సినిమా చూడాలనే ఆసక్తిని పెంచిఆయి. ఈ విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. ఈ చిత్రాన్ని నైరా క్రియేషన్స్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి నిర్మాణ పనులు టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నీషియన్స్‌కి అడ్డాగా మారిన సిస్పేస్ బాధ్యతలు తీసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ రువారు 'ఎ' సర్టిఫికెట్ అందజేశారు. ఈ చిత్రాన్ని జూన్ 7న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఈసందర్భంగా హీరో నవదీప్ మాట్లాడుతూ అన్ని లాంగ్వేజెస్‌లో రకరకాల కొత్త కంటెంట్‌తో సినిమాలు వస్తున్నాయి. అదే కోవలో తెలుగులో రాబోతున్న వైవిధ్యమైన సినిమా ఇది. చిరపుంజి, మేఘాలయలోని అందమైన ప్రదేశాల్లో షూట్ చేసిన చిత్రమిది. ఈ కథ విన్నప్పుడు అక్కడే చేయాలని అనిపించింది. మంచి బ్యూటిఫుల్ సినిమా తీశామనే నమ్మకం కలిగింది. ఈ పర్సనల్ లైఫ్‌లో నా ప్రమేకథలు, నా లవ్ స్టోరీల్లో ఉన్న పాయింట్‌ను టచ్ చేశాం. ఈ 20 ఏళ్ల కెరీర్ తరువాత నాలో వున్న కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తూ చేసిన సినిమా ఇది అన్నారు. దర్శకుడు అవనీంద్ర మాట్లాడుతూ ఇందులో నేటి యువత రానికి కావాల్సిన అంశాలున్నాయి. ప్రేమలో వున్న వారి రిలేషన్స్ ఎలా ఉన్నాయి, నేటి యువతరం ప్రేమించి పెళ్లి చేసుకున్న బ్రేకప్‌లు అవుతున్నాయి. కాంప్రమైజ్ అయితే తప్ప రిలేషన్స్ నిలబడవా? అనే ప్రశ్నకు నాకు దొరికిన పరిష్కారాన్ని కూడా ఈ చిత్రంలో చూపెడెతున్నాం. ఈ సినిమా కోసం నవదీప్ చాలా కష్టపడ్డాడలు. ఆయనకు అందుకు తగిన ప్రతిఫలం లభిస్తుందనే నమ్మకం ఉందన్నారు. ఈ చిత్రం నటీనటులు: నవదీప్, పంఖురి గిద్వానీ, భావన సాగి, మిర్చి హేమంత్, మిర్చి కిరణ్ తదిరులు. రచన, దర్శకత్వం, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్: అవనీంద్ర. సంగీతం: గోవింద్ వసంత.

# 'పరాక్రమం' టీజర్ విడుదల



బిఎస్‌కె మెయిన్ స్ట్రీమ్ పతాకంపై బండి సరోజ్‌కుమార్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'పరాక్రమం'. శృతిసమన్వి, నాగలక్ష్మి, మోహన్ సేనాపతి, నిఖిల్ గోపు, అనిల్‌కుమార్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఆదివారం 'పరాక్రమం' సినిమా టీజర్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ కా దాస్ విశ్వక్‌సేన్, దర్శకులు బుచ్చిబాబు, జ్ఞానసాగర్ ద్వారక, నిర్మాత ఎస్‌కెఎన్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు బండి సరోజ్‌కుమార్ మాట్లాడుతూ.. నేను 2004లో జూనియర్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీకి వచ్చాను. చాలా మంది డైరెక్టర్స్‌కు ఆడిషన్స్ ఇచ్చాను. వారికి నా యాక్టింగ్ అర్థం కాలేదు. నువ్వేంటి మాట్లాడినట్లు డైలాగ్స్ చెబుతున్నావ్ అనేవారు. నాకు ఇక్కడ సూట్ కాదని అర్థమైంది. నా యాక్టింగ్ తెలిసిన డైరెక్టర్ నేనే కావాలి అనుకుని దర్శకుడిగా మారాను. నేను దర్శకుడిగా రెండు తమిళ చిత్రాలు, ఒక తెలుగు సినిమా చేశారు. అవి మూడు డిజాస్టర్స్ అయ్యాయి. దాంతో నేనే నటించాలని డిసైడ్ అయ్యి నిర్బంధం, నిర్బంధం-2, మాంగళ్యం సినిమాలు చేశాను. కల నాది వెల మీది కాన్సెప్ట్‌లో యూట్యూబ్‌లో ఆ సినిమాలను ఉంచితే మంచి రెస్పాన్స్ వచ్చింది. వారందరి సపోర్ట్‌తో, ఎంకరేజ్‌మెంట్‌తో 'పరాక్రమం' సినిమా చేశాను. నాకు ఇండస్ట్రీలో నచ్చిన ముగ్గురు వ్యక్తులు ఎస్‌కెఎన్, బుచ్చిబాబుగారు, విశ్వక్‌సేన్. ఇలాంటి ఇంపార్టెంట్ టైమ్‌లో నాకు సపోర్టుగావచ్చిన విశ్వక్‌కుథ్యాంక్స్ అని అన్నారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ.. నేను యానిమేషన్ ఎడిటింగ్ కోర్సులు చేస్తున్నప్పటి నుంచి మా సర్కిల్‌లో సరోజ్‌కుమార్ పేరు వింటున్నా. సరోజ్‌కుమార్ తనదైన ఒక మూవీ వరల్డ్ క్రియేట్ చేసుకున్నారు. ఆయనకు పరాక్రమం పెద్ద విజయాన్ని ఇవ్వాలని, ఆయన ఎదగాలని కోరుకునే వ్యక్తుల్లో నేను ఒకరిని అన్నారు.

దర్శకుడు బుచ్చిబాబు మాట్లాడుతూ.. బండి సరోజ్‌కుమార్ కల్ట్ మ్యాన్. పరాక్రమం పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు.

దర్శకుడు జ్ఞానసాగర్ ద్వారక మాట్లాడుతూ.. బండి సరోజ్‌కుమార్ అన్న మూవీస్ టైటిల్స్ చాలా బాగుంటాయి. నటుడిగా సరోజ్ పర్‌ఫార్మెన్స్‌తో ఆకట్టుకుంటాడు. సమాజానికి దూరంగా రుషిలా బతుకుతుంటారు ఆయన. పరాక్రమం సినిమా సూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నాని అన్నారు.

నిర్మాత ఎస్‌కెఎన్ మాట్లాడుతూ.. బండి సరోజ్‌కుమార్‌తో నాకున్నది చిన్న పరిచయమే. అయినా ఆయనపై మంచి అభిప్రాయం ఏర్పడింది. సినిమా మీద ప్యాషన్‌ఉన్న వ్యక్తి ఆయన. పరాక్రమం సినిమా చూశాక ప్రతి ఫ్రేమ్‌లో ఆయన హృదయం కనిపించింది. ఈ సినిమాతో బండి సరోజ్‌కుమార్‌కు మంచి గుర్తింపురావాలని కోరుకుంటున్నానని అన్నారు.

# 31న 'హిట్ లిస్ట్'



తమిళ డైరెక్టర్ విక్రమన్ కొడుకు విజయ్ కనిష్క హీరోగా సముద్రఖని, శరత్ కుమార్, గౌతమ్ వాసుదేవ మీనన్, ముఖ్యపాత్రలో నటించిన సినిమా హిట్‌లిస్ట్.సూర్య కతిర్ కాకల్లాలర్, కే. కార్తికేయన్ దర్శకత్వంలో ఆర్.కే. సెల్యూలాయిడ్స్ పై డైరెక్టర్ కె.ఎస్.రవికుమార్ గారు నిర్మిస్తున్న సినిమా. గతంలో ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమా పైన అంచనాలను పెంచగా. నేడు ఈ సినిమా సంబంధించిన టీజర్ వెర్సటైల్ హీరో సూర్య చేతులు మీదుగా లాంచ్ చేశారు.

యాక్షన్,సస్పెన్స్, క్రైమ్ జోనర్‌లో వస్తున్న ఈ టీజర్ ఇటీవల విడుదలై ఆడియన్స్‌ని ఆకట్టుకుంటోంది. కాగా నేడు ఈ సినిమా సంబంధించిన ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ వెడుకలు జరిగాయి.ఈవెంట్‌కి ముఖ్య అతిథులుగా మురళీ మోహన్, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, విచ్చాశారు. వీరితోపాటు నిర్మాత, దర్శకుడు కె.ఎస్.రవికుమార్, హీరో విజయ్ కనిష్క, దర్శకులు సూర్య కతిర్, కాకల్లార్, కే. కార్తికేయన్, తెలుగు రిలీజ్ నిర్మాతలు శ్రీనివాస్‌గౌడ్, బెక్కం రవీంద్ర పాల్గొన్నారు.

మురళీ మోహన్ మాట్లాడుతూ, హీరో విజయ్ కనిష్క నాన్నగారు విక్రమ్‌న్ గారిని ఇనర్ప్రేషన్‌గా తీసుకుని చిన్నప్పటి నుంచి ఇండస్ట్రీలో ఉండి మొదటి సినిమా అయినా చాలా అద్భుతంగా నటించారు. సినిమా ఖచ్చితంగా మన సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు.తెలంగాణ అసెంబ్లీస్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ, నన్న ఈ సినిమా ప్రీ రిలీజ్ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు కె.ఎస్.రవికుమార్ టీంకి నా అభినందనలు తెలుపుతున్నారు. ఈ సినిమా మంచి విజయం అవుతుందని టీమ్ అందరికీ సక్సెస్ అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

నిర్మాత కె.ఎస్. రవికుమార్ మాట్లాడుతూ, నేను ఇండస్ట్రీకి వచ్చిన కొత్తల్లో టెన్‌ఇయర్స్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాను.ఇప్పుడు విజయ్ కనిష్కని నేను లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది.హీరో విజయ్ కనిష్క మాట్లాడుతూ,నాకు తెలుగు సినిమాలంటే చాలా ఇష్టం. కచ్చితంగా ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. ఈ సినిమా సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.నిర్మాత శ్రీనివాస్ గౌడ్,బెక్కం రవీంద్ర మాట్లాడుతూ,మమ్మల్ని సపోర్ట్ చేసి ఆశీర్వదించడానికి వచ్చినందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ సినిమా సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను.నటీనటులు: విజయ్ కనిష్క్, శరత్ కుమార్, సముద్రఖని, గౌతమ్ వాసుదేవ్ మీనన్, మునిష్కాంత్ కింగ్స్‌లే, సితార,స్మృతి వెంటక్, రామచంద్ర రాజు(కెజి ఎఫ్ గరుడ),రామచంద్రన్,ఐశ్వర్య దత్త, అభనక్షత్రం, టెక్నిషియన్స్ : నిర్మాణం : ఆర్.కె. సెల్లు లాయిడ్స్, నిర్మాత : కె.ఎస్.రవికుమర్, ఎడిటర్ : జాన్ అబ్రహం,



## పాన్‌ఇండియా చిత్రంగా

# 'ప్రేమించొద్దు'

శిరిన్ శ్రీరామ్ కేఫ్ బ్యానర్‌పై అనురూప్ రెడ్డి, దేవా మలిశెట్టి,సారిక, మానస ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ప్రేమిచొద్దు' శిరిన్ శ్రీరామ్ దర్శక నిర్మాతనంలో సినిమా రూపొందింది. పాన్ ఇండియా చిత్రంగా 5 భాషల్లో నిర్మించారు. ఈ చిత్రం తెలుగు వెర్షన్‌ని జూన్ 7న విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో శిరీన్ శ్రీరామ్ తనకు సాయి రాజేష్ చేసిన అన్యాయం, తన కథను కాపీ కొట్టి బేబీగా తీయడంపై మరోసారి స్పందించారు. నా ఐడియా కాపీ కొట్టి సాయి రాజేష్ బేబీ అనే సినిమా తీశాడు. సాక్ష్యాలతో సహా సాయిరాజేష్ మీద 'బేబీ లిక్స్' అనే బుక్ అందుబాటులోకి తెచ్చాను అన్నారు 'ప్రేమించొద్దు' దర్శకుడు శిరిన్‌శ్రీరామ్ శిరిన్ శ్రీరామ్ మాట్లాడుతూ, పోలీసులు,కోర్టు, మీడియా వల్ల న్యాయం జరుగు తుందని నమ్ముతాం. 2012నుంచి నాకు శిరిన్‌తో పరిచయం.జూన్ 7న ప్రేమించొద్దు రాబోతోంది. శిరీన్‌డ్రీమ్‌ను సాయి రాజేష్ నాశనం చేశాడు. మీడియానే న్యాయం చేయాలి అనిఅన్నారు.

లాయర్ నిఖిలేష్ తొగరి మాట్లాడుతూ, ఫేస్‌బుక్ ద్వారా శిరిన్ పరిచయం ఆయన తీసిన షార్ట్ ఫిల్మ్ చూశాను. ఒకసారి ఫోన్ చేసి బేబీ కాపీ గురించి చెప్పాడు. సాక్ష్యం ఎలా పట్టుకొస్తావ్ అని అడిగితే. ప్రతీ దాన్ని డేట్స్‌తోసహా భద్రపర్చుకున్నారు. ఇవన్నీ చూసి షాక్ అయ్యాను.శిరీన్ తన ప్రమోషన్స్‌లో తాను ఉంటే ఛాంబర్లు లేఖలు రాస్తున్నారట. అందుకే మీడియాముందుకు వచ్చి సాక్ష్యాలను బుక్ రూపంలో తీసుకొచ్చి అందరికీ చూపిస్తున్నాడు.

# అమ్మకి సివిల్స్ బహుమతి !

భార్యాభర్తలిద్దరూ కష్టపడితే కానీ పిల్లల కడుపు నింపలేని పరిస్థితి! అయినా కడుపున పుట్టిన వారి కోసం పెద్ద కలలే కన్నారా దంపతులు. పైసా పైసా కూడగట్టి, ఒంటి మీదున్న కాస్త బంగాన్నీ తాకట్టు పెట్టి చదివించారు. ఆ కష్టం తెలుసు కనుకే ఆ అమ్మాయి బంగారాన్ని మించిన విజయాన్ని సాధించి, అమ్మానాన్నల కళ్లల్లో ఆనందానినన నింపింది. సివిల్స్ విజేత స్వాతి మోహన్ రాథోడ్ గూర్చి తెలుసుకుందాం...



మా పరిస్థితి మీకొద్దంటే బాగా చదువుకోవాలి చిన్నప్పట్నుంచీ అమ్మ చెప్పే ఈ మాటలు వింటూ పెరిగింది స్వాతి. తననీ, తన ముగ్గురు తోబుట్టువులనీ పెంచడానికి తల్లిదండ్రులు ఎంత కష్టపడ్డారో కళ్లారా చూసిందామె. అమ్మానాన్నలిద్దరూ కూరగాయలు అమ్మితేగానీ ఇల్లు గడిచేది కాదు. అయినా తమ పరిస్థితి పిల్లలకు రావొద్దని వారిని బాగా చదివించాలనుకున్నారు. ముంబయిలోని ప్రభుత్వ పాఠశాలలోనే ఇంటర్ వరకూ చదివించారు. కానీ, ఆ మహానగరంలో ఖర్చులు భరించడం ఆ కుటుంబానికి భారంగా తోయడంతో సోలాపూర్‌కి మాకం మార్చారు. అక్కడే జాగ్రఫీలో డిగ్రీ, పిజి పూర్తిచేసింది స్వాతి. నిజానికి ఆ సమయంలో పిల్లల పోషణ, వారి చదువులు ఆ కుటుంబానికి పెద్ద భారమే. అయినా వెనకాడలేదు వాళ్లమ్మ. తన మెడలోని బంగారాన్ని అమ్మి మరీ, స్వాతిని చదువుకునేలా ప్రోత్సహించింది. అందుకే అమ్మ త్యాగానికి తగిన ఫలితం దక్కేలా చేయాలనుకుంది స్వాతి. సివిల్స్ కల నెరవేర్చుకుని ఆ విజయాన్ని ఆమెకు బహుమతిగా ఇవ్వాలనుకుంది. కష్టపడి చదివింది. కానీ వరుస వైఫల్యాలు వెక్కిరించాయి. ఒకటీ రెండూ కాదు ఏకంగా ఐదుసార్లు విఫలమైంది. ఈ సారి ఎలాగైనా సాధించాలని పట్టుదలగా రేయింబవళ్ళు కష్టపడింది. చివరికి తన శ్రమ ఫలించి, 492వ ర్యాంకు సాధించింది. ఫలితాలు చూడగానే స్వాతి కళ్లలో కన్నీళ్లాగలేదు. తల్లిదండ్రుల కష్టానికి తగిన ప్రయోజనం చేకూర్చానన్న ఆనందం ఆమెది. విధులను బాధ్యతగా నిర్వర్తించడమే కాదు. అమ్మానాన్నలకు బాగా చూసుకోవడం, తనలాంటి ఆడపిల్లలకు సాయం చేయడం.. తన ముందున్న లక్ష్యాలంటోంది. కలలు ఎవరైనా కనొచ్చు. దానికి ధనిక, పేద తేడా లేదు. అయితే వాటిని సాధించుకోవడానికి ధైర్యంగా పోరాడగలగాలి. అదే మనల్ని విజేతల్ని



# పర్యావరణ పరిరక్షణలో విద్యుత్ తగ్గించటానికి..

**క్యాజువల్ ఫ్రైడ్ గురించి మనకు తెలిసిందే! కొన్ని కార్పొరేటర్ సంస్థలు తమ ఉద్యోగులకు ప్రతి శుక్రవారం క్యాజువలన దుస్తులు ధరించే వెసులుబాటు కల్పిస్తాయి. మరి 'డబ్ల్యూఎహెచ్ మండేస్' గురించి మీకు తెలుసా? ప్రతి సోమవారం ఇస్త్రీ లేని దుస్తులు ధరించడం ఈ రోజు ముఖ్యోద్దేశం. ప్రముఖ పరిశోధన సంస్థ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్)' తాజాగా ఈ కార్యక్రమానికి నాంది పలికింది.** తమ ఉద్యోగులు ప్రతి సోమవారం ఇస్త్రీ చేయని ముడతల దుస్తులతోనే ఆఫీస్‌కి రావాలని కోరుతోంది. ఇదంతా ఎందుకనేగా మీ సందేహం? పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యుత్ వినియోగాన్ని తగ్గించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందీ సంస్థ. సిఎస్ఐఆర్ మొదటి మహిళా డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్ కలైసెల్వి అధ్వర్యంలో ఈ ఎకో-ఫ్రెండ్లీ ఇనీషియేటివ్‌ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఈ ప్రోగ్రామ్ గురించి ఆమె ఏం చెబుతున్నారో తెలుసుకుందాం..

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. ఈ క్రమంలోనే ఎవరికి వారు వ్యక్తిగతంగా కొన్ని సవాళ్లు స్వీకరించడంతోపాటు పలు సంస్థలూ ఈ దిశగా కృషి చేస్తున్నాయి. వివిధ ప్రచార కార్యక్రమాలు ప్రారంభిస్తున్నాయి. ఇదేవిధంగా సిఎస్ఐఆర్ కూడా తమ వంతుగా పర్యావరణాన్ని సంరక్షించేందుకు మే 1-15 వరకు స్వచ్ఛతా పఖ్వాడా అనే ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది ఇంధన వినియోగాన్ని తగ్గించి తద్వారా పర్యావరణ కలిగే హానిని కొంతవరకైనా తగ్గించడమే ఈ కార్యక్రమ లక్ష్యం. ఇందులో భాగంగా ప్రారంభించిందే ఈ ప్రోగ్రామ్. డబ్ల్యూ ఎహెచ్ అంటే (ముడతలు మంచివే) అని అర్థం.

**ఇస్త్రీ వద్దు. ముడతలే ముద్దు!** ఇలా ప్రతి సోమవారం తమ ఉద్యోగుల ఇస్త్రీ చేయని దుస్తులు ధరించడం వల్ల వ్యక్తిగతంగా 200 గ్రాముల కార్బన్ డయాక్సైడ్ విడుదలను ఆపొచ్చని అంటున్నారు ఈ కార్యక్రమ రూపకర్త. సిఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ కలైసెల్వి. ప్రతి సోమవారం మా సంస్థ ఉద్యోగులు ఇస్త్రీ చేయని దుస్తులు ధరించేలా మేం ప్రోత్సహిస్తున్నాం. ఒక జత దుస్తులు ఇస్త్రీ చేయడం వల్ల సుమారు 200 గ్రాముల కార్బన్ డయాక్సైడ్ విడుదలవు తుంది. అదే ఆ జత బట్టలు అలాగే ధరిస్తే ఆ వాయువు విడుదల కాదు. తద్వారా పర్యావరణం కలుషితం కాదు. ఇలా ఒక్కక్కరుగా మా ఉద్యోగులంతా 'వాహ్ మండేస్' కార్యక్రమంలో భాగవడం పర్యా వరణాన్ని కొంతవరకైనా సంరక్షించుకో గలుగుతాం అంటున్నారామె.





ఇంధనాన్ని ఆదా చేసే లక్ష్యంతో సిఎస్ఐఆర్ పలు ప్రామాణిక కార్యాచరణ విధివిధానాల్ని రూపొందించుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న తమ ప్రయోగశాలల్లో వీటిని అమలు చేస్తున్నారు. పని ప్రదేశంలో విద్యుత్ ఛార్జీల్ని పది శాతం తగ్గించాలన్నది కూడా లక్ష్యాల్లో ఒకటి. ఈ క్రమంలో సిబ్బందిలో సైతం ఈ దిశగా అవగాహన పెంపొందించడానికి 'వాహ్ మండేస్' ప్రారంభించారు. ఇక ఈ విధివిధానా లన్నీ ఈ ఏడాది జూన్-ఆగస్టు మధ్య కాలంలో యుద్ధ ప్రాతిపదికన అమలు చేయనున్నారట! ఇవే కాదు. 'ధరిత్రీ దినోత్సవం' సందర్భంగా ఢిల్లీలోని తమ కేంద్ర కార్యాలయంలో అతిపెద్ద క్లైమేట్ క్లాక్‌ను ఏర్పాటుచేసిందీ సంస్థ. ఉద్గారాల విడు దల, పర్యావరణ మార్పుల గురించి ఇది గ్రాఫ్ రూపంలో వివరిస్తుంది. ఈ కార్యక్రమాలనినటి వెనక సిఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్‌గా కలైసెల్వి కీలక పాత్ర పోషిస్తున్నారు.

# ఎండవేళ చర్మం జాగ్రత్త !



**పెరుగుతున్న ఎండ వేడి,చెమట. పొక్కులు, దద్దుర్లకు కారణమవుతాయి. నొప్పి, దురదతోపాటు చర్మమూ దెబ్బతింటుంది. వీటి బారిన పడొద్దంటే ఈ చిట్కాలు పాటించండి.**

**కోల్డ్ కంప్రెషర్ :** ఎండ తగ్గేవరకూ ఇంట్లోనే ఉండటం అందరికీ సాధ్యం కాదు. కాబట్టి, బయటికి వెళ్లొచ్చాక చర్మం ఎర్రగా మారితే.. ఐస్ క్యూబ్‌లను మెత్తని వస్త్రంలో పెట్టి, సమస్య ఉన్నచోట మృదువుగా అద్దండి చాలావరకూ ఉపశమనం కలుగుతుంది.

**ఓట్‌మీల్ స్నానం..** ఓట్‌మీల్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎక్కువ. రోజూ ఒకపూట ఓట్‌మీ పౌడర్ రెండు స్పూన్లు స్నానం చేసే నీటిలో కలిపి, వాటితో స్నానం చేయండి. కావాల్సిన తేమ అందడమే కాదు చర్మ సమస్యలూ దరిచేరవు.

**. హైడ్రేటెడ్‌గా ఉండాలి...** శరీరానికి తగినన్ని నీరు అందకపోయినా సమస్యే! కనీసం 2 లీటర్లు తాగితే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇంకా స్నానమయ్యాక కొన్ని చుక్కల కొబ్బరినూనెగానీ మాయిశ్చరైజర్‌గానీ తప్పక రాయండి. దద్దుర్లకు ఆస్కారం ఉండదు. వీటితోపాటు శరీరానికి గాలి తగిలేలా వదులుగా, లేతవర్ణాల్లో ఉండే దుస్తులనే ధరించాలి. ఎండలోకి వెళ్లాల్సి వస్తే రెండు గంటలకోసారి కనీసం ఎస్‌పీఎఫ్ 30 ఉండే సన్‌స్క్రీన్ లోషన్‌ను రాస్తుండాలి.

# సరైన పద్ధతిలో శుభ్రం

వేసవి వచ్చిందంటే చాలు.. పచ్చుకాయ నుంచి మామిడి వరకూ ఎన్నో పండ్లను తింటుంటాం. త్వరగా పక్వానికి రావాలని కొన్ని రకాల మందులు వాటిపై చల్లుతుంటారు. ఒకసారి నీటితో శుభ్రం చేస్తే చాలు తినేయొచ్చు అనుకుంటాం. కానీ వాటిపై ఉండే రసాయనాలు అంత తొందరగా పోవు. కాబట్టి వీటిని సరైన పద్ధతిలో శుభ్రం చేసి తినాలని నిపుణులు సూచిస్తున్నారు. అదెలానో చూసేద్దాం.



- ఒక గిన్నెలో నీళ్లు తీసుకొని అందులో స్పూన్ బేకింగ్ సోడా వేసి పండ్లను 15 నిమిషాలు నానబెట్టాలి. తరవాత వాటిని మంచి నీటితో శుభ్రం చేసుకుంటే క్రిములన్నీ తొలగిపోతాయి.
- మూడు వంతుల నీటికి ఒక వంతు వైట్ వినెగర్ కలపాలి. పండ్లను ఆ మిశ్రమంలో పది నిమిషాలు ఉంచి ఆపై చేత్తో రుద్ది కడిగితే రసాయనాలు తొలగిపోతాయి.
- స్పూన్ ఉప్పు, చిటికెడు పసుపు కలిపిన నీటిలో పండ్లు వేసి అరగంట పాటు నానబెట్టాలి. ఆపై నీటితో చక్కగా శుభ్రం చేస్తే చాలు. వాటిపై ఉండే బ్యాక్టీరియా తొలగిపోతుంది.
- ఇవన్నీ చేయలేమనుకుంటే కనీసం మార్కెట్ నుంచి తెచ్చిన పండ్లను వెంటనే నీటిలో ఒక పది నిమిషాల పాటు ఉంచాలి. తరవాత మళ్లీ వేరే నీటితో శుభ్రం చేసుకుని తిన్నా మంచిదే.

# గింజలతో చక్కని చిత్రాలు


కుంచెతో వేసిన బొమ్మల్లోనే ఆయా పోలికలు తెప్పించడం కష్టం. అలాంటిది ధాన్యం గింజలను పరచి జీవం ఉట్టిపడేలా చూపడం మాటలా? జంతువులే కాదు.. ఎందరో ప్రముఖులనూ గింజలతో చిత్రించి, అబ్బురపరిచారు. చూసి ఆనందించండి !























## చెలి చిట్కా

పులిహోర చేసేటప్పుడు అన్నం వుడికేసమయంలో ఒక చెంచా నెయ్యికాని, వెన్నకాని వేస్తే అన్నంముద్ద కాకుండా పొడిపొడిగా ఉంటుంది

# కుంభకర్ణుడి నిద్రకు కారణం


ఆధ్యాత్మికం

ఎంత లేపినా నిద్ర లేవకపోతే కుంభ కర్ణుడిలా నిద్ర ఏంటి అని అంటాం. అసలు కుంభ కర్ణుడు అంతలా నిద్రపోవటానికి కారణం ఏంటి? అసలేం జరిగింది? కైకసి పుత్రులైన రావణ, కుంభకర్ణ, విభీషణులు బ్రహ్మదేవుణ్ని సంతోషపెట్టి వరాలు పొందాలని ఘోరమైన తపస్సు ప్రారంభిస్తారు. రావణుడు వెయ్యి సంవత్సరాల తపస్సు పూర్తికాగానే ఒక తలను పూర్ణాహుతి కావిస్తూ పదివేల సంవత్సరాలు తపస్సు చేసి తన పదో తలను కూడా అహుతి చేయబోతుండగా బ్రహ్మ ప్రత్యక్షమై వరం కోరుకొమ్మంటాడు. తనకు మరణం లేని వరం ప్రసాదించమంటాడు. అలాంటి వరం ప్రసాదించడం అసాధ్యమంటూ మరేమైనా కోరుకొమ్మంటాడు బ్రహ్మ మానవులు తనకు గడ్డిపరకల వంటివారని, కనుక దేవతలు, గరుడ, గంధర్వ, పన్నగ, యక్షుల చేతిలో చావు లేకుండా వరం కోరుతాడు రావణుడు. అలాగేనని అనుగ్రహించిన బ్రహ్మ రావణుడు బలి ఇచ్చిన తొమ్మిది తలలు తిరిగి పుట్టేలా కూడా వరం ఇస్తాడు. కుంభకర్ణుడు గ్రీష్మ ఋతువులో అగ్ని మధ్య నిలబడి, వర్షరుతువులో వానలో తడుస్తూ, శిశిరరుతువులో నీటి నడుమ నిలబడి పదివేల సంవత్సరాలు తపస్సు చేస్తాడు, అతడి తపస్సుకు మెచ్చి పరమేష్ఠి, వరమీయ సంకల్పించగానే అతడికి వరాలు ప్రసాదించవద్దని దేవతలు అడ్డుపడతారు. సరస్వతీదేవి కుంభకర్ణుడి నాలుకపై ప్రవేశపెట్టి బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై వరం కోరుకొమ్మంటే నిర్దయ బదులు సరస్వతీదేవి ప్రేరణత నిద్దుర కావాలంటాడు కుంభకర్ణుడు. తథాస్తు అంటాడు కమలాసనుడు. ముగ్గురు సోదరులు ఒకేసారి పదివేల సంవత్సరాలు ఘోర తపస్సు చేసినా వారి బుద్దులను బట్టి వరాలు పొందగలిగారు. లోకాలను జయించి చిరంజీవి కావాలనుకున్న రావణుడి కోరిక నెరవేరలేదు. కోరకకుండానే చిరంజీవి కాగలిగాడు విభీషణుడు. కుంభకర్ణుడు శయన మందిరంలో నిద్రావస్థలో ఉండిపోయాడు.



# మీ చర్మానికి ఏం క్రీమ్

**ఒక్కొక్కరిదీ ఒక్కో చర్మ తీరు అన్న విషయం తెలిసిందేగా! అలాంటప్పుడు అమ్మకో, స్నేహితురాలికో నిప్పిన క్రీమ్ మీకెలా** నప్పుతుంది? కాబట్టి, మీ చర్మానికి ఏం కావాలో తెలుసుకుని వాడితేనే.. కావాల్సిన ప్రయోజనం పొందుతారు కాబట్టి..



**జిడ్డు చర్మమా?** విపరీతంగా నూనెలు కారుతోంటే.. హైలురోనిక్ యాసిడ్ ఉననన సీరమ్ లేదా క్రీము వాడండి. ఇది జిడ్డును తగ్గంచడమే కాదు, చర్మ ఆరోగ్యాన్నీ సంరక్షిస్తుంది. జిడ్డే కాదు, రంధ్రాలు పెద్దగా తెరుచుకున్నట్లు కనిపిస్తోంటే నియాసినమైడ్ ఉత్తమ ఎంపిక.

**ఇక పొడిచర్మమైతే..** లాక్టిక్ యాసిడ్, గ్లైకాలిక్ యాసిడ్‌లు ఎంచుకుంటే సరి. ఇవి చర్మరంధ్రాల్లోకి చేరిన మృతకణాలు తొలగించి, యాక్నే రాకుండా చూస్తాయి. మరీ ఎండిపోయనట్లు కనిపిస్తోంటే హైలురోనిక్ యాసిడ్, సెరమైడ్ నరకీములు వాడొచ్చు. ఇవి చరనమంలో తేమను బయటికి పోకుండా ఆపి, మెరిసేలా చూస్తాయి. యవ్వనంగా కనిపించాలంటే ఆర్గాన్, జొజొబా ఆయిల్ ఉన్న క్రీములను వాడితే సరి.

**. మొటిమలు ఎక్కువా?** అయితే సాల్సిలిక్ యాసిడ్, క్లే ఆధారిత ఉత్పత్తులను ఎంచుకోండి. నియాసినమైడ్ చర్మరంధ్రాలను శుభ్రం చేసి, యాక్నేని రానివ్వదు. జెంజాల్ పెరాక్సైడ్ ఉన్నవీ వీటి బారి నుంచి రక్షించేవే. ముప్పై దాటకుండానే ముఖంపై ముడతలు సాధారణం అయి పోయాయి కదూ! రెటినాల్ ఉననన క్రీములు ఆడండి. వృద్ధాప్యఛాయల్ని ఇది నెమ్మదింపజేస్తుంది. అయితే రానరతి మాత్రమే వాడాలి. పగలు కనీసం 30 ఎస్‌పిఎఫ్ ఉన్న సన్‌స్క్రీన్ లోషన్ తప్పనిసరి. ఇంకా కొలాజెన్, పెప్టైడ్ ఉన్న. రకాలను ఎంచుకుంటే తగినంత తేమతోపాటు, చర్మ సాగే గుణం కోల్పోకుండా కాపాడతాయి.

# మామిడి బజ్జీలు

**కావల్సినవి :** బియ్యపిండి- కప్పు, శెనగపిండి-ముప్పావు కప్పు, మామిడికాయ తురుము- అరకప్పు, ఉల్లిపాయలు-అరకప్పు, ఉల్లికాడలు- అరకప్పు, కొత్తిమతీర-పావు కప్పు, చాట్ మసాలా-అర టీస్పూను, కరివేపాకు-టేములస్పూను, పుదీనా-టేముల్ స్పూను, అల్లం-అంగుళం ముక్క, వెల్లుల్లి-రెండు రెబ్బలు, జీలకర్ర పొడి- అర టీస్పూను, పచ్చిమిర్చి-ఒకటి బేకింగ్‌సోడా-చిటికెడు, వాము-పావు టీస్పూను, నూనె-డీప్‌ఫ్రైకి సరిపడా, ఉప్పు తగినంత,

**తయారీ :** ముందుగా అల్లం, వెల్లుల్లిని మెత్తని పేస్ట్‌లా చేసుకొని పెట్టుకోవాలి. ఆపై మిగిలిన పదార్థాలన్నింటినీ ఒక బౌల్‌లో వేసి నీళ్లు పోస్తూ బజ్జీల పిండిలా జారుడుగా కలుపుకోవాలి. ఆ తర్వాత నూనె వేడి చేసి ఈ మిశ్రమాన్ని మనకు నచ్చిన సైజులో బజ్జీల్లా వేసుకొని వేయించుకోవాలి. బంగారం రంగు వచ్చిన తర్వాత దింపి సర్వ్‌చేస్తే సరి.





# మలేసియా మాస్టర్స్ ఫైనల్స్‌లో సింధు ఓటమి

ఆట

**ఢిల్లీ:** భారత్ షట్లర్ పీవీ సింధు భారత్‌ను తీవ్ర నిరాశ పరిచింది. కౌలాలంపూర్‌లో ఆదివారం జరిగిన మలేషియా మాస్టర్స్ ఫైనల్లో చైనాకు చెందిన వాంగ్ జి యి చేతిలో 21-16, 5-21, 16-21 తేడాతో పరాజయం పాలైంది. దీంతో రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. సెమీ ఫైనల్‌లో థాయ్‌లాండ్‌కు చెందిన బుసానన్ ఒంగ్‌బమ్రుంగ్ ఫాన్‌పై కళ్లు చెదిరే స్మాష్‌లతో అలరించిన సింధు, ఫైనల్లో ఆ దూకుడు కనపరచ లేకపోయింది. హోరా హోరీగా సాగిన మొదటి గేమను వాంగ్ 21-16తో ముగించింది. అనంతరం రెండో గేమ్‌లో సింధు రెచ్చిపోయి ఆడింది. స్మాష్‌లు, రిటర్న్‌లతో వాంగ్ జిపై పూర్తి ఆధిపత్యం కనపరిచింది. దీంతో రెండో గేమ్ 5-21 తేడాతో సింధు వశం అయింది. అయితే చివరి గేమ్‌లో మాత్రం భారత్ షట్లర్ వెనుకబడి పోయింది. మూడవ గేమ్‌ను 16-21తో కోల్పోయి రన్నరప్‌తో సరిపెట్టుకుంది.



## వరల్డ్ కప్ కోసం అమెరికాకు రోహిత్ టీమ్

### తొలి బృందంలో కెప్టెన్ తోపాటు 10 మంది

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీ కోసం కెప్టెన్ రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా తొలి బృందం అమెరికా చేరుకుంది. ఈ బృందంలోని ప్లేయరున శనివారం రాత్రి ముంబాయి ఎయిర్ పోర్టులో ఫ్లైట్ ఎక్కారు. రోహిత్ శర్మతో పాటు, సూర్యకుమార్ యాదవ్, ఖలీల్ అహ్మద్, అక్షర్ పటేల్, శుభ్‌మన్ గిల్, కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్, శివమ్ దూబే అమెరికాకు చేరుకున్నారు. వీరితో పాటు టీమిండియా కోచ్ రాహుల్ ద్రవిడ్ కూడా ఉన్నారు. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజను ఆదివారంతో ముగియడంతో విరాట్ కోహ్లీతో పాటు, జైస్వాల్, శాంసన్ సంజూ, చహల్, రిజర్వ్ ప్లేయర్లు ఆవేశ్ ఖాన్, ఖలీల్ అమ్మద్, రింకూ సింగ్ నేడో, రేపో అమెరికాకు బయలు దేరనున్నారు. కాగా జూన్ 2 నుండి ప్రారంభమయ్యే టీ-20 వరల్డ్ కప్-2024కు అమెరికా, న్యూజిలాండ్ దేశాలు ఆతిథ్యం ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా జూన్ 5న న్యూయార్క్‌లోని నవుసా ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో తన తొలి మ్యాచ్‌ను ఐర్లాండ్‌తో ఆడనుంది. ఇదే నెల 9వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎదురు చూస్తున్న భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఇదే స్టేడియంలో హైవోల్టేజీ మ్యాచ్ జరనుంది.

# టి 20 సిరీస్‌లో వెస్టిండీస్ విధ్వంసం

## 16 పరుగుల తేడాతో సఫారీలపై విండీస్ విజయం

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 ప్రారంభానికి ముందు టోర్నీ ఆతిథ్య దేశాల్లో ఒకటైన వెస్టిండీస్‌కు శుభ సూచకమైన విజయాన్ని చవిచూసింది. సొంత గడ్డపై దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టీ 20 సిరీస్‌ను వెస్టిండీస్ జట్టు మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టైటిల్‌ను కైవసం చేసుకుంది. జమైకా వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌లో విండీస్ 16 పరుగుల తేడాతో సఫారీలను చిత్తూ చేసి మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 స్కోరు తేడాతో చేజిక్కించుకుంది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీ స్కోరు చేయగా, ఛేదనలో తొలుత పోటీ ఇచ్చి, ఆ తర్వాత పట్టు విడిచిన సఫారీలు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 191 పరుగులకు పరిమితమై లక్ష్యానికి 17 పరుగుల దూరంలో నిలిచిపోయాయి. కాగా ఈ మ్యాచ్‌లో బ్యాటర్లు విజృంభించడంతో వెస్టిండీస్ భారీ స్కోరు చేసింది. బ్రాండన్ కింగ్ 36 పరుగులు, కైల్ మేయర్స్ 32 పరుగులు, రోస్టన్ ఛేజ్ 67 పరుగులు, ఆండ్రీ ప్లెచర్ 29 పరుగులు, రొమారియా షెపర్డ్ 26 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్‌లతో సత్తా చాటారు. దక్షిణాఫ్రీకా బౌలర్లలో ఎంగిడి, పీటర్, ఫెహ్లుక్వాయో తలో 2 వికెట్లు పడగొట్టగా, ఫోర్టుయిన్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికాకు విండీస్ స్పిన్నర్ గుడకేశ్ మోటీ (4-0-22-3) అడ్డుకట్ట వేశాడు. మోటీ తన స్పిన్ మాయాజాలంతో ప్రొటీస్ బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టాడు. మోటీతో పాటు రోస్టన్ ఛేజ్ (4-0-26-1), షెపర్డ్ (4-0-23-1) కూడా సత్తా చాటడంతో దక్షిణాఫ్రికాకు ఓటమి తప్పలేదు. ఆదిలో దక్షిణాఫ్రికా బ్యాటర్లు డికాక్ 41 పరుగులు, రీజా హెండ్రిక్స్ 34 మెరుపు వేగంతో పరుగులు రాబట్టినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది.





## వరల్డ్ వెయిట్ లిఫ్టింగ్‌లో భారత్‌కు స్వర్ణం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ (ఐడబ్ల్యూఎఫ్) వరల్డ్ యూత్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ స్వర్ణంతో మురిసింది. భారతన యువ లిఫ్టర్ బేదాబ్రత్ భరాలీ తన శక్తియుక్తులన్నింటినీ ఒడ్డి స్వర్ణంతో మెరిశాడు. పెరూలోని లిమా వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ ప్రపంచ యూత్ ఛాంపియన్‌షిప్‌లో దీన్ని సాధించాడు. పురుషుల 73 కిలోల విభాగంలో బరిలోకి దిగిన బేదాబ్రత్ భరాలీ స్నాచ్‌లో 136 కిలోలు, క్లీన్ అండ్ జర్క్‌లో 160 కిలోలతో మొత్తంగా 296 కిలోలు ఎత్తి అగ్రస్థానంలో నిలిచాడు. కాగా పురుషుల 81 కిలోల కేటగిరీలో సాయిరాజ్ స్నాచ్‌లో కాంస్య పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు.



# ఐసిసి టి 20ల్లో రోహిత్‌ను అధిగమించిన బాబర్

**ఢిల్లీ:** ఆంతర్జాతీయ టీ 20ల్లో టీమిండియా కెప్టెన్, బ్యాటర్ రోహిత్ శర్మను పాకిస్థాన్ క్రికెట్ జట్టు కెప్టెన్, బ్యాటర్ బాబర్ అజమ్ అధిగమించాడు. అంతర్జాతీయ టీ 20 మ్యాచ్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో రోహిత్‌ను దాటేశాడు. ఎడ్జిబాస్టన్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టీ 20 మ్యాచ్‌లో 32 పరుగు చేయడం ద్వారా బాబర్ ఈ ఘనత సాధించాడు. ఇంగ్లండ్‌తో జరిగని మ్యాచ్‌లో బాబర్ 26 బంతుల్లో 32 పరుగులు చేశాడు. అయితే ఈ స్కోర్ పాకిస్థాన్ జట్టును గెలిపించలేకపోయినా అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో తన స్థానాన్ని మెరుగుపర్చుకున్నాడు. తాజాగా చేసిన స్కోర్‌తో బాబర్ అజమ్ అంతర్జాతీయ టీ 20 మ్యాచ్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్న రోహిత్ శర్మను వెనక్కి నెట్టి దాన్ని ఆక్రమించుకున్నాడు. రోహిత్ శర్మ మొత్తం 151 ఇంటర్నేషనల్ టీ 20 మ్యాచ్‌ల్లో 143 ఇన్నింగ్స్ ఆడి 139.97 స్ట్రైక్ రేట్‌తో 3,974 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అయితే తాజాగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌తో బాబర్ అజమ్ 3,987 పరుగులతో రోహిత్ శర్మను అధిగమించి రెండో స్థానంలోకి చేరుకున్నాడు. బాబర్ మొత్తం 118 మ్యాచ్‌లలో 111 ఇన్నింగ్స్ ఆడి 129.91 స్ట్రైక్ రేట్‌తో 3,987 పరుగులు చేశాడు. ఈ జాబితాలో భారత్‌కు చెందిన స్టార్ బ్యటర్ విరాట్ కోహ్లీ 4,037 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

# వర్షంతో కారు పాడైతే నో ఇన్సూరెన్స్..

**ముంబై, మే 26:** ఈ రోజుల్లో రోజువారీ అవసరాలకు కారును వాడే వారి సంఖ్య పెరుగుతుంది. అయితే రానున్న వర్షాకాలం అందువల్ల భారీ వర్షపాతం, వరదలు, విపరీతమైన ప్రమాదాలు కారు దెబ్బతీసే ప్రమాదం ఉంది. దాని మరమ్మతుల సమయంలో మనం ఆర్థికంగా నష్టపోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా వరదల కారణంగా కార్లు మునిగిపోవడం లేదా కుండపోత వర్షాల కారణంగా పొంగిపొర్లుతున్న నాలాల్లో కార్లు కొట్టుకుని పోవడం వంటి భయానక విడియోలు మనం చూస్తూనే ఉంటాం. ఈ ఇబ్బంది నుంచి బయటపడడానికి చాలా మంది సమగ్రమైన కారు బీమా పాలసీలు తీసుకుంటూ ఉంటారు.



అయితే కారు బీమా తీసుకునే సమయంలో అవగాహన లోపంతో చేసే చిన్న తప్పులు పెద్ద నష్టాన్ని కలుగచేస్తాయి. సాధారణంగా హైడ్రో స్టాటిక్ లాక్ లేదా హైడ్రోలాక్ అని పిలుస్తారు. చాలా సమగ్ర బీమా పాలసీలు హైడ్రోలాక్‌ను కవర్ చేయవు. ఎందుకంటే ఇది తరచుగా కారు వినియోగదారుడి నిర్లక్ష్య ప్రవర్తన పరిగణిస్తారు. సీజ్ చేసిన ఇంజిన్‌ను రిపేర్ చేయడం చాలా ఖరీదైనది. అందుకే చాలా బీమా కంపెనీలు ఇటువంటి పరిస్థితుల కోసం రూపొందించిన యాడ్-ఆన్ కవర్‌లను అందిస్తాయి. వీటిని తరచుగా ఇంజిన్ ప్రొటెక్ట్ లేదా ఇంజిన్ కవర్ అని పిలుస్తారు. ముఖ్యంగా వర్షాకాలంలో మీ కారు ఇంజిన్‌కు నీటి-సంబంధిత నష్టం గురించి మీరు ఆందోళన చెందుతుంటే అటువంటి యాడ్-ఆన్‌ను పరిశీలించాలి. ఒక సమగ్ర కారుబీమా సాధారణంగా ప్రకృతి చర్యల వల్ల మీ కారుకు జరిగే నష్టాన్ని కవర్ చేస్తుంది. కారుపై చెట్టు లేదా విద్యుత్ స్తంభం పడిపోవడం లేదా గుంతలు మీ కారు సస్పెన్షన్ సిస్టమ్‌ను దెబ్బతీయడం వంటి సంఘటనలు ఇందులో ఉండవచ్చు. ఈ కవరేజ్ సాధారణంగా అవసరమైన మరమ్మతుల కోసం చెల్లిస్తుంది. అయితే మీరు మీ బీమా పాలసీ కోసం జీరో డిప్రిసియేషన్ యాడ్-ఆన్‌ను ఎంచుకుంటేనే మీ కారుకు జరిగిన నష్టాలు, మరమ్మతుల కోసం మీరు 100శాతం క్లెయిమ్ పొందవచ్చు. జీరో డెప్ లేదా బంపర్-టు-బంపర్ ఇన్సూరెన్స్ అని కూడా పిలుస్తారు. ఇది ఒక రకమైన వాహన బీమా, ఇది తరుగుదల కోసం లెక్కలు లేకుండా మరమ్మతులు లేదా దెబ్బతిన్న కారు భాగాలను మార్చుడానికి పూర్తి ఖర్చు కోసం కవరేజీని అందిస్తుంది. అంటే కారులో కొంత భాగాన్ని దాని బంపర్‌ని మార్చవలసి వచ్చినప్పటికీ బీమా కంపెనీ ఎలాంటి తరుగుదల లేకుండా కొత్త పార్ట్ మొత్తం ఖర్చును కవర్ చేస్తుంది. వరదల సమయంలో కారు పాడైపోయినా లేదా ధ్వంసమైనా ఇది సాధారణంగా సమగ్ర బీమాకు సంబంధించిన మొత్తం నష్టపాలసీ కింద కవర్ అవుతుంది. ఈ సందర్భంలో బీమాదారు కారు బీమా చేయబడిన మొత్తాన్ని మీకు చెల్లిస్తారు. కొండచరియలు విరిగిపడడం వల్ల వాహనంపై వడగళ్లు లేదా రాళ్లు పడడం వంటి ఇతర రకాల వర్షాలకు సంబంధించిన నష్టాలకు సమగ్ర కారు బీమా సాధారణంగా వర్తిస్తుంది. కురుసునతన్న వర్షాల కారణంగా రోడ్డు పరిస్థితుల కారణంగా కారు పాడైపోతే పాలసీకి సంబంధించిన ప్రత్యేకతలను బట్టి బీమా కంపెనీ మరమ్మతు ఖర్చులను భరిస్తుంది.

# ఎల్ఐసి ధన్‌వృద్ధి పాలసీ ఉపసంహారణ

**ముంబై, మే 26:** దేశంలో అతిపెద్ద బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. తన ధన్ వృద్ధి పాలసీని ఉపసంహరించుకోవాలని నిర్ణయించింది. ఇది నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, వ్యక్తిగత జీవిత బీమా పాలసీ. ఇందులో పెట్టుబడి పెట్టడం ద్వారా పాలసీదారులు రక్షణ, పొదుపు రెండింటి ప్రయోజనాలను ఏకకాలంలో పొందుతున్నారు.పాలసీదారుడు పాలసీ వ్యవధిలో మరణిస్తే, అతని నామినీ కూడా గ్యారెంటీ రిటర్న్‌ల ప్రయోజనాన్ని పొందుతారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారిక వెబ్‌సైట్‌లో ఇచ్చిన సమాచారం ప్రకారం, ఎల్ఐసి ధన్ వృద్ధి పాలసీ ప్లాన్ 869, యుఐఎన్ 512ఎన్362వి02 ఫిబ్రవరి 2న ప్రారంభించింది. ఇది ఏప్రిల్ 1, 2024న ఉపసంహరించుకుంది. 10, 15, 18 సంవత్సరాల కాలానికి ఈ పాలసీలో పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పాలసీని కొనుగోలు చేయడానికి కనీస వయస్సు 90 రోజుల నుంచి 8 సంవత్సరాల వరకు ఉంది. గరిష్ట వయస్సు 31 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల మధ్య ఉంది. ఈ పాలసీపై రుణ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుంది. ఈ పాలసీలో మీరు రూ.1.25 లక్షల కనీస హామీ మొత్తాన్ని పొందుతున్నారు. అయితే ఎల్ఐసి ఈ పాలసీని నిలిపివేసింది. మీరు దానిని సరెండర్ చేయాలనుకుంటే, పాలసీని సరెండర్ చేయడానికి సంబంధించిన నియమాల గురించి మేము మీకు తెలియచేస్తున్నాము. ఎల్ఐసి నిబంధనల ప్రకారం, పాలసీని కొనుగోలు చేసిన తర్వాత, పాలసీదారు తన అవసరాన్ని బట్టి ఎప్పుడు కావాలంటే అప్పుడు పాలసీని సరెండర్ చేయవచ్చు. ఇలా చేసినప్పుడు, ఎల్ఐసి సరెండర్ విలువ లేదా ప్రత్యేక సరెండర్ విలువను చెల్లిస్తుంది. మొదటి మూడేళ్లలో పాలసీ సరెండర్‌పై ఎల్ఐసి సింగిల్ ప్రీమియంలో 75శాతం సరెండర్ విలువగా చెల్లిస్తుంది.

भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA

# వాణిజ్యం

# గోల్డ్ లోన్ తీసుకునేవారికి హెచ్చరిక..

**ముంబై, మే 26:** అత్యవసర సమయాల్లోప్రజలు ఎక్కువగా గోల్డ్ లోన్ కోసం వెళుతుంటారు. పైగా ఎటువంటి డాక్యుమెంట్లు అవసరం లేకుండా లోన్స్ పొందటం వీలుండడంతో ప్రజలు దీనిని ఎంపిక చేసుకుంటుంటారు. అయితే దేశంలో ఇటీవలి కాలంలో విపరీతంగా పెరుగుతున్న పసిడి రుణాలపై ఆర్‌బిఐ ఆందోళన చెందుతున్న విషయం విదితమే. 2024లో బంగారు రుణాల పెరుగుదల 17శాతంగా ఉన్నాయి. ఇప్పుడు సర్క్యులేషన్లే ఉన్న ఒక వార్త ప్రకారం గోల్డ్ లోన్ ఇఎంఐలను చెల్లించని వ్యక్తుల బంగారు రుణాలను తిరిగి రెన్యూవల్ బ్యాంకులు అన్ని శాఖలను కోరినట్లు తెలుస్తోంది. అటువంటి గోల్డ్ లోన్ కస్టమర్ రుణం మొత్తాన్ని తిరిగి చెల్లించమని, రుణాన్ని మూసివేయమని సకాలంలో రుణ చెల్లింపులు చేయని ఖాతాదారుల లోన్స్ రెన్యువల్ చేయవద్దని దేశంలోని చాలా బ్యాంకులు తమ శాఖలకు సూచించినట్లు సమాచారం. అయితే ఒకసారి లోన్ అకౌంట్ క్లోజ్ అయిన తర్వాత కస్టమర్లు మళ్లీ కొత్త లోన్ తీసుకోవచ్చని తెలుస్తోంది. ఒక వ్యక్తి గోల్డ్ లోన్ తీసుకుని కొన్ని కారణాల వల్ల అతను నెలవారీ రుణాన్ని తిరిగి చెల్లించలేకపోవడం తరచుగా జరుగుతుంటాయి. అటువంటి పరిస్థితిలో కొంత సమయం తర్వాత రుణ మొత్తం పెరుగుతుంది. ఇది కస్టమర్‌పై ప్రభావం చూపుతుంది. అదే సమయంలో బంగారం ధర కూడా కాలక్రమేణా పెరుగుతోంది. ఇటువంటి సమయంలో కస్టమర్లు తాము రుణం తీసుకున్న బ్రాంచ్‌లో గోల్డ్ లోన్ రెన్యూవల్ చేసుకుంటారు. ఇది వారికి భారీ జరిమానాలు, వాయిదాల డిఫాల్ట్ నుంచి ఉపశమనం అందిస్తుంది. అయితే రుణాన్ని రెన్యూవల్ చేసుకునేందుకు ఎక్కువ వాయిదా చెల్లించాల్సి ఉంటుంది. సాధారణంగా కస్టమర్ బంగారం విలువలో 75శాతం వరకు గోల్డ్ లోన్ పొందుతారు. బ్యాంకులు గోల్డ్ లోన్ విషయంలో నెలవారీ లోన్ ఇఎంఐ చెల్లింపు పద్ధతితో



పాటు ఏకకాలంలో రుణాన్నిపొంది గడువుచివరిలో అసలు, వడ్డీ మొత్తాన్ని కలిపి చెల్లించేందుకు వెసులుబాటును కలిగి ఉంటాయి. ప్రస్తుత ఆర్‌బిఐ చర్యలు గోల్డ్ లోన్స్ విషయంలో దీర్ఘ కాలిక నష్టాలను తగ్గించడానికి సమీప భవిష్యత్తులో రుణదాతలవ్యాపారంలో అస్థిరతనుపెంచుతాయని రేటింగ్ ఏజెన్సీ ఫిట్చ్ అభిప్రాయ పడింది.

# సిబిల్ స్కోర్ తక్కువ ఉన్నా వ్యక్తిగత రుణం సాధ్యమే..

**న్యూఢిల్లీ, మే 26:** క్రెడిట్ స్కోర్ అనేది మీ ఆర్థిక శ్రేయస్సుకు కీలకమైన కొలమానం. క్రెడిట్ స్కోర్‌లు సాధారణంగా 300 నుంచి 850 వరకు ఉంటాయి. 700 కంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ అనుకూలమైనదిగా పరిగణిస్తారు. అయితే 400-500 మధ్య స్కోర్ తక్కువగా పరిగణిస్తారు. మీ క్రెడిట్ స్కోర్ 600 నుంచి 700 మధ్య ఉంటే మీరు లోన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.మీరు ప్రస్తుతం మంచి ఆదాయాన్ని కలిగి ఉంటే లేదా భవిష్యత్తులో అధిక సంపాదనకు అవకాశం ఉంటే మీరు మీ రుణాలను తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని ఇది చూపిస్తుంది. ఇది మీ లోన్ ఆమోదం అవకాశాలను బాగా మెరుగుపరుస్తుంది. మీ జీవిత భాగస్వామి లేదా కుటుంబసభ్యుడు మంచి క్రెడిట్ స్కోర్‌ను కలిగి ఉంటే రుణం కోసం దరఖాస్తు చేయడం వల్ల మీ లోన్ ఆమోదం పొందే అవకాశాలు



పెరుగుతాయి. వారి బలమైన క్రెడిట్ చరిత్ర మీ తక్కువ క్రెడిట్ స్కోర్‌ను భర్తీ చేయగలదు. కొంత మంది రుణదాతలు తక్కువ క్రెడిట్ స్కోర్‌లతో కూడా మీరు కొలేటరల్‌ను అందిస్తే, నిర్దిష్ట రుణదాతలు మీ వ్యక్తిగత రుణాన్ని ఆమోదించవచ్చు. ఇందులో షేర్లు, ఆస్తి, ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు లేదా బంగారం వంటి ఆస్తులు ఉండవచ్చు. మీ క్రెడిట్ స్కోర్ మెరుగుపర్చడానికి సమయం పట్టినప్పటికీ, మీ క్రెడిట్ ఆరోగ్యాన్ని సరిదిద్దడంపై దృష్టిపెట్టడం ఉత్తమ దీర్ఘకాలిక పరిష్కారం. ఇప్పటికే ఉన్న అప్పులను తిరిగి చెల్లించాలి. అలాగే మీ ఖర్చు అలవాట్లను మెరుగుపర్చాలి. సకాలంలో ఇఎంఐ చెల్లింపులు చేయాలి. అలాగే యుటిలిటీ బిల్లులను సకాలంలో చెల్లించాలి. ఈ చిన్న దశలు మీ క్రెడిట్ స్కోర్‌ను క్రమంగా పునరుద్ధరిస్తాయి.

# ఇక నుంచి విడియో రూపంలో ఐపిఒ సమాచారం..

**ముంబై, మే 26:** కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) కీలక నిర్ణయం తీసు కుంది. ఈ నిర్ణయంతో పెట్టుబడిదారులకు లబ్ధి చేకూరనుంది. సెబి ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)ని ప్రారంభించే కంపెనీలకు కొత్త నిబంధనలను జారీ చేసింది. సాధారణంగా ఏదైనా కంపెనీ ఐపిఒగా రావాలంటే, సెబీకి దరఖాస్తు చేసుకోవాలి. సెబీకి ఆర్హెచ్‌పి, డిఆర్హెచ్‌పి ఫైల్ చేయాలి. ఈ పత్రాల్లో కంపెనీ సంబంధించిన పూర్తి సమాచారం ఉంటుంది. అయితే ఈ సమాచారాన్ని సామాన్య ఇన్వెస్టర్లు అర్థం చేసుకోవడం కష్టంగా ఉంటుంది. అందుకే సెబి కంపెనీకి సంబంధించిన పూర్తి సమాచారాన్ని విడియో రూపంలో తీసుకురావాలని సెబి ఆదేశించింది. దీని వల్ల సాధారణ పెట్టుబడిదారులు ఆర్హెచ్‌పి, డీఆర్హెచ్‌పిని అర్థం చేసుకోవడానికి వీలుం టుంది. ఇటీవలి సర్క్యులర్‌లో, డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి), రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (ఆర్‌హెచ్‌పి), మెయిన్-బోర్డ్ పబ్లిక్ ఇష్యూల కోసం ప్రైస్ బ్యాండ్ అడ్వర్టైజ్‌మెంట్‌లను సులభంగా ఆడియో-విజువల్ ఫార్మాట్‌లో రూపొందించాలని సెబి పేర్కొంది. ఇంటర్‌నెట్, ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, ఫైన్‌ఫ్లూన్సర్‌ల ద్వారా మైక్రో బ్లాగింగ్ ప్లాట్ ఫారమ్‌లలో పబ్లిక్ ఇష్యూకి సంబంధించి అందించిన ఏదైనా ఇతర పత్రం, కంటెంట్ లేదా సమాచారంపై ఆధారపడవద్దని పెట్టుబడిదారులను కోరే బహిర్గతం కూడా ఏవి కంటెంట్‌లో తప్పనిసరిగా ఉంటుందని రెగ్యులేటర్ తెలిపింది. మార్గదర్శకాల ప్రకారం, ఏవి కంపెనీ వ్యాపారం, ప్రమోటర్, నిర్వహణ, ఆర్థిక సమాచారం, పెండింగ్‌లో ఉన్న చట్టపరమైన విషయాలు, నష్టాలు, సాధారణంగా డ్రాఫ్ట రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌లో ఉండే ఇతర వివరాలను కవర్ చేయాల్సి ఉంటుంది. మొదట్లో ఈ విడియోలు ఇంగ్లీష్, హిందీలో అందుబాటులోకి వస్తాయి. జులై 1 నుంచి డిఆర్‌హెచ్‌పిలను ఫైల్ చేసే కంపెనీలకు స్వచ్ఛందంగా దీన్ని అమలు చేయవచ్చు. అయితే అక్టోబర్ ఒకటి తర్వాత దాఖలు చేసిన డ్రాఫ్ట్ డాక్యుమెంట్‌లకు విడియో తప్పనిసరి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.